అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 21-4-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 111

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

ఓటేసే అవకాశాన్ని వదులుకోవద్దు


సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని, ఇది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో కీలకమైన కర్తవ్యమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ 'మై ఓట్ మై వాయిస్' మిషన్‌కు ఆయన వీడియో ...5లో

మోడీయా



అబద్ధాలు...నకిలీ వార్తలు

- ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసే చర్యలు
- అయినా ప్రశ్నించని ప్రధానస్రవంతి మీడియా
- ప్రధాని ఇంటర్వ్యూల్లో సైతం ఇది స్పష్టం
- తప్పబడుతున్న మేధావులు, విశ్లేషకులు, సామాజికవేత్తలు

దేశంలో ఎండలు మండిపోతున్నాయి. అంతే వేడితో ఎన్నికల రాజకీయమూ నడుస్తున్నది. ఓటర్లను ఆకర్షించటానికి రాజకీయ పార్టీలు అనేక వ్యూహాలు పన్నుతున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ వంటి ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ ఎన్నికల మ్యానిఫెస్టోలతో ప్రజల ముందుకొచ్చాయి. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల్లో తొలి దశ పూర్తయింది. మిగిలిన ఆరుదశల ఎన్నికలు పలు రాష్ట్రాల్లో జరగనున్నాయి. దీంతో ప్రాంతానికో వ్యూహాన్ని అమలు చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. అందువల్ల ఓటర్లు ఎవరికి మద్దతిస్తారోనన్నది జూన్ 4 వరకు సస్పెన్స్‌గానే ఉన్నది. అయితే ప్రజలు తమ నిర్ణయానికి తుది రూపు ఇవ్వటంలో మీడియా పాత్ర చాలా కీలకం. ఎందుకంటే, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు చేసే పనులు, చర్యల గురించి సమాచారాన్ని చేరవేస్తుంటాయి. మరికొన్ని మీడియా సంస్థలైతే నిపుణులు, రాజకీయ నాయకులతో చర్చలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంటాయి. ఇలా ప్రజలకు ఒక సమాచారాన్ని అందే కృషిని చేస్తుంటాయి. అయితే, దేశంలో ఒక వర్గం మీడియా మాత్రం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నది. ఆ పార్టీ కానీ, ప్రధాని మోడీ కాని చేసే అబద్ధపు మాటలు, నకిలీ ప్రచారాలను ప్రశ్నించలేకపోతున్నది. దీంతో ప్రధాన స్రవంతి మీడియాకు ప్రజల్లో ఉన్న కొద్ది విశ్వాసమూ తగ్గిపోయిందని రాజకీయ నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

న్యూఢిల్లీ : ప్రధాన స్రవంతి మీడియాలో వచ్చే వార్తలు ఎక్కువగా మోడీ, ఆయన మంత్రివర్గం, పార్టీలోని ఇతర ప్రముఖులను హైలెట్ చేసేలా.. కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష కూటమిలోని ఇతర ప్రముఖుల రాజకీయ ప్రసంగాలను విమర్శించేలా, ప్రజల్లో ఒక ప్రతికూల భావన వచ్చేలా ఉంటున్నాయని విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. కోట్లాది మంది ప్రజలున్న ఈ దేశంలో విభిన్న స్వరాలను, అభిప్రాయాలను నివేదించడానికి ప్రధాన స్రవంతి మీడియా ఇబ్బంది పడుతున్నదని అంటున్నారు. దేశంలో అనేక స్వతంత్ర డిజిటల్ వార్తల ప్లాట్‌ఫారమ్‌లు, ఛానెల్‌లు ఉన్నాయి... అయినప్పటికీ ప్రధాన స్రవంతి మీడియా నుంచి వచ్చే వార్తలను ఒక సాధారణ వ్యక్తి విశ్వసిస్తాడని వీరు చెప్తున్నారు. అలాంటి నమ్మకాన్ని పొందిన మీడియా ...5లో

ఎదురు ప్రశ్నలు లేకుండా ఏఎన్ఐ ఇంటర్వ్యూ



ఇటీవల ఏఎన్ఐ ఎడిటర్-ఇన్-చీఫ్ స్మితా ప్రకాష్‌కు ప్రధాని మోడీ గంట సేపు ఇంటర్వ్యూ ఇచ్చారు. అయితే, తను ప్రధానిగా ఉన్న పదేండ్లలో నేరుగా పత్రికలతో మాట్లాడటంపై నిరాసక్తత ప్రదర్శించిన మోడీ.. కేవలం ఎన్నికలకు ముందే ఎందుకు మాట్లాడుతున్నారన్న అంశాన్ని మీడియా ఎందుకు విశ్లేషించదని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా స్మితా ప్రకాశ్ మోడీని ప్రశ్నలు అడిగారు. మోడీ నుంచి సుదీర్ఘ సమాధానాలు వచ్చినపుడు ఓపికగా వేచి ఉన్నారు. సత్యదూరమైన స్పందనలను మోడీ చెప్పినా.. ఆమె(స్మితా ప్రకాశ్) ఎలాంటి ఆటంకాలు, అనుసరణలు, ఎదురు ప్రశ్నలు వేయలేదు. కాగా, ఈ ఇంటర్వ్యూ అన్ని ఛానెల్‌లలో ప్రసారం చేయబడి, ప్రింట్‌లో నివేదించబడింది.



ఎన్‌డీఏకు ఎదురుగాలి

తొలి విడత పోలింగ్‌లో సంకేతమిదేనన్న ఇండియా బ్లాక్

లక్నో: బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు ఎదురుగాలి వీస్తోందని తొలి విడత పోలింగ్ సంకేతాలు స్పష్టం చేస్తున్నాయని ఇండియా బ్లాక్ పేర్కొంది. బీజేపీ పతనానికి అమ్రోహాలోని దోలఖ్ స్థానం నాంది పలకనుందని ఇండియా ...5లో

లోక్‌సభకు 77 సెట్ల నామినేషన్లు

కంటోన్మెంట్ అసెంబ్లీకి ఒక్కటే

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు గాను శనివారం 77 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. ఆయా పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు. ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్ ఎస్సీ లోక్‌సభ స్థానాల్లో ఒక్క నామినేషన్ కూడా వేయలేదని రిటర్నింగ్ అధికారులు రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ కార్యాలయానికి సమాచారం పంపారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ నుంచి బి. వినోద్‌కుమార్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, బీజేపీ నుంచి మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గానికి ఈటల రాజేందర్ నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దపల్లి(ఎస్సీ) ...13లో

ఢిల్లీ మోడీకి..గల్లీ కేడీకి ఈ ఎన్నికల్లో

గోరీ కట్టాలి

పదేండ్లు అధికారంలో ఉండి మెదక్‌కు ఏం చేసిండ్రు



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

- పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేసింది ఇందిరాగాంధీ కాదా..?
- ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతం
- ఖాళీ చేయడానికి కాంగ్రెస్సేమైన ఫుల్ బాటిలా..?
- ఇందిరమ్మ వారసుడిగా నీలం మధును గెలిపించండి:మెదక్ కార్నర్ సభలో సీఎం 13లో

పదేండ్లు ఇక్కడే ఉంటాం.. ఎవడితో వస్తావో రా..: కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్



మాట్లాడుతున్న బీవీ. రాఘవులు

కమ్యూనిస్టులంటేనే

పోరాటం

జగన్, చంద్రబాబు, రేవంత్ రెడ్డి మోడీకి భయపడుతున్నారు

- ఆ భయంతోనే వామపక్షాలకు బీఆర్ఎస్ దూరం
- చొక్కాలను మార్చినట్టు నేతలు పార్టీల మార్పు
- పినరయి విజయన్‌పై కేసులు సరికాదు
- బీజేపీని ఓడించడమే లక్ష్యం
- భువనగిరిలో మాకు మద్దతిస్తే.. మిగతా 16 చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు: సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీకి మరోసారి అవకాశం ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ...5లో

వయనాడ్‌లో రాహుల్

ఓటమి ఖాయం



జోస్యం చెప్పిన మోడీ

ఏప్రిల్ 26 తర్వాత యువరాజు ఎక్కడికి వెళ్తారోనంటూ ఎద్దేవా!

ముంబయి: వయనాడ్‌లో రాహుల్ గాంధీ ఓడిపోవడం ఖాయమని ప్రధాని మోడీ జోస్యం చెప్పారు. ఏప్రిల్ 26 తర్వాత యువరాజు ఎక్కడికి వెళ్తారోనని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలోని నాందేడ్ ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. మొదటి దశలో ఎన్డీయేకు ఏకపక్షంగా ఓట్లు పడినట్టు తెలుస్తోందన్నారు. "అమేథీలో ఓడిపోయిన కాంగ్రెస్ యువరాజు.. ఇప్పుడు వయనాడ్‌లోనూ ఓడిపోనున్నారు. ఏప్రిల్ 26 (వయనాడ్ పోలింగ్) తర్వాత సురక్షిత స్థానం కోసం ఆయన వెతుక్కోవాల్సి ఉంటుంది" అని అన్నారు. ఆ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఉద్దేశించి పరోక్షంగా పలు వ్యాఖ్యలు చేశారు. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన కొందరు నేతలు లోక్‌సభను వదిలి, రాజ్యసభకు వెళ్లిపోతున్నారన్నారు. వారికి ...13లో

గెలుపు మాదే

మోడీది అవినీతి పాఠశాల



'జైలు -బెయిలు" అనే గేమ్‌ను ఎలా ఆడాలో నేర్పిస్తారు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని, 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే ఆ పాఠశాలకు లాక్ పడుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ నేతలకు అవినీతి పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వ్యాఖ్యానించారు. "ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్స్‌లోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. ధనాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోడీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి? విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలి? అనే అంశాలనూ వివరిస్తారు" అని రాహుల్ ఆరోపించారు. అయితే, కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ బీజేపీ ...13లో



పలుచోట్ల మోస్తరు వానలు

ఈదురుగాలుల ఎఫెక్ట్

- 128 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు
- రాష్ట్రంలో ఒకటెండ్రు డిగ్రీల మేర తగ్గిన ఉష్ణోగ్రతలు
- నేడు పలుచోట్ల వర్షం, వడగండ్లు పడే సూచనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడ్డాయి. శనివారం రాత్రి పది గంటల వరకు 128 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. జనగామ జిల్లా నర్మెట్టలో అత్యధికంగా 4.95 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది. జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, ...3లో



కొత్త నియామకాలపై నీలినీడలు

టెక్ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనలు

ఐటీలో 64వేల ఉద్యోగాలు ఫట్

టాప్ మూడు కంపెనీల్లో భారీగా కుదింపు

న్యూఢిల్లీ : దేశంలోని దిగ్గజ ఐటీ కంపెనీలు వేలల్లో ఉద్యోగుల కుదింపునకు పాల్పడ్డాయి. ఇటీవల స్టార్టప్ నుంచి పెద్ద కంపెనీల వరకూ తేడా లేకుండా దాదాపు అన్నింటిలోనూ ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. ఉన్న ఉద్యోగులు మానెయ్యడం లేదా తొలగించబడిన స్థానాల్లో ఆయా సంస్థలు కొత్త వారిని తీసుకోవడం దాదాపు మానేశాయి. అగ్రశ్రేణి మూడు ఐటి కంపెనీల్లో ఒక్క ఏడాదిలోనే ఏకంగా 64,000 మందికి పైగా సిబ్బందిని కుదించుకున్నాయి. వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ పొదుపు చర్యల్లో భాగంగా తొలగింపులకు పాల్పడటం గమనార్హం. దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకోనుందన్న అంచనాల నేపథ్యంలో ఈ చర్యలకు పాల్పడుతుండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో కంపెనీల్లో 64వేల పైగా ఉద్యోగులు తగ్గారు. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్‌లో ఒక్క ఏడాదిలోనే 13,249 మంది ఉద్యోగులు తగ్గి.. 2024 మార్చి ముగింపు నాటికి 6,01,546కు కుదించబడ్డారు. రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,43,234 నుంచి 3,17,240కి క్షీణించింది. ఈ కంపెనీలో ఏడాదిలోనే 25,994 మంది కోత పడ్డారు. మరో దిగ్గజ ఐటీ కంపెనీ విప్రోలో 2023 మార్చి ముగింపు నాటికి 2,58,570 మంది సిబ్బంది ఉండగా.. ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి 2,34,054కు కుదించబడ్డారు. దీంతో ఒక్క ఏడాదిలోనే 24,516 మంది ఉద్యోగులు తగ్గారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో పెద్దగా డిమాండ్ లేకపోవడానికి తోడు అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటీ సర్వీసులకు గిరాకీ తగ్గింది. మరోవైపు అన్ని కంపెనీలు పొదుపు చర్యలకు దిగినట్లే ఐటీ సంస్థలూ అదే బాటలో నడుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటీ కంపెనీలకు ప్రధానంగా బ్యాంక్‌లు కస్టమర్లుగా ...13లో

ఉధృతంగా రైతన్నల పోరాటం

పంజాబ్ లో నాలుగు రోజులుగా పట్టాలపై బైటాయింపు



- 54 రైళ్లను రద్దు చేసిన అధికారులు

న్యూఢిల్లీ/పాటియాలా : పంజాబ్‌లో రైతన్నల పోరాటం ఉధృత రూపు సంతరించుకుంటోంది. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టం, వ్యవసాయోత్పత్తుల సేకరణ తదితర డిమాండ్లతో గత ఫిబ్రవరిలో రైతు, కార్మిక సంఘాలు చలో ఢిల్లీ మార్చ్ చేపట్టిన సంగతి తెలిసిందే. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాది మంది రైతన్నలను పోలీసులు అప్పట్లో అడ్డుకున్నారు. ఇదే సందర్భంలో పలువురు నేతలను ...13లో

నాగార్జున సాగర్‌లో

అత్యవసర పంపింగ్

నగర తాగునీటి అవసరాల దృష్ట్యా చర్యలు



- ఏడేండ్ల తర్వాత పంపింగ్‌ను ప్రారంభించిన జలమండలి ఎండీ
- అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్

13లో

కోటరీతోనే కారుకు కష్టాలు

మంత్రి పదవి ఇస్తానంటేనే బీఆర్ఎస్‌లో చేరా..

మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

కొన్ని రోజులుగా గులాబీ పార్టీపై గుర్రుమంటున్న శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి పోతున్నట్టు ప్రచారం జోరందుకుంది. గతంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు.. తాజాగా బీఆర్ఎస్‌పై వ్యాఖ్యలు అందుకు ఊతమిస్తున్నాయి. రేవంత్ పాలన బాగుందని ప్రజలు మెచ్చుకుంటున్నారంటూ గుత్తా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి తనకు బంధువని, అసెంబ్లీ సమావేశాలు మినహా ఎక్కడా ఆయనను ఎక్కువగా కలవలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా తన కుమారున్ని ప్రకటిస్తే బాగుండేదని ఆయన మనసులో మాట చెప్పారు. తాజాగా శనివారం ఓ మీడియాతో మాట్లాడిన ఆయన తనకు మంత్రి పదవి ఇస్తానంటేనే తాను బీఆర్ఎస్‌లో చేరానని, కానీ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. కొంతకాలంగా బీఆర్ఎస్ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి గుత్తా సుఖేందర్ రెడ్డికి అంతర్గతంగా పడటం లేదన్న ప్రచారం జరుగుతోంది. నాయకత్వంపై విశ్వాసం లేకనే బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు కొనసాగుతున్నాయని, నాయకులు పార్టీని వీడుతున్నారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కోటరీ వల్లే బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి నెలకొందని, అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచే కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల బీఆర్ఎస్‌లో ...13లో

కేజ్రీవాల్‌కి స్లో పాయిజన్

- ఢిల్లీ సీఎంకు జైల్లో ప్రాణహాని :ఆప్‌మంత్రి సౌరభ్ భరద్వాజ్



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జైల్లో స్లో పాయిజన్ ఇస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. కేజ్రీవాల్ ఇన్సులిన్ స్థాయి నిరంతరం పెరుగుతోందని, అయితే అతనికి ఇన్సులిన్ డోస్ ఇవ్వడం లేదన్నారు. కేజ్రీవాల్‌ను హత్య చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి' అని ఆప్ నేత పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు.సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ, "(అరవింద్ కేజ్రీవాల్) తన షుగర్ స్థాయి పెరుగుతోందని (జైలు) డాక్టర్‌తో పదేపదే చెబుతున్నారు. మీరు (జైలు పరిపాలన) నాకు ఇన్సులిన్ ఇవ్వండి, కాని (జైలు) వైద్యులు కేజ్రీవాల్ అబద్ధం చెబుతున్నారంటూ ఇన్సులిన్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు.

అవయవ వైఫల్యం సంభవించవచ్చు!

.కేజ్రీవాల్ షుగర్ లెవెల్ రీడింగ్‌ను ఢిల్లీ ప్రభుత్వ మంత్రి అతిషి సీఎం ఎక్స్-పోస్ట్‌లో పంచుకున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ షుగర్ లెవెల్ తగ్గుతోందనీ, ఇంత ఎక్కువ షుగర్ లెవెల్‌లో ఇన్సులిన్ ఇవ్వకపోతే ఆ వ్యక్తి క్రమంగా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు గురయ్యే అవకాశం ఉన్నదని ప్రస్తావించారు.

రాహిల్ బెయిల్ రద్దు చేయండి

- హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పోలీసులు

నవతెలంగాణ-హైదరాబాద్

జూబ్లీహిల్స్‌లో హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిగా ఉన్న బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టు గతంలో జారీ చేసిన మధ్యంతర బెయిల్ ఉత్తర్వులను రద్దు చేయాలని పోలీసులు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో సోమవారం ఉత్తర్వులు జారీ చేస్తామని బి.విజయసేన్‌రెడ్డి చెప్పారు జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో ఓ చిన్నారి మరణించింది. అయితే, ఆ ప్రమాద సమయంలో తాను కారు నడుపుతున్నట్టు ఒక వ్యక్తి లొంగిపోయాడు. ఈ కేసులో రాహిల్ హైకోర్టు నుంచి బెయిల్ పొందడాన్ని పోలీసులు సవాల్ చేశారు. వ్యాజ్యంపై వాదనలు ముగియడంతో ఉత్తర్వులు సోమవారం జారీ చేస్తామని జడ్జి ప్రకటించారు.

విజయ యాత్రకు అనుమతించండి..

నవతెలంగాణ -హైదరాబాద్

నిర్మల్, ఖానాపూర్లో వీర హనుమాన్ విజయయాత్ర నిర్వహణకు షరతులు విధించి అనుమతి ఇవ్వాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. 'ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ర్యాలీ నిర్వహించాలి. వంద బైక్‌లకు మాత్రమే అనుమతివ్వాలి. డీజే సౌండ్స్ వాడకూడదు. మత, రాజకీయ అంశాలపై రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదు' అని షరతులతో అనుమతి ఇవ్వాలని ఆదేశించింది. వీహెచ్‌పి, భజరంగ్‌దళ్ వేరువేరుగా దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు పైవిధంగా అనుమతి ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

వీఐటీ-ఏపీ యూనివర్సిటీ క్యాంపస్ షురూ

- వీఐటీఈఈ -2024 ప్రవేశ పరీక్ష
- బీటెక్ అభ్యర్థులకు ఏప్రిల్ 30 వరకు ఓపెన్ : వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్వీ కోటరెడ్డి



అమరావతి: వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (వీఐటీఈఈ)-2024 అమరావతిలోని వీఐటీ-ఏపీ క్యాంపస్‌లో అధికారికంగా ప్రారంభమైంది. ఏటా నిర్వహించబడే కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్ష, వేలూరు, చెన్నై, అమరావతి (ఆంధ్రప్రదేశ్), భోపాల్‌లోని వీట్ క్యాంపస్‌లలో అందించే బీటెక్ ప్రోగ్రామ్‌లకు అడ్మిషన్లను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ పరీక్షా కేంద్రాల్లో ఏప్రిల్ 30, 2024 వరకు ప్రవేశ పరీక్ష కొనసాగుతుందని వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎస్వీ కోటరెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 125 నగరాలు , విదేశాల్లోని ఆరు నగరాలకు చెందిన అభ్యర్థులు ఆన్‌లైన్ ప్రవేశపరీక్షలో పాల్గొంటారని వివరించారు. ఫలితాలు మే3, 2024న ఉఉఉ.ఐఓ.ఖఎ. ఱఅలో అందుబాటులో ఉండేలా తాత్కాలికంగా సెట్ చేసినట్టు పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 12:30 గంటల వరకు మూడు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జగదీశ్ చంద్ర తెలిపారు. అడ్మిషన్ ప్రాసెస్‌పై మరింత విశదీకరించిన అడ్మిషన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జాన్ ప్రదీప్, 1.5 లక్షల ర్యాంక్ పరిధిలో అర్హులైన దరఖాస్తుదారులు బి.టెక్ ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ కోసం ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని వివరించారు. కౌన్సెలింగ్ సెషన్‌ల షెడ్యూల్‌ను తాత్కాలికంగా మే 3వ తేదీ నుంచి జూన్ 10, 2024 వరకు విడుదల చేశారు.

దక్షిణ డిస్కంపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం : టీఎస్‌పీడీసీఎల్ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యుత్ సరఫరాపై "ఎక్స్" వేదికగా కొన్ని గ్రూప్‌లు అసత్య ప్రచారం చేస్తున్నాయని టీఎస్ఎస్ పీడీసీఎల్ పేర్కొంది. వాటిని ఖండిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. దీనికి తోడు ఆయా పోస్టింగులను కోట్ చేస్తూ దక్షిణ డిస్కం ట్విట్టర్ హేండిల్‌కు వ్యతిరేకంగా ట్వీట్లు చేస్తున్నారని పేర్కొంది. మరికొంత మంది తమ సర్వీస్ వివరాలు పెట్టకుండా అసత్య ప్రచారమే పనిగా పోస్టింగులు పెడుతున్నారనీ, దీని వల్ల టీఎస్ఎస్ పీడీసీఎల్‌కు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులెవరో కనిపెట్టడంలో పలు సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపింది.ఇటీవల, హైదరాబాద్ (నాంపల్లి) డిస్ట్రిక్ట్ క్రిమినల్ కోర్టులో ఎంసీబీ ట్రిప్పింగ్ వల్ల ఏర్పడ్డ అంతర్గత సమస్య వల్ల సరఫరాలో అంతరాయం కలిగితే, "కోర్టులో క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తుండగా పవర్ కట్...చీకటిలోనే వాదనలు విన్న జడ్జి" అని "ఎక్స్" లో అసత్య సమాచారంతో కొందరు పోస్ట్ చేశారు. దీనికి స్పందనగా టీఎస్ఎస్ పీడీసీఎల్ ట్విట్టర్ ద్వారా విద్యుత్ అంతరాయానికి కారణాలు చెప్తూ ఆ అసత్య వార్తను ఖండించింది. దీనిపై పోలీసులకూ ఫిర్యాదు చేసింది. గతంలో కూడా, అసెంబ్లీలో విద్యుత్ అంతరాయమని అసత్య ప్రచారం చేశారనీ, వాస్తవానికి అక్కడ ఎలాంటి విద్యుత్ అంతరాయం లేదని స్పష్టం చేసింది. దానిపై కూడా పోలీస్ కంప్లైంట్ నమోదు చేసింది.గత కొద్ది రోజులుగా టీఎస్ఎస్‌పీడీసీఎల్ ట్విట్టర్ ద్వారా నమోదయ్యే సరఫరా ఫిర్యాదుల్లో 20 నుంచి 30 మాత్రమే నిజమైనవి ఉంటున్నాయని వివరించింది. సమస్యలు ఎదుర్కొనే వారు తమ సర్వీస్ నెంబర్, ఏరియా వంటి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తున్నారు. కానీ గత కొద్దీ రోజులుగా కావాలని విద్యుత్ సంస్థను, ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని కొన్ని గ్రూపులు అసత్య ఫిర్యాదులు, అసత్య ప్రచారమే పనిగా పెట్టుకున్నాయి. ఫేక్ అకౌంట్స్ సృష్టించుకుని గత రెండు రోజులుగా లెక్కలేనన్ని అస్పష్టమైన/తప్పుడు వివరాలతో ట్వీట్లు చేస్తున్నాయని ఎస్‌పీడీసీఎల్ ఆవేదన వ్యక్తం చేసింది. కొన్ని సార్లు ఎఫ్ఓసీ సిబ్బంది, ట్వీట్లో పేర్కొన్న చిరునామాకు వెళ్ళగా అక్కడ ఎలాంటి సమస్య ఉండటం లేదని వివరించింది. గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో దాదాపు 68 లక్షల మంది వినియోగదారులున్నారు. అన్ని క్యాటగిరీల వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా వల్ల గతేడాది మేనెలలో వచ్చిన అత్యధిక డిమాండ్, వినియోగం ఈ ఏడాది 3మార్చి, ఏప్రిల్ నెలల్లో కూడా వచ్చింది. నిరంతర సరఫరా వల్ల ఈ ఏడాది ఏప్రిల్ 18న 4,053 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్, 84.68 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందని తెలిపింది. ఏప్రిల్ 19న 4093 మెగావాట్ల గరిష్ట డిమాండ్. 85.38 మిలియన్ యూనిట్ల వినియోగం రికార్డు స్థాయిలో నమోదయ్యిందని పేర్కొంది. భవిష్యత్తులో డిమాండ్ ఎంతగా పెరిగినా నిరంతర సరఫరా అందించే సంస్థ ఇంజినీర్లు, సిబ్బంది అనునిత్యం సంసిద్ధులై ఉన్నారని ఆ సంస్థ వివరించింది.

ఈ ఎన్నికలు దేశ రాజకీయాలపై ప్రభావితం

- కాంగ్రెస్ పార్టీ వల్లే బెంగళూరుకు ఐటీ నగరంగా గుర్తింపు : బెంగుళూరు లోక్ సభ ఎన్నికల ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి



యశ్వంత్‌పూర్: దేశ రాజకీయాలను ప్రభావితం చేసే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బెంగుళూరుకు ఐటీ నగరంగా గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, హస్తం పార్టీ చేసిన

కృషి వల్లే ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.బీజేపీ అభ్యర్థి పీసీ మోహన్ ను మూడుసార్లు గెలిపిస్తే బెంగుళూరుకు ఏం చేశారు? అని ప్రశ్నించారు.పార్లమెంట్ లో బెంగుళూరుకు కావాల్సిన నిధుల గురించి ఏనాడు అడగలేదనీ, తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్రం నుంచి నిధులు ఇవ్వమని కేంద్రాన్ని అడగడంలేదన్నారు.

కావేరీ జలాల వివాదం పరిష్కారం గురించి నోరెత్తలేదని, ఏ రోజైనా పీసీ మోహన్ లోక్ సభలో కర్నాటక సమస్యల గురించి మాట్లాడారా..?అని ప్రజలను రేవంత్ ప్రశ్నించారు.పల్లీ,బఠానీ తినడానికి ఆయన పార్లమెంట్ సెంట్రల్ హాలుకు పోవాల్సిన అవసరం లేదు... బెంగుళూరు బస్టాండ్ లో కూడా దొరుకుతాయని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకులను ఈ వేదికగా ప్రశ్నిస్తున్నా..ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ... పదేండ్లలో 7లక్షల 21వేల 680 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు..దేశంలో 62 శాతం యువత నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని సర్వేలు చెబుతున్నాయని వివరించారు..దేశాన్ని నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తున్నందుకు మోడీకి ఓటు వేయాలా? రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ... రైతులను కాల్చి చంపినందుకు ఓటు వేయాలా?అని ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు.రైతుల ఆదాయం రెట్టింపు చేయలేదు సరికదా... దేశంలో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు మోడీ కల్పించారు..నల్లధనం వెనక్కి రప్పించి జన్ ధన్ ఖాతాల్లో రూ. 15లక్షలు వేస్తామన్నారు..

మీలో ఎవరికైనా రూ.15లక్షలు మీ ఖాతాల్లోకి వచ్చాయా?

నరేంద్రమోడీ అంటేనే నమ్మించి మోసం చేయడమేనన్నారు.కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడే బీజేపీ నేతలను ఒక్కటే అడుగుతున్నా...యడ్యూరప్ప మీ ఎలక్షన్ కమిషన్ మెంబర్.. ఆయన కొడుకు విజయేంద్ర కర్నాటక పార్టీ అధ్యక్షుడు... ఆయన కొడుకు రాఘవేంద్ర ఇప్పుడు పార్లమెంట్ కు పోటీ చేస్తున్నడు..పక్క రాష్ట్రంలో ప్రమోద్ మహాజన్ కూతురు ఎంపీ... గోపీనాథ్ ముండే ఇద్దరు కూతుర్లు ఎంపీలు..రాజ్ నాథ్ సింగ్ కేంద్ర మంత్రి.. ఆయన కొడుకు ఎమ్మెల్యే...మీ పార్టీలో ఉన్నోళ్లంతా చేసేవి కుటుంబ రాజకీయాలే.. మీరా కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడేది?నిలదీశారు.ఇచ్చిన మాట ప్రకారం కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ కు ఓటు వేస్తారా? నమ్మించి మోసం చేసే నమోకు ఓటు వేస్తారో ఆలోచన చేయండి...అని రేవంత్ పిలుపునిచ్చారు.

వికసిత్ తెలంగాణ పత్రాన్ని త్వరలో విడుదల చేస్తాం

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు ఏం చేస్తాం? మా ప్రణాళిక ఏంటి? అనే దానిపై ప్రజల ముందు స్పష్టంగా ఉంచుతామనీ, త్వరలోనే వికసిత్ తెలంగాణ పత్రాన్ని విడుదల చేస్తామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 21 రాష్ట్రాల్లో ఓటింగ్ సరళి చూస్తుంటే మోడీ మేనియా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణలోనూ 12 సీట్లు గెలుస్తామనే నమ్మకం కలుగుతోందన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారనీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలేమో ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరిపోతున్నారని చెప్పారు. నవంబర్, డిసెంబర్ మళ్లీ ఎన్నికలు వస్తాయనీ, అధికారంలో బీఆర్ఎస్ వస్తుందని కేసీఆర్ జోస్యం చెబుతున్నారని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి తన పదవి ఎక్కడ పోతుందో అన్న అభద్రతాభావంలో ఉన్నారని చెప్పారు. ప్రజల ఆలోచనలను డైవర్ట్ చేసేందుకు బీఆర్ఎస్ కాంగ్రెస్ లు మైండ్ గేమ్ ఆడుతున్నాయని విమర్శించారు. అధికారం పోయినా కేసీఆర్, కేటీఆర్ అహంకారం తగ్గలేదన్నారు. కేసీఆర్ బస్సుయాత్ర కాదు మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు ఆయన్ను నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు భవిష్యత్తు లేదన్నారు.

రాష్ట్రంలో ఎంపీ అభ్యర్థుల మార్పు ఉండదనీ, తెలంగాణలో ప్రచారానికి ఏపీ కూటమి నేతలెవ్వరూ రారని చెప్పారు.

PUBLIC NOTICE TO ALL THE CONCERN

Please take this notice that the following vehicle owners have given their vehicles for service of, various Honda models of Two Wheeler Vehicles to carryout repairs of their vehicles. The said vehicles were lying in service center of **M/s. Fortune Motors Pvt Ltd, (Fortune Honda)**. for want of approval / ready for delivery.

The said owners did not respond to phone calls, notices sent through R.P.A.D and courier service were returned unserved / unclaimed Undercircumstances; the Company has no other alternative to proceed with disposal of it **(AS IS WHERE IS BASIS)** by way of public auction. The company got valued the said vehicles through IRDA approved valuers and obtained the reports, the said vehicles are occupying valuable space in service center since many years there by causing business loss to the company.

Inspite of this paper notice the vehicle owners / concerned persons fails to take delivery of the said vehicles within one week from the date of publication, the company will dispose of the vehicles without any further noticeand said vehicle owners alone shall be responsible for the costs and consequences thereof.

Customer Vehicles Need to Scrap

Sl.no	Vehicle No	Frame No	Model	Customer Name
1	AP29CB3766	ME4JF501KDT094767	Activa DLX	KOVURU SRINIVASULU .
2	TS08BTR5237	ME4JC582MC8006823	DREAM YUGA	YAMJALAPANDU NAVEEN KUMAR
3	TS10HTR3510	ME4JC62ADFT004614	DREAM NEO	DASARI PRASANNA KUMAR
4	TS12EA9224	ME4JF491JE8049104	ACTIVA 125	MOHAMMED ABDUL AZIZ ASLAM
5	AP09AX1356	ME4KF074L48137132	ETERNO	SRINIVAS P
6	AP10AT7107	ME4JC446BA8112326	ACTIVA	THANDUR NAGENDER RAO
7	AP12F9714	ME4JF082A78493356	ACTIVA	PIRANI MURAD MOHD BHAI .
8	AP10UKTR8130	ME4JC582GC8002705	DREAM YUGA	NUKA JAYANTHI
9	TS08FM9703	ME4JF39DGH7047226	DIO	KOMMU GUNASHEKHAR
10	AP29AV1538	ME4JC448EC8961208	ACTIVA	AYYAM MANJULA
11	AP10AS8241	ME4JC365G98080977	CB SHINE	SHREE RANGHAM ISPAT (P) LTD
12	AP12M7145	ME4JC583GC8030902	DREAM YUGA	MIR MUSHEER HUSSAIN
13	TS08EN4168	ME4JF504HFT695226	ACTIVA 3G	MALLYA SUDESH
14	TS09EH3831	ME4JC58ACFT053973	DREAM YUGA	RAMKUMAR THAPA
15	AP36AS5988	ME4JC448JC7540988	ACTIVA	BUKYA SANDHYA ..
16	TS08BVTR2551	ME4JF913CLG103787	ACTIVA 6G	VENKATESH
17	TS10NTR1727	ME4JF505BGT082735	ACTIVA 3G	KALE ANIL KUMAR .
18	TS08VTR2274	ME4JF399AHU106152	DIO	KOLA MALLESH
19	TS08EX5780	ME4JC714GGT027578	LIVO	PARSANI PRASHANTH
20	AP29J9534	ME4KF078K58053261	ETERNO	MIRYAL NARENDER KUMAR

Sd/- Fortune Motors Pvt Ltd, (Fortune Honda)

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఎవైతే,

క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పబ్బతి వినయ్ కుమార్/ అర్చన కోతిరెడ్డి/ LBHYD00005233317	ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.104, మొదటి అంతస్తు, "9 స్టార్ హిల్స్ శ్రీ నిలయం" దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1250చ.అ. (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో పాటుగా) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 40చ.గ. (మొత్తం విస్తీర్ణం 800 చ.గ.) ప్లాట్ నెంబర్లు 1-45, 1-46, 1-51, 1-52పై నిర్మితం, సర్వే నెంబర్లు 57/ఏ, 58, 60/ఏ, 60/ఏఏ,61(బి), 67/ఏఏ, 73, 76,77/ఏ, 78, 85/2, 85/2(బి), 86, 87/ఏ, 87/ఇ, 90, 91/ఏ, 91/ఏఏ, 91/ఇ, 93, 94,95,96,97,98, 98/(బి), 99/ఏఏ, 100, 101, మణికొండ జాగిర్ గ్రామం మరియు సర్వే నెం.103/ఏఏ, పంజషా జమాలా బౌలి, నివాసం: మణికొండ జాగిర్ గ్రామం, ప్రస్తుతం మణికొండ మున్సిపాలిటీ పరిధి కిందికి వస్తుంది, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.1-50 మరియు పొరుగువారు, దక్షిణం: ప్లాట్ నెం.1-44& 1-53, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: 40'-0" వెడల్పు రోడ్డు. ప్లాట్ నెం.104 యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:15-04-2024	03.01.2024 Rs. 14,40,914.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజుల ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఏప్రిల్ 20, 2024
ప్రదేశం : హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ఇక్కడ ఇవ్వనున్న బహిరంగ ప్రకటన ఏమనగా..."**శ్రీ వెంకటేశ్వర కన్సల్టెన్సీ ఫర్ ప్లానింగ్ అండ్ ఇంజనీరింగ్**" పేరు మరియు స్టైల్ కింద ప్లాట్ నెం.30, పి&టి కాలనీ, రేతిబౌలి × రోడ్డు, మెహదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ-500028 వద్ద శ్రీమతి ఎం.మమత మరియు శ్రీ మేకా నాగేశ్వరరావు భాగస్వామ్యంలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ వస్తువులు, వగైరాకు సంబంధించిన హెూల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారం రద్దు చేయబడినది, ఇది 31 మార్చి, 2024 నుండి అమలులోకి వచ్చింది. తదనంతరం కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క నిబంధనలను అనుసరించి కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చబడినది. అందువల్ల శ్రీమతి ఎం.మమత మరియు శ్రీ మేకా నాగేశ్వరరావులు ఈ కంపెనీకి ఈ తేదీ నుండి ఎంతమాత్రం కూడా భాగస్వాములు కాబోరు. అందువల్ల పై కంపెనీతో ఎవరైనా వ్యక్తి మరియు/ లేదా వ్యక్తులు తమ లావాదేవీలను అతడు లేదా ఆమె సొంత రిస్క్ మరియు ఖర్చులతో జరుపుకోవాల్సి ఉంటుంది.
ప్రదేశం : హైదరాబాద్
తేది : 20.04.2024

సం./-
మేకా నాగేశ్వరరావు,
"శ్రీ వెంకటేశ్వర కన్సల్టెన్సీ ఫర్ ప్లానింగ్ అండ్ ఇంజనీరింగ్" యొక్క పార్ట్‌నర్.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఎవైతే,

దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	నిఖిల్ శ్రీవాస్తవ/ అమిత శ్రీవాస్తవ/ LBHYD00001949748/ LBHYD00004030836	షెడ్యూల్-ఎ : ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం 23 ఎకరాలు మరియు 37 గుంటలు, సర్వే నెంబర్లు 16,17,18,19/1,19/2, 19/3, 21, 22, 23,25/1, 25/3, 26, 27/1, 27/2, 28, 29, 30, 31,32,33/1,34,39,40,41, 42 మరియు 43, పీరంచెరు గ్రామం& గ్రామ పంచాయతీ, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ప్రహరి గోడ& పొరుగువారి స్థలం, దక్షిణం: విక్రేతకు చెందిన కంపెనీకి చెందిన స్థలం, తూర్పు: ప్రహరి గోడ, పడమర: ప్రహరి గోడ. షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి నిర్మాణం పూర్తయిన రెసిడెన్షియల్ నివాసం యొక్క ఫ్లాట్ నెం.1002, 10వ అంతస్తు, 1378 చ.అ. "అరం" భవనం, పిబిఇఎల్ సిటీ, కారు పార్కింగ్ స్లాట్/స్లాట్స్‌తో పాటుగా నెం.సి-71, బేస్‌మెంట్‌తో కూడిన నిర్మాణం, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా షెడ్యూల్-బి ఆస్తిగా పేర్కొనబడింది, షెడ్యూల్-ఎ ఆస్తి 37చ.గ. మాత్రమే, మొత్తం విస్తీర్ణం 52973చ.గ. సర్వే నెంబర్లు 30& 31 మాత్రమే, పీరంచెరు గ్రామం& గ్రామ పంచాయతీ, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:15-04-2024	08.11.2023/ Rs. 39,13,335.00/-	హైదరాబాద్
2.	దన్నపునేని సందీప్‌కుమార్/ గార్లపు మమత/ LBHYD00005172802	షెడ్యూల్-ఎ : ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ నెంబర్లు 653, బ్లాక్ నెం.49, విస్తీర్ణం 568.88చ.గ. లేదా 475.58చ.మీ. సర్వే నెంబర్ 139, "జయభేరి పార్క్" లేఅవుట్, కొంపల్లి గ్రామం, దుండిగల్ గండిమైసమ్మ మండలం (పాత కుతుబుల్లాపూర్ మండలం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (పాత రంగారెడ్డి జిల్లా), తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పార్క్ మరియు కొలను, తూర్పు: ప్లాట్ నెం.652, పడమర: ప్లాట్ నెం.654, షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.402, నాలుగో అంతస్తు, ఓపెన్ ప్లాట్ నెం.653పై నిర్మితమైన నిర్మాణం, బ్లాక్ నెం.49, రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 41చ.గ. మొత్తం విస్తీర్ణం 568.88చ.గ. దీనితో పాటుగా నిర్మిత విస్తీర్ణం 925చ.అ. కారు పార్కింగ్‌తో కూడినది, "ఎలిజన్స్ ఎలిక్జిర్" భవనం, సర్వే నెం.139, "జయభేరి పార్క్" లేఅవుట్, కొంపల్లి గ్రామం, దుండిగల్ గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఫ్లాట్ నెం.402 యొక్క హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.403/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:15-04-2024	03.11.2022/ Rs. 29,70,484.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:20, ఏప్రిల్, 2024
ప్రదేశం:హైదరాబాద్


అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఆ ఆరు రాష్ట్రాలు కష్టమే

కర్నాటక, జార్ఖండ్‌లో కాంగ్రెస్, దాని కూటమి ప్రభుత్వాలు

పశ్చిమ బెంగాల్, ఒడిశాలో ప్రాంతీయ పార్టీల సర్కార్లు

- మహారాష్ట్ర, బీహార్‌లలో అధికారమున్నా.. బలహీనంగా బీజేపీ, దాని మిత్రపక్షాలు
- మోడీ '400 పార్' లక్ష్యానికి ఈ ఆరు రాష్ట్రాలు కీలకం
- ఇక్కడ కాంగ్రెస్ సహా బలంగా ఉన్న ప్రతిపక్షాలు
- 2019తో పోలిస్తే మారిన రాజకీయ పరిస్థితులు
- ప్రజల్లోనూ బీజేపీ, మోడీ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత
- ఈ సారి కాషాయపార్టీకి తప్పని గట్టి పోటీ
- రాజకీయ విశ్లేషకులు, నిపుణుల అంచనా



న్యూఢిల్లీ : దేశంలో ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో పలు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా, కేంద్రంలో అధికారంలోకి రావటం కోసం రెండు ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, అధికార బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే పోటీ పడుతున్నాయి. ఇక ప్రధాని మోడీ ఏకంగా లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయేకు చార్ సౌ పార్(400కు పైగా సీట్లు), బీజేపీకి 370కి పైగా సీట్లను లక్ష్యంగా నిర్ణయించారు. పలు ఎన్నికల సమావేశాలు, సభల్లో ఆయన ఈ చార్ సౌ పార్ నినాదాన్నే వినిపిస్తున్నారు. అయితే, మోడీ, బీజేపీ శ్రేణులు అనుకుంటున్నట్టుగా చార్ సౌ పార్ అనేది అంత సులువేం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ సారి అనేక రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలపడిందనీ, రాజకీయ పరిస్థితులు మారాయనీ, బీజేపీ, మోడీ సర్కారుపై అన్ని వర్గాల్లోనూ ఆగ్రహం ఉన్నదని చెప్తున్నారు. ప్రీపోల్ సర్వే ఫలితాలకు భిన్నంగా.. 2004 లోక్‌సభ ఎన్నికల నాటి పరిస్థితులు రిపీట్ అయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని వారు చెప్తున్నారు.

కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు, కేంద్రంలో కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకోవటంతో 2014 ఎన్నికల్లో మోడీ నేతృత్వంలోని బీజేపీ గతంలో ఎన్నడూ లేనంత మెజారిటీ సీట్లను సొంతం చేసుకొని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ఉన్న సమయం లోనే బీజేపీ 2014 ఎన్నికల్లో 282 సీట్లు, 2019 ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించిందనీ, ఈ సారి ఎన్నికల్లో మాత్రం మోడీ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత ఉన్నందున 'చార్ సౌ పార్' అనేది కాషాయపార్టీకి సాధ్యం కాదని అంటున్నారు.

గతంలో బీజేపీ గట్టెక్కింది ఆ 12 రాష్ట్రాలతోనే

2019 లోక్‌సభ ఎన్నికల్లో 'పుల్వామా' ఉగ్రదాడులు, బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్ అంశాలు బీజేపీకి అనుకూలంగా మారాయి. ఈ అంశాలు ప్రజల్లో తీవ్ర భావోద్వేగాన్ని రగిల్చాయి. 2014 ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతాన్ని పెంచుకున్న బీజేపీ మరో 21 సీట్లకు ఎగబాకి 303కు చేరింది. బీహార్, మధ్యప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, యూపీ, ఛత్తీస్‌గఢ్, హర్యానా, అసోం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి 12 రాష్ట్రాలలో ఉన్న మొత్తం 320 సీట్లలో దాదాపు 278 సీట్లను గెలుచుకున్నది. అయితే, మిగిలిన 25 సీట్లను ఇతర రాష్ట్రాలలో అతి కష్టం మీద గెలిచింది. ఈ సారి ఎన్నికల్లో మాత్రం ఈ 12 రాష్ట్రాలలోనూ బీజేపీకి వ్యతిరేకంగా పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ఇక్కడ నుంచి ఎంపీ సీట్లు గెలవటం కాషాయపార్టీకి అంత సులువేం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కాషాయపార్టీపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత

2019 ఎన్నికల్లో 224 స్థానాల్లో బీజేపీ 50 శాతానికి పైగా ఓట్లను సాధించింది. ఈ 224 సీట్లలో ఎక్కువ భాగం కూడా బీజేపీకి బలం ఉన్న పై 12 రాష్ట్రాల నుంచి వచ్చాయి. కానీ ఇప్పుడు 'ఇండియా' కూటమి ఏర్పడింది. పుల్వామా లాంటి రెచ్చగొట్టే భావోద్వేగ అంశాలు ఈ సారి లేవు. పైగా బీజేపీ మీద ప్రజలు, యువత, మహిళ, మైనారిటీలు, దళితులు, కార్మికులు, రైతులకు తీవ్ర కోపమున్నదనీ, కాషాయపార్టీ ప్రభుత్వంపై ఈ వ్యతిరేకత కారణంగా మోడీ 'చార్ సౌ పార్' లక్ష్యానికి గండి పడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఒకవేళ 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన ఆ 224 స్థానాలనే ఈ సారి కూడా బీజేపీ గెలిచిందనుకున్నా.. తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉన్న, క్షేత్రస్థాయిలో బలం లేని మిగతా రాష్ట్రాల నుంచి ఆ పార్టీ 370కి కావాల్సిన మిగిలిన సీట్లను ఎలా గెలవగలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

'దక్షిణాది'లో సీట్లు అందని ద్రాక్షే

ముందుగా చెప్పిన ఆరు రాష్ట్రాల్లోని నాలుగు రాష్ట్రాలు కర్నాటక, బీహార్, మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో కొత్త రాజకీయ సవాళ్లు ఏర్పడ్డాయి. మిగిలిన రెండు రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, ఒడిశాలలో ఇప్పటికే మోడీకి వివిధ స్థాయిలలో ప్రతిఘటనను అందించాయని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళలోని దాదాపు 100 సీట్లు బీజేపీకి అందని ద్రాక్ష వంటివేనని చెప్తున్నారు. కనీసం 2019లో వచ్చిన 303 సీట్లనైనా దాటడానికి ముందుగా పేర్కొన్న ఆరు రాష్ట్రాల నుంచి మరో 100 లేదా అంతకంటే ఎక్కువ స్థానాలను బీజేపీ గెలవాల్సిన అవసరం ఉంటుంది. ఆ ఎన్నికల్లో బీజేపీ 102 సీట్లను ఈ ఆరు రాష్ట్రాల నుండి కైవసం చేసుకున్న కారణంగానే 303కు చేరుకోగలిగింది.మహారాష్ట్ర, బీహార్‌లో..బీజేపీకి బలమైన మిత్రపక్షాలుగా ఉన్న పార్టీలు చాలా బలహీనంగా ఉన్నాయి. శివసేన విడిపోయింది. రాజకీయ స్థిరత్వం లేని నితీశ్ నేతృత్వంలోని జేడీ(యూ).. బీహార్‌లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. నితీశ్‌ను బీజేపీ మళ్లీ అక్కున చేర్చుకోవటం కూడా పెద్ద మైనస్‌గా మారనుందని విశ్లేషకులు చెప్తున్నారు. కర్నాటక, జార్ఖండ్‌లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. దాని మిత్రపక్షాలతో రెట్టించిన ఉత్సాహంతో ఉన్నదని అంటున్నారు.

ఆరు రాష్ట్రాల్లో 193 లోక్‌సభ స్థానాలు

మోడీ చేస్తున్న చార్ సౌ పార్ నినాదానికి మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, కర్నాటక, జార్ఖండ్, ఒడిషా రాష్ట్రాలు కొరకరాని కొయ్యగా మారాయని చెప్తున్నారు. ఈ ఆరు రాష్ట్రాల్లో మొత్తం 193 ఎంపీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ ప్రతిపక్ష పార్టీలు సైతం చాలా బలంగా ఉన్నాయి. మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల్లో ఎన్డీయే కూటములే అధికారంలో ఉన్నా.. బీజేపీ వ్యక్తి మాత్రం ముఖ్యమంత్రి స్థానంలో లేరు. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో సహా అక్కడి స్థానిక పార్టీల నుంచి బీజేపీకి తీవ్ర పోటీ ఎదురు కానున్నదని రాజకీయ, ఎన్నికల విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్, ఒడిశాలో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ వంటి ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లో రెండు ప్రాంతీయ పార్టీలకు బలం బాగానే ఉన్నది. కమ్యూనిస్టులు, కాంగ్రెస్, ఇతర చిన్న పార్టీల నుంచి కూడా బీజేపీకి బలమైన పోటీ తప్పదని విశ్లేషకులు అంటున్నారు. కర్నాటకలో కాంగ్రెస్, జార్ఖండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్ సంకీర్ణ కూటములు అధికారంలో ఉన్నాయి. ఇక్కడా పోటీ తీవ్రంగానే ఉంటుంది. అయితే, ఈ ఆరు రాష్ట్రాల్లోని 193 సీట్లను బీజేపీనే గెలిచిందనుకున్నా.. ఆ పార్టీ నిర్దేశించుకున్న లక్ష్యానికి దాదాపు 225 సీట్లు అవసరమవుతాయి.

హెచ్‌సీఏ కమిటీని రద్దు చేయాలి

- హెచ్‌సీఏ బోర్డ్, సన్ రైజర్స్ ఫ్రాంచైజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : యువజన సంఘాల నేతల డిమాండ్
- ఉప్పల్ స్టేడియం వద్ద ఆందోళన
- నేతల అరెస్ట్.. విడుదల



నవతెలంగాణ-ఉప్పల్

ఐపీఎల్ టికెట్ల జారీలో పారదర్శకత లేకుండా వ్యవహరించినందుకు హెచ్‌సీఏ కమిటీని ప్రభుత్వం రద్దు చేయాలని, హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఐపీఎల్ టికెట్ల జారీలో బ్లాక్ దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద నిరసన చేపట్టారు. ఈ విషయంపై హెచ్‌సీఏ అధ్యక్షులు జగన్ మోహన్‌రావుకు వినతిపత్రం అందించేందుకు స్టేడియం లోపలికి వెళ్లేందుకు యత్నించగా.. సిబ్బంది, సెక్యూరిటీ అడ్డుకున్నారు. దాంతో తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం బోర్డ్ ఇన్ వార్డ్ సెక్షన్ ఆఫీసర్ నారాయణకు మెమోరాండం అందజేశారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ.. సన్ రైజర్స్ హైదరాబాద్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను గత శుక్రవారం పేటీఎంలో విక్రయానికి పెట్టారని తెలిపారు. అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే 36 వేలకు పైగా టికెట్లు అమ్ముడు పోయాయంటూ ప్రకటించారని చెప్పారు. అరగంట గంటలోపే అన్ని టికెట్లు ఎలా అమ్ముడుపోతాయో హెచ్‌సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ.. హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ మధ్య సమన్వయం కొరవడిందని, టికెట్ జారీ చేసే సంస్థ పేటీఎం క్రికెట్ ప్రేమికులను పణంగా పెట్టి అంతర్గత విభేదాలను సద్వినియోగం చేసుకుంటోందని అన్నారు. బల్క్‌గా కార్పొరేట్ సంస్థలకు విక్రయించడం టిక్కెట్ల కొరతకు దారి తీస్తోందని, ప్రభుత్వం టిక్కెట్ల విక్రయాన్ని ఆధార్ కార్డులకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.

డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ మాట్లాడుతూ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యమే ఐపీఎల్ టికెట్ల అమ్మకాలలో నిర్లక్ష్యం వహిస్తే బోర్డు అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు నివేదిక ఇవ్వలేదో హెచ్‌సీఏ అధ్యక్షుడు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పీవైఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కష్ణ మాట్లాడుతూ.. హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు ఎందుకు నష్టపోవాలని ప్రశ్నించారు. తక్షణమే టికెట్లకు సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పొందుపరచాలని, జవాబుదారీతనంగా ఉండాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా మెమోరాండం ఇవ్వడానికి వెళ్లిన నేతలను పోలీసులు అరెస్టు చేసి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావీద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నేతలు గిరిబాబు, రవి, అజీమ్, సందీప్, పీవైఎల్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

ఉప్పల్ స్టేడియం వద్ద యువజన సంఘాల నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా ఆదివారం అన్ని జిల్లాల్లో నిరసనలు, పత్రిక సమావేశాలు నిర్వహించాలని సంఘాలు పిలుపునిచ్చాయి.

నాపై దుష్ప్రచారం చేస్తున్నారు

- ఖమ్మం టికెట్ రాకుండా కుట్ర : కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు
- ఆయన నివాసంలో మౌనదీక్ష



నవతెలంగాణ-అంబర్‌పేట

తాను బీజేపీకి అనుకూలంగా మాట్లాడినట్టు తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని.. దీనిపై తగిన విచారణ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ అంబర్‌పేటలోని తన నివాసంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయన మౌనదీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదికగా తనపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తనకు ఖమ్మం టికెట్ రాకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం టికెట్‌ను బయటవారికి ఇవ్వడానికి సిద్ధమయ్యారని తెలిపారు. తన ఆవేదనపై, తనపై కుట్రల మీద సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆయన దీక్షను విరమింపజేశారు, దానం నాగేందర్ మాట్లాడుతూ.. వీహెచ్‌పై ఒక వర్గం చేస్తున్న అసత్య ప్రచారాలు నిరాధారమైనవన్నారు. బీఆర్ఎస్ పార్టీనే బీజేపీతో లోపాయికారి ఒప్పందం పెట్టుకుందన్నారు. గతంలో కేటీఆర్ స్వయంగా బీజేపీతో పొత్తు పెట్టుకుందామని తనతో అన్నారన్నారు. సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే బీఆర్ఎస్ బీజేపీతో ఎలా పొత్తు పెట్టుకుంటుందని కేటీఆర్‌ను ప్రశ్నించానని.. ఆ ప్రశ్నకు కేటీఆర్ నుంచి సమాధానం రాలేదని తెలిపారు. ఏదో ఒకరోజు వీళ్ల లోపాయికారి ఒప్పందం పెట్టుకుంటారని తెలిసి వారితో తెగతెంపులు చేసుకొని తన సొంత గూటికి వచ్చానని అన్నారు. బీజేపీకి ఉన్నది కేవలం సోషల్ మీడియా మాత్రమేనని, వాటి ద్వారానే అసత్య ప్రచారాలు ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. సిద్ధాంతాలకు కట్టుబడి పదవులు వచ్చినా రాకపోయినా పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన వ్యక్తి హనుమంతరావు అని చెప్పారు. అసత్య ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ దీక్షలో అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, లక్పతి యాదగిరిగౌడ్, కట్టెల సుభాష్, పి.నారాయణస్వామి, జె.సత్తిబాబు, పి.వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇదేం పద్ధతి

- బీజేపీని వదిలేసి మాపై గురా?
- కేరళలో కాంగ్రెస్ తీరుపై ఏచూరి ఆగ్రహం

తిరువనంతపురం : కేరళలో పరోక్షంగా బీజేపీకి సహకరిస్తూ వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డీఎఫ్)ని, ప్రధానంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను వ్యక్తిగత లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరుపై సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం అలప్పుజలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీజేపీని ఓడించే ప్రధాన లక్ష్యంతో కాంగ్రెస్, సీపీఐ(ఎం) ఇతర ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా 'ఇండియా' బ్లాక్‌ను ఏర్పాటు చేసిన సంగతిని ఈ సందర్భంగా ఏచూరి గుర్తు చేశారు. అయితే కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) మాత్రం ఎల్‌డీఎఫ్‌ను తన మొదటి టార్గెట్‌గా చేసుకుందని విమర్శించారు. కాషాయ పార్టీని విడిచిపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని, ఇది విస్మయకరమని అన్నారు.



కొత్త కాంగ్రెస్‌గా బీజేపీ

కేరళలో యూడీఎఫ్ నుంచి, అలాగే కాంగ్రెస్ నుంచి చాలా మంది నాయకులు బీజేపీ పంచన చేరుతున్నారని ఏచూరి అన్నారు. దేశమంతటా ఈ ధోరణి ఉందని, ఇప్పుడు బీజేపీని 'కొత్త కాంగ్రెస్'గా పిలుస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ను ఫిరాయించిన పలువురు నేతలను బీజేపీ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిపిందని కూడా ఏచూరి పేర్కొన్నారు. ఈ విషయానైనా గమనించి ఇప్పటికైనా కాంగ్రెస్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని, తన ప్రధాన లక్ష్యాన్ని గుర్తించాలని ఏచూరి హితవు పలికారు. 'కాంగ్రెస్‌కు కూడా బీజేపీ ప్రధాన లక్ష్యమైతే.. అందరం కలిసి దానిని ఓడిద్దాం. కానీ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం ఎల్‌డీఎఫ్, కేరళ ముఖ్యమంత్రి అయితే దానివల్ల బీజేపీకి కాంగ్రెస్ మేలు చేసినట్లే అవుతుంది. ఇదేనా కాంగ్రెస్ చేయాలనుకున్న పోరాటం. ఇది చాలా విస్మయకరం' అని ఏచూరి తప్పుబట్టారు.

రాహుల్‌కు ఆ విజ్ఞత కూడా లేదు..

పార్లమెంటు నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని సస్పెండ్ చేసినప్పుడు ఆయన సస్పెన్షన్‌ను ఖండించిన మొదటి వ్యక్తి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అని, కనీసం రాహుల్‌కు ఆ విజ్ఞత కూడా లేదా అని ఏచూరి ప్రశ్నించారు. కాంగ్రెస్‌లాగా తాము నీచమైన రాజకీయాల జోలికి వెళ్లబోమని ఆయన చెప్పారు. 'ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రులను అరెస్టు చేసినప్పుడు కేరళ సీఎంను ఎందుకు మినహాయించారని బీజేపీని రాహుల్ ప్రశ్నిస్తున్నారు? దీనర్థం ఏమిటి? యూడీఎఫ్‌కు చేవ ఉంటే ఎల్‌డీఎఫ్ విధానాలపై సహేతుక విమర్శలు చేయవచ్చు. కానీ ఇదేమిటి? ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం దుర్మార్గం. ముఖ్యమంత్రి విజయన్ కానీ, కేరళ వామపక్ష నాయకులు కానీ మహారాష్ట్ర, జమ్ముకాశ్మీర్‌లో అరెస్టులకు భయపడి బీజేపీలో చేరిన కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రులు లాంటి వారు కారని, ప్రజాపక్షాన నిలిచే సైద్ధాంతిక పోరాటశక్తులని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో సీపీఐ(ఎం) నాయకత్వ పాత్ర పోషిస్తోందని, అందువల్ల బీజేపీని వదిలేసి ముఖ్యమంత్రి విజయన్‌ను లక్ష్యంగా ఎంచుకున్న కాంగ్రెస్ నేతృత్వ యూడీఎఫ్‌కు ఈ ఎన్నికల్లో పరాభవం తప్పదని అన్నారు. కేరళలో 2004 నాటి ఎన్నికల్లో 20 లోక్‌సభ స్థానాలకు 18 స్థానాలను ఎల్‌డీఎఫ్ కైవసం చేసుకుందని, ఈ దఫా అవే ఫలితాలు పునరావృతమవుతాయని ఏచూరి తెలిపారు.

శక్తి తక్కువే..కానీ చిత్తశుద్ధి మెండు

వామపక్షాలు తక్కువ పోటీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి కదా బీజేపీని ఎలా ఎదుర్కొంటారు అన్న ప్రశ్నకు ఏచూరి బదులిస్తూ 'మేము తక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్నా.. బీజేపీని ఓడించాలన్న చిత్తశుద్ధి మెండుగా ఉంది' అని అన్నారు. ' సీపీఐ(ఎం) 60 స్థానాల్లో పోటీ చేస్తోంది. వామపక్షాలన్నీ కలిసి 100 లోపు స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపాయి. దేశాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో మాకు చిత్తశుద్ధి ఉంది. బీజేపీకి వ్యతిరేకంగా నిలబడిన పార్టీల మధ్య పోటీ తగ్గించేందుకు కృషి చేస్తున్నాం. ఇది మా రాజకీయ చైతన్యానికి ప్రతీక. తక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్నామన్న హేళన సరైంది కాదు. మా రాజకీయ పరిపక్వతకు ఇది నిదర్శనం' అని ఏచూరి పేర్కొన్నారు. కాగా లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో త్రిపురలో భారీగా రిగ్గింగ్ జరిగిందని, ఇది ఆందోళనకరమని ఏచూరి తెలిపారు.

ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం

దేశంలో ఎన్నడూ లేనంతగా ప్రజాస్వామ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోందని ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు భారత భవిష్యత్‌కు ఎంతో కీలకమని ఆయన అన్నారు. 'బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారిపోతుంది. అసహన ఫాసిస్టు హిందూత్వ దేశంగా భారత్ మారిపోతుంది. భారతదేశాన్ని లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా పరిరక్షించాలని కోరుకునే వాళ్లంతా బీజేపీని అధికారంలోకి మళ్లీ రానీయకుండా చూడాలి. ఇందుకోసం ఐక్యంగా కృషి చేసి బీజేపీని, దాని మద్దతుదారులను ఓడించి తీరాలి' అని ఏచూరి పిలుపునిచ్చారు.

కేఆర్ఎంబీ పదేండ్ల నిధుల ఖర్చుపై సమీక్ష

రేపు భేటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) బడ్జెట్‌పై సోమవారం సమావేశం జరగనుంది. హైబ్రిడ్ మోడ్‌లో అటు కేఆర్ఎంబీ, ఇటు తెలుగు రాష్ట్రాల సాగునీటి శాఖ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. 2014-15 నుంచి 2023-24 వరకు బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు, తదితర అంశాలపై చర్చించనున్నారు. అలాగే కొత్తగా 2024-25 బడ్జెట్‌ను సైతం ఆమోదించనున్నారు. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కేఆర్ఎంబీ బోర్డు నిర్వహణకు 50:50 నిష్పత్తిలో నిధులు విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు కేఆర్ఎంబీకి రెండు రాష్ట్రాల నుంచి రూ.47.98 కోట్లు విడుదల కాగా, రూ.47.97 కోట్లు ఖర్చయినట్టు అధికారిక సమాచారం. దీనిపై సోమవారం నాటి సమావేశంలో మరోసారి చర్చించనున్నారు. కొత్త బడ్జెట్‌పైనా ప్రతిపాదనలు సమర్పిస్తారు. చర్చ అనంతరం ఆమోదం తీసుకోనున్నారు. ఈ మేరకు కేఆర్ఎంబీ చైర్మెన్, మెంబర్ సెక్రెటరీ, ఇరు రాష్ట్రాల సాగునీటి శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

చేవెళ్లలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలతో సమీక్షలో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చేవెళ్లలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థిత్వానికి చేవెళ్ల ప్రజల నుంచి సానుకూల స్పందన లభించడంతోపాటు అన్ని వర్గాల నుంచి మద్దతు వస్తున్నదని తెలిపారు. 30 ఏండ్ల పాటు బడుగు, బలహీన వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల కోసం పనిచేసిన కాసాని జ్ఞానేశ్వర్‌కి, ఈ ఎన్నికల్లో గెలుపు తథ్యమన్నారు. ఆయన రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగారని వివరించారు. సుదీర్ఘ అనుభవం కలిగిన రాజకీయ నాయకుడని తెలిపారు. ఈ సమావేశంలో నియోజక వర్గంలో అనుసరించాల్సిన వ్యూహాల పైన ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అంశాల పైన చర్చించారు. పార్టీకి, నాయకత్వానికి నమ్మకద్రోహం చేసి వెళ్లిన రంజిత్ రెడ్డితో పాటు మహేందర్ రెడ్డిల వైఖరిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. వారికి పార్టీ ఏం తక్కువ చేసిందని ప్రశ్నించారు.

పలుచోట్ల మోస్తరు వానలు

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్, వికారాబాద్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు వర్షం పడింది. చాలా చోట్ల ఈదురుగాలులు కూడా వీచాయి. ఆదివారం కూడా రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ ప్రాంతాల్లో వడగండ్లు కూడా పడే ప్రమాదముందని హెచ్చరించింది. ఈ మేరకు జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీచేసింది. ఈ నెల 24వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఆకాశం మేఘావృతమై ఉన్నప్పటికీ ఉక్కపోత మాత్రం తీవ్రంగా కనిపించింది. వర్షం ఎఫెక్ట్‌తో చాలా ప్రాంతాల్లో నిన్నటితో పోలిస్తే గరిష్ట ఉష్ణోగ్రతలు ఒకటెండ్రు డిగ్రీల మేర తగ్గాయి. ఖమ్మం జిల్లా వైరాలో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గరిమెళ్లపాడు(భద్రాద్రికొత్తగూడెం) 43.7 డిగ్రీలు, పెద్దవీడు(సూర్యాపేట)43.2 డిగ్రీలు, అనంతరగిరి (సూర్యాపేట) 43.0 డిగ్రీలు రికార్డ య్యాయి. వచ్చే ఐదురోజులు రాష్ట్రంలో రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయి.

కోడ్ పేరుతో జెండా దిమ్మెలు తొలగిస్తున్నారు

ఎన్నికల అధికారికి సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరుతో జెండా దిమ్మెలు, పోల్లు, తొలగించి, తెల్లరంగు వేయటాన్ని మానుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని శనివారం డీజీ నర్సింహారావు, టి సాగర్ హైదరాబాద్‌లోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ప్రతి వీధిలో, వాడల్లో ప్రజలు నిర్వహించుకుంటారని తెలిపారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, మీరు లేవనెత్తిన అంశాలు సహేతుకమైనవనీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అబద్ధాల కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలి

- గారడీల బీజేపీకి గుణపాఠం చెప్పాలి: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి. అబద్ధాల కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలిపి, గారడీల బీజేపీకి గుణపాఠం చెప్పాలి' అని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఆయన నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఐదేండ్లలో తాను చేసిన అభివృద్ధి చెప్పుకోకుండా బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ మత రాజకీయాలు చేస్తున్నారని, నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్నా.. ఇంకా అభ్యర్థిని ప్రకటించకుండా కాంగ్రెస్ ఆయనకు మద్దతు ఇస్తోందని ఆరోపించారు. బండి సంజయ్ అసమర్థత ద్వారా కరీంనగర్‌కు రావాల్సిన ట్రిబుల్ ఐటీ ఇతర రాష్ట్రాలకు వెళ్లిందని, తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ - మనోహరాబాద్ రైల్వేలైన్ తెచ్చానని తెలిపారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా.. తాను ఎంపీగా గెలిస్తే నిధులు తీసుకొస్తానని చెప్పారు. ఇద్దరు ఎంపీలతో బీఆర్ఎస్ తెలంగాణను సాధించిందని, పోరాటమే తమ పార్టీ ఊపిరి అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్, బీజేపీని ఎదిరించి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీల గొంతుక తప్పకుండా ఉండాలన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున వచ్చారు.

ఎమ్మెల్యేను కాదా? సీతక్క లెటరెందుకు?

అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్థానిక అధికారులు పనిమీద వెళ్తే సీతక్క లెటర్ తీసుకుని రావాలంటున్నారనీ, తాను ఎమ్మెల్యేను కాదా? సీతక్క లెటరెందుకు తీసుకెళ్లాలని అని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీతక్కను ములుగు ప్రజలు ఎలా ఎన్నుకున్నారో సిర్పూర్‌లో తనను ప్రజలు అలాగే ఎన్నుకున్నారన్నారు. స్థానిక అధికారులు తనకు సమాచారం ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. అధికారుల తీరుపై గవర్నర్‌కు లేఖ రాశానని తెలిపారు. దీనిపై ఆయన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సిర్పూర్‌లో సీతక్క దందాలు మొదలు పెట్టిందని విమర్శించారు. దీనిపై సీతక్కకే బహిరంగ లేఖ రాశానని తెలిపారు. వందరోజులైనా హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేయకుంటే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. మోడీ హవాలో రేవంత్‌రెడ్డి సర్కారు కొట్టుకుపోతుందన్నారు.

కల్తీ.. కల్తీ!

కోవిడ్ కాలంలో ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్ ఆసుపత్రులలో కరోనా లక్షణాలతో వచ్చి చేరిన రోగులకు 'రెమిడెసివిర్' అనే కాడిలా కంపెనీ మందును ఇచ్చారు. రోగులు మరింత అస్వస్థతకు గురై చనిపోవటం జరిగింది. వైద్యులు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాడటానికి ముందే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ) వాడకూడదనీ చెప్పింది. అయినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కనీసం మన ల్యాబ్‌ల్లో పరీక్షా చేయలేదు. ఆ ఫార్మా కంపెనీపై ఎలాంటి చర్యా తీసుకోలేదు. కానీ కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ మాత్రం ఆ కంపెనీ నుంచి రూ.18 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో చందామాత్రం తీసుకున్నది. ఇదొక్కటే కాదు, అనేకమైన, ఫార్మా కంపెనీలు కల్తీ మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పును తెస్తున్నాయి.



'కొద్దికొద్దిగా మనం కోల్పోతాం, ఆరోగ్యాన్నీ, ఆయువును, తాజా తాజాగా కనపడే ఆహార పదార్థాల మెరుపు సోయగాల వలలకు, కొద్ది కొద్దిగా మన దేహాలను విడిపోతాం' ఇది కల్తీలపై కవిత్వం పంక్తి. నిజంగా మనం కొద్ది కొద్దిగానే కోల్పోతున్నాం. ఎవ్వరమూ దీనిపై బెంగపడటం లేదు. రందీ లేదు, రాద్ధాంతమూ లేదు. మన యోగక్షేమాల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వాలకూ దీనిపై పెద్ద పట్టింపూ లేదు. ఇంతకన్నా జాతీయ అంతర్జాతీయ, శాస్త్ర సాంకేతిక అంశాలు పెద్దవేవో వాటి కుంటాయి కదా. వాటికోసం తలమునకలై వుంటారు వారు. పోతే వ్యక్తులుగా పోతాం. వ్యవస్థ కదా ముఖ్యం అంటారు వాళ్లు. వ్యవస్థలో మనుషులుంటారో లేదో ఆ నాయక మన్యులకే తెలియాలి మరి! మొత్తానికి కల్తీ మాత్రం మన ఆహారానికి మాత్రమే పరిమితమైపోలేదు. అది ప్రభుత్వ విధానాలకు, రాజకీయాలకు, వారి చిలక పలుకులకూ ఎగబాకి ఇక అందులోంచి బయటపడలేనంతగా విస్తరించింది. కుడితిలో పడ్డ ఎలుకలా, కల్తీలో పడ్డ మనుషులమై కొట్టుకుంటున్నాము. తిండి కల్తీ, తీపి కల్తీ, మాట కల్తీ, మనసు కల్తీ, పాలు కల్తీ, నీళ్ల కల్తీ, గాలి కల్తీ, మందు కల్తీ, విందు కల్తీ, కల్తీ కానిదేమున్నది?

'స్వచ్ఛభారత్' అని ఎంత గొప్పగా గాంధీబొమ్మను వేసి పిలుపునిచ్చామో! పాపం ఆ గాంధీని చంపినట్లే స్వచ్ఛతనూ చేశాం. స్వచ్ఛత అట్లా ఉంచండి, స్వస్థత కూడా గాలికొదిలేసాం. ప్రజల ప్రాణాలంటే ఎంత తేలికయి పోయింది! ప్రజలు బతకటం కోసం, ఆరోగ్యంగా జీవించడం కోసం, ఆహారం తీసుకుంటారు. ఇక అనారోగ్య భారిన పడితే ఔషధాలను వేసుకుం టారు. ఇవి రెండూ కల్తీగా మారి పోయాక జనం ఇంకేం చేస్తారు. కొద్దికొద్దిగా కోల్పోవడం తప్ప. యూరియా, కాస్టిక్ సోడా, కూరగాయల నూనెల వంటి హానికరమైన పదార్థాలను కలిగివున్న సింథటిక్, పాలతో పాలను కల్తీ చేసాక అల్సర్లు, క్యాన్సర్లు, కిడ్నీలు పోవడాలు తప్ప ఇంకేం జరుగుతుంది! తాజాగా కూరగాయలు కనపడేందుకు సింథటిక్ షీన్‌తో, స్ప్రేలతో, సిలికాన్‌లో, ఆక్సిటోసిన్‌తో కార్బైడ్‌లతో ముంచెత్తాక, ఆరోగ్యం కుళ్లి కంపు కొట్టదూ!

సిటీ కల్చర్ మాత్రమే కాదు, ఈరోజు పట్టణాలు, ఊర్లలోకి కూడా హోటళ్ల కర్రీ పాయింట్‌లు విరివిగా వచ్చేసాయి. అందుల్లో కలర్‌ఫుల్‌గా నోరూరించే వంటకాలతో ఎన్నిరంగులు, రసాయనాలు పొట్ట నిండుతు న్నాయో! సిటీ మార్కెట్లలో కూరగాయలు చూడండి నిగనిగలాడతాయి, పండ్లు అంతే! వ్యాక్స్ లేకుండా యాపిల్ దొరుకుతుందా! క్రిమ్సన్ రంగుతో పుచ్చకాయలు ఎంత ఎరుపుతో దర్శనమిస్తాయో! ఆఖరికి కొబ్బరి బోండాలకూ, చెట్లకూ సూదిమందులిచ్చాక, మన ఆరోగ్యానికిక సూదిమందు అవసరముండదు. బియ్యానికి పాలిష్, పప్పులకు రంగు, టీపొడిలో కలిసే పొడులెన్నో.., ఇక నూనెలు రసాయన సమ్మేళనాలే కదా! జంతుచర్మాల భట్టీల దందాలనెన్ని సార్లు పట్టుకోలేదు! ఇవన్నీ మీకందరికీ తెలుసు. కానీ వీటిని అరికట్టే ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తున్నట్టు?

ఇవన్నీ పక్కన పెడితే, ఇంకో భయంకర విషయం ఫార్మా కంపెనీలు చేస్తున్న కల్తీ. దీని గురించి పెద్దకథే రాయొచ్చు. కానీ ఒక్క కథే చెబుతాను. కోవిడ్‌కాలంలో ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్ ఆసుపత్రులలో కరోనా లక్షణాలతో వచ్చి చేరిన రోగులకు 'రెమిడెసివిర్' అనే కాడిలా కంపెనీ మందును ఇచ్చారు. రోగులు మరింత అస్వస్థతకు గురై చనిపోవటం జరిగింది. వైద్యులు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాడటానికి ముందే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ) వాడకూడదనీ చెప్పింది. అయినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కనీసం మన ల్యాబ్‌ల్లో పరీక్షా చేయలేదు. ఆ ఫార్మా కంపెనీపై ఎలాంటి చర్యా తీసుకోలేదు. కానీ కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ మాత్రం ఆ కంపెనీ నుంచి రూ.18 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో చందామాత్రం తీసుకున్నది. ఇదొక్కటే కాదు, అనేకమైన, ఫార్మా కంపెనీలు కల్తీ మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పును తెస్తున్నాయి. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు స్వార్థపూరితంగా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నది వాస్తవంగా కనపడుతున్న సత్యం. అంటే ఎన్నికల బాండ్లు కేవలం ఎన్నికలకు సంబంధించినవే కాదు. అవి మన జీవితాలకూ, ప్రాణాలకూ సంబంధమున్న వని గుర్తించాలి.

ఇక మన ప్రభుత్వాల అలసత్వానికి నిదర్శనంగా అంతర్జాతీయ కంపెనీలూ దేశప్రజల ఆరోగ్యాన్ని గంగలో కలుపుతున్నాయి. పసిపిల్లల ఆహార పదార్థాలను, సిర్‌లాక్ మొదలైనవి తయారు చేసే నెస్లే కంపెనీ, మన లాంటి పేద, మధ్య తరగతి దేశాల పిల్లలకు అమ్మే ఉత్పత్తుల్లో కృత్రిమ తీపిని కలిపి (యాడెడ్ సుగర్) సరఫరా చేస్తోంది. ఇది పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వివక్షతేమంటే, యూరప్‌కు అమ్మే ఉత్పత్తిలో యాడెడ్ సుగర్‌ను జోడించడం లేదు. మరి ప్రభుత్వం భావితరాల ఆరోగ్యాల్ని గాలికొదిలేసిందా! ఎవరు అడ్డుకట్టవేయాలి? పాలకులకు బాధ్యత లేదా? ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలే ప్రశ్నించాలి.ప్రభుత్వాలను నిలదీయాలి.

సంపాదకీయం

ఏపీలో పరాకాష్టకు చేరిన ఈ తిట్లపురాణం తెలంగాణలోనూ కొనసాగుతున్నది. విధానపరమైన విశాల జనరాశులకు సంబంధించిన విస్తృత అంశాలు తెరమరుగైపోతున్నాయి. ఇక లౌకికతత్వం, సమాఖ్యతత్వం, రాష్ట్రాల హక్కులు,సామాజిక న్యాయం వంటివి ప్రస్తావనకే రావడం లేదు. సోషల్ జస్టిస్‌కు భిన్నంగా ఒకప్పుడు బీజేపీ సిద్ధాంతకర్త గోవిందాచార్య తీసుకొచ్చిన సోషల్ ఇంజనీరింగ్ ఇప్పుడు పాలకపార్టీల మంత్రజపమైంది. విచిత్రంగా మంద కృష్ణ మాదిగ వంటివారు వర్ణవ్యవస్థను సమర్థించే సంఘపరివార్ ప్రధాని దళితోద్ధారకుడని భజన చేస్తున్నారు.

అభ్యర్థుల ఎంపిక దశలోనే వైసీపీ ముందే మల్లగుల్లాలు పడి దాదాపు సగం మందిని రకరకాలుగా మార్చింది. ఇక బీజేపీ వెంటబడి మరీ నేరుగా పొత్తుపెట్టుకున్న టీడీపీ,జనసేన సీట్ల పంచాయితీ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. వైనాట్ 175 అని జగన్ ప్రచారం,165 వస్తాయని చంద్రబాబు అతిశయాల మధ్య ఇరుపక్షాలు కూడా వాస్తవంలో 110-120కి అటూ ఇటుగా తెచ్చుకుంటే పదివేలని పాచికలేస్తున్నాయి. తెలంగాణలోనైతే పదిస్థానాలకు పైగా తెచ్చుకుంటేనే రేవంత్ సర్కారు స్థిరపడుతుందనే భావన వుంది.

ఎన్నికల ప్రాంగణంలో తెలుగు రాష్ట్రాల తీరు



తెలకపల్లి రవి

భారత రాజకీయాల్లో అతికీలకమైన ఎన్నికల పోరాటం ప్రారంభమైంది. 102 నియోజకవర్గాల్లో ఓటర్లు తీర్పునిచ్చేశారు కూడా. అతిచిన్నదైన లక్షద్వీప్‌లో 82 శాతం అత్యధిక ఓటింగు నమోదైంది. 'ఇండియా', ఎన్‌డిఎల మధ్య హోరాహోరి పోరాటం జరిగే బీహార్‌లో బాగా తక్కువగా 48.8శాతం, తమిళనాడులో 69.4 శాతం పోలింగ్ జరిగింది. తీవ్రమైన ఎండల మధ్య కూడా ఓటర్లు ఎంతో ఆసక్తి చూపించారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం పదిరాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్ ఘట్టం ముగిసింది. తెలుగు రాష్ట్రాలతో సహా ఇంకా పోలింగ్ జరగాల్సివుండగా నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది, వైసీపీ, ఎన్‌డిఎ, ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ తదితర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు కూడా. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌పై రాయిదాడి ఘటనతో రెండు ప్రధానపార్టీల వేడెక్కిన వాగ్వాదాలు, వివేకానందరెడ్డి హత్య ఆరోపణల చర్చపై కడప కోర్టు ఆంక్షలు, తెలంగాణ సీఎం రేవంత్, కేసీఆర్ ఆరోపణలు వీటిమధ్యనే ప్రజలు తీర్పునకు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల తర్వాతా ఎన్‌డిఎ కూటమిలో అభ్యర్థుల మార్పులు చేర్పులు సాగుతున్నాయి. వైసీపీ విషయంలో బయటకు పెద్దగా కనిపించకపోయినా అసంతృప్త నేతలు అటూ ఇటూ మారడం నిరంతర ప్రక్రియగా తయారైంది. మౌలిక విధానాలు సమస్యల విషయంలో నిబద్ధతకంటే తమ అవకాశాలు, టికెట్లను బట్టి ఆయా నేతలు మారుతున్నారు గనక నామినేషన్ల ఉపసంహరణ దాకా ఈ ప్రహసనం సాగుతూనే వుంటుంది.

పోలికలు, తేడాలు

ఏపీలో వైసీపీ, టీడీపీ, జనసేన మూడూ ప్రధాని మోడీకి లోబడిపోయిన పార్టీలే కాగా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ జరుగుతోంది. బీఆర్ఎస్ నాయకులు చాలామంది కాంగ్రెస్‌లో చేరి అభ్యర్థులుగా వుండగా బీజేపీలోనూ కొందరు చేరారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది తామేనని రెండేండ్ల కిందటే హడావుడి చేసి సీట్లు మాత్రం పెంచుకున్న బీజేపీ ఇప్పుడు కూడా తమకు అత్యధిక స్థానాలు వస్తాయని చెప్పు కుంటున్నది. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపయినర్ హోదాలో పర్యటిస్తూ ప్రధానంగా బీఆర్ఎస్‌కి సవాళ్లు విసురసుతూ బీజేపీని కూడా విమర్శిస్తున్నారు. విచిత్రంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరతారని విడ్డూరపు ఆరోపణ వినిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఉండబోదని జోస్యం చెప్పడంలో మాత్రం బీజేపీ, బీఆర్ఎస్ ఒకటిగానే వ్యవహరిస్తున్నాయి. తాను తలుపులు తీస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ ఒక అవగాహనకు వచ్చి అభ్యర్థులను నిలబెట్టాయి. తెలంగాణలో కూడా కాంగ్రెస్ సీపీఐ(ఎం)తో చర్చలు జరిపింది. కలిసి పోరాడేందుకు సుముఖత వ్యక్తమైంది. రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు పోలింగ్ గనక సమన్వయం కోసం అధికారులు కొన్ని ఏర్పాట్లు చేసినట్లు కనిపిస్తున్నది. ఎందుకంటే తెలంగాణలో మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో వున్న ఏపీ ఓటర్లనూ తెలుగు ఓటర్లనూ కూడా ఈ ఎన్నికల్లో ఉపయోగించే వ్యూహాలపై టీడీపీ, వైసీపీల మధ్య ఆరోపణల యుద్ధం జరిగిన నేపథ్యంలో, జీహెచ్ఎంసీ ప్రాంతంలో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు తెచ్చుకున్న రీత్యా ఈ ఏర్పాటు ప్రాధాన్యత సంతరించుకుంటున్నది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కొయంబత్తూరు వెళ్లి బీజేపీ అభ్యర్థి అన్నామలై తరపున ప్రచారం చేశారు గాని తెలంగాణలో వారు ఒక వైఖరి తీసుకోలేదు.అలాగే జనసేన.

బీఆర్ఎస్‌కూ వైసీపీకి సత్సంబంధాలుం డటంతో ముఖ్యమంత్రి జగన్ కాలుకు గాయమైన కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లారు గానీ తనకు అభినందనలు తెల్పలేదని రేవంత్ రెడ్డి బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఏపీలో ఏమి జరుగుతుందనే దానిపై తాము మాట్లాడబోమని కేటీఆర్, హరీశ్‌రావు వంటివారు ప్రతిస్పందించారు. రెండురాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితిలో తేడాలు పోలికల తీరిది.

సమస్యలు వదిలి ఉద్రిక్తతలతో..

విభజన తర్వాత మూడోసారి ఎన్నికలు జరుగుతున్న ఏపీలో ఎవరు అధికారంలోకి వస్తారనే దానిపైనే ఇప్పుడు అందరిదృష్టి కేంద్రీకృతమైంది, ఎన్నికల సర్వేలు రకరకాలుగా వస్తుంటే ఎవరివైపు వస్తే వారు మురిసిపోతూ మిగిలినవి పెయిడ్ సర్వేలని ఈసడిస్తున్నారు. దేశవ్యాపితంగా బీజేపీ అనుకూల సర్వేలు గుప్పిస్తున్న బడామీడియా ఇక్కడ మాత్రం రెండు రకాలుగా వ్యవహరిస్తున్నది. తెలుగు మీడియా ఎలాగూ రెండుగా విడిపోయి చాలా కాలమైంది. అందుకే ఏ సందర్భమైనా, ఏ సమస్య అయినా వారు ఒకలా వీరు ఒకలా ఇస్తారనేది ప్రజలకు అర్థమైపోయింది. వాస్తవానికి ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటివి మాత్రమే తమ పరిధిలో అవకాశం మేరకు ఇరుపక్షాల సమాచారం విశ్వసనీయంగా ఇస్తున్నాయి. రెండు పాలకపార్టీల యుద్ధంలో బూతులు రాళ్ల చుట్టూ తిరగడమే సరిపోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్య సరైనదే. ఈ క్రమంలో రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు, కేంద్రం వివక్ష నిర్లక్ష్యం వంటివాటి వూసే లేకుండా పోయింది. ఇరు శిబిరాలూ మోడీకి అనుకూలమే గనక తమను తాము తిట్టుకోవడానికే పరిమితమవుతున్నారు. సీపీఐ(ఎం) ఇరు శిబిరాలకు అనేక ప్రశ్నలు సంధించినా ఎవరూ స్పందించిన పాపాన పోలేదు. ఇరు పక్షాలూ ఇంతవరకూ ఎన్నికల ప్రణాళికలు కూడా విడుదల చేసింది లేదు. మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికలకు వెళుతున్నామని చెప్పిన ఏపీ ఎన్‌డిఎ ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే అవకాశం వుండదేమో, ఎందుకంటే అప్పుడు ప్రత్యేకహోదా,పోలవరం,రాజధాని,విభజన సమస్యలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై హామీలివ్వాలి. పదేండ్లు పూర్తవుతున్నాయి గనక ఆ హామీలకు కాలం చెల్లిపోతుందనే భయాందోళనలూ వున్నాయి. ఇన్నేండ్లలో వాటిని ఘోరంగా ఉపేక్షించిన కేంద్ర బీజేపీ ఇప్పుడు స్పందిస్తుందనే ఆశ ఏ కోశాన లేదు. ప్రజల్లో దానికి ఆదరణా లేదు. తమకు ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే ఆలోచన లేదని బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పటికే ప్రకటించేశారు కూడా. ఇద్దరం కలసి ప్రణాళిక అన్న జనసేన, టీడీపీ కూడా ఆరు గ్యారంటీలతో ఆగిపోయాయి. ఇక ముఖ్యమంత్రి రూ.2లక్షల 70వేల కోట్ల పథకాల నగదు బదిలీ గురించే ప్రచారం చేసుకుంటున్నారు.దీర్ఘకాల పథకాలు, అయిదేండ్లలో అమలు కాని హామీలు ప్రాజెక్టుల వంటివాటిపై మాట్లాడటం లేదు.సంక్షేమ పథకాలు మంచివైనా ఉపాధి, ఉత్పత్తి పెంపు వంటివాటిపై స్పందనే లేదు. దీనిపై ప్రజల్లో ప్రశ్నలు రావడంతో తామే ఎక్కువ పెట్టుబడులు తెచ్చామని ఈ మధ్య ప్రచారం ఎత్తుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాల గురించే చెబుతూ అదానీ వంటివారికి అపారమైన అవకాశాలు, వనరులు కట్టబెట్టిన సంగతి కప్పిపుచ్చుతున్నారు.ముగ్గురి మధ్య పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టంభనలో పడేశారు. ప్రాణప్రదమైన విశాఖ ఉక్కు ప్రయివేటీకరణపైన కూడా గట్టి వైఖరి లేదు. ఈ సమయంలోనే దాని పీకనులిమేందుకు కుట్రలు జరుగుతుంటే మూడుపార్టీలు పెదవి మెదపలేదు. గెలిస్తే విశాఖ పాలనా రాజధానిగా అక్కడే ప్రమాణస్వీకారం చేస్తానంటున్నా, అర్థంతరంగా ఆగిపోయిన అమరావతి భవిష్యత్తు ఊసెత్తడం లేదు. రాష్ట్రం అప్పులభారం ఆందోళన కలిగిస్తుంటే వైసీపీ మాట్లాడదు, రూ.కోటిన్నర కోట్ల అప్పులు చేసిన కేంద్రం గొప్పదైనట్టు ఎన్‌డిఎ కబుర్లు చెబుతున్నది. వ్యవసాయం, ఉపాధిహామీ వృత్తిదారుల మనుగడ,పట్టణాల సదుపాయాలు వంటి అనేక సమస్యలు చర్చకు నోచుకోలేదు, ఇరువైపులా వున్న మీడియా అంతకుమించి సోషల్ మీడియా నిరర్థక వివాదాలను పాక్షిక కోణాలను భూతద్దంలో చూపుతూ ఎజెండానే పక్కదోవ పట్టిస్తున్నది.బాధ్యత గల సీనియర్ నాయకులు, అధికార హోదాల్లో వున్నవారు కూడా సంయమనం చూపకపోగా ఈ ధోరణులనే ఎగదోస్తూ వస్తున్నారు. ఏపీలో పరాకాష్టకు చేరిన ఈ తిట్లపురాణం తెలంగాణలోనూ కొనసాగుతున్నది. విధానపరమైన విశాల జనరాశులకు సంబంధించిన విస్తృత అంశాలు తెరమరుగైపోతున్నాయి. ఇక లౌకికతత్వం,సమాఖ్యతత్వం, రాష్ట్రాల హక్కులు,సామాజిక న్యాయం వంటివి ప్రస్తావనకే రావడం లేదు. సోషల్ జస్టిస్‌కు భిన్నంగా ఒకప్పుడు బీజేపీ సిద్ధాంతకర్త గోవిందాచార్య తీసుకొచ్చిన సోషల్ ఇంజనీరింగ్ఇప్పుడు పాలకపార్టీల మంత్రజపమైంది. విచిత్రంగా మంద కృష్ణ మాదిగ వంటివారు వర్ణవ్యవస్థను సమర్థించే సంఘపరివార్ ప్రధాని దళితోద్ధారకుడని భజన చేస్తున్నారు. ఏపీ రాజకీయ రంగం ఎప్పటికంటే ఎక్కువగా కులాల కుంపట్లు చూస్తున్నది.అంతర్వేది నుంచి రామతీర్థం దాకా బీజేపీ ఏపీలో రగిలించాలని చూసిన మత రాజకీయాలు ప్రజలు ఆదరించకపోవడం మాత్రం స్వాగతించదగినది.అదే హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ, బీజేపీ కార్పొరేట్ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత పోటీలో సంఘ పరివార్ మతతత్వ పైత్యం గుమ్మరిస్తుంటే మజ్లిస్ తన తరహా ఆరోపణలు చేస్తున్నది.నిజానికి సికింద్రాబాద్‌లోనూ కిషన్‌రెడ్డిపై అసంతృప్తి పెరిగిందనే మాట వినిపిస్తోంది.



తెలంగాణలో అధికారంలోకి వచ్చేది తామేనని రెండేండ్ల కిందటే హడావుడి చేసి సీట్లు మాత్రం పెంచుకున్న బీజేపీ ఇప్పుడు కూడా తమకు అత్యధిక స్థానాలు వస్తాయని చెప్పు కుంటున్నది. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపయినర్ హోదాలో పర్యటిస్తూ ప్రధానంగా బీఆర్ఎస్‌కి సవాళ్లు విసురసుతూ బీజేపీని కూడా విమర్శిస్తున్నారు. విచిత్రంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరతారని విడ్డూరపు ఆరోపణ వినిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఉండబోదని జోస్యం చెప్పడంలో మాత్రం బీజేపీ, బీఆర్ఎస్ ఒకటిగానే వ్యవహరిస్తున్నాయి. తాను తలుపులు తీస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్, సీపీఐ(ఎం),సీపీఐ ఒక అవగాహనకు వచ్చి అభ్యర్థులను నిలబెట్టాయి. తెలంగాణలో కూడా కాంగ్రెస్ సీపీఐ(ఎం)తో చర్చలు జరిపింది. కలిసి పోరాడేందుకు సుముఖత వ్యక్తమైంది.

నా సర్వే నా ఇష్టం!

అభ్యర్థుల ఎంపిక దశలోనే వైసీపీ ముందే మల్లగుల్లాలు పడి దాదాపు సగం మందిని రకరకాలుగా మార్చింది. ఇక బీజేపీ వెంటబడి మరీ నేరుగా పొత్తుపెట్టుకున్న టీడీపీ,జనసేన సీట్ల పంచాయితీ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. వైనాట్ 175 అని జగన్ ప్రచారం,165 వస్తాయని చంద్రబాబు అతిశయాల మధ్య ఇరుపక్షాలు కూడా వాస్తవంలో 110-120కి అటూ ఇటుగా తెచ్చుకుంటే పదివేలని పాచికలేస్తున్నాయి.తెలంగాణలోనైతే పదిస్థానాలకు పైగా తెచ్చుకుంటేనే రేవంత్ సర్కారు స్థిరపడుతుందనే భావన వుంది.

129 స్థానాలున్న దక్షిణ భారతంలో గతంలో 25 మాత్రమే తెచ్చుకున్న బీజేపీ ఇప్పుడు వాటిని కూడా నిలబెట్టుకునే అవకాశం లేదనేది స్పష్టమవుతున్నది. క్షేత్రస్థాయిలో ప్రచారంలో పాల్గొంటూ ప్రజలను కలుసుకుంటున్న సీనియర్ నాయకులు, పరిశీలకులకు కొన్ని అంచనాలు స్థూలంగా వున్నా వాటిని ఎన్నికల ముందు వెల్లడించడం లేదు. ఎవరి సర్వేలు ఎవరు నమ్మే పరిస్థితి దేశంలో లేదని రాజ్‌దీప్ సర్దేశాయి సూటిగానే చెప్పేశారు. కనుక ప్రజల సమస్యలపై సమగ్రమైన వైఖరితో ప్రచారం చేయడం, ఎన్నికల పోరాటాన్ని ప్రశాంతంగా ముగిసేటట్టు చూడటం ఇప్పుడు కర్తవ్యం. తుదితీర్పు ప్రజలే ఇస్తారు.


అరువు - బరువు

పదను కానీ దాత్రికి
మూలన పడ్డ నాగలి
చేతులు సాలు సాగలేక
మూలుగుతుంటే
ఆకాశ వీధికి చూపులు సారించి
వర్షించని మేఘాన్ని పిలుస్తూ
పొలికేక పెడతాడు

వరుణుడి రాక కోసం
కళ్లల్లో వత్తులు వేసుకొని
పదును చేసే కార్తెలకై
అదును కోసం బతుకు
పొద్దంతా నిరీక్షిస్తాడు
తన స్వేదామృతంతో
మాగాణమ్మ ఎదకు ఆరుతడై
బతుకు విత్తును నాటి

ఎన్నో పచ్చని ఆశలను
తన మనోఫలకంపై
లిఖించుకుంటాడు

ఆరుగాలం శ్రమంతా
నెర్రలీడిన నేల బీటల్లో
బిగుసుకుంటుంటే
ఆ నిస్సహాయ స్థితికి
నిర్జీవమైతాడు
పైరును ప్రేమించిన పాపానికి
అర్థమైన వేదనంతా
మేలిమి రాసులెత్తలేక
కల్తీ విత్తనాల్లో
కన్నీటి చుక్కలై పారుతుంది
నకిలీ పురుగు మందులు
హాలికుని వెన్నును



చీడ తొలస్తున్నట్టు తొలిచి
బతుకు సారాన్ని పీల్చేస్తుంటే

శివుడు గరలాన్ని దాచినట్టు
తన బాధలన్ని
గొంతులోనే అణిచి పెడతాడు

రాత్రింబవళ్లు చేసిన
శ్రమ వృధా అయినాక
ప్రకృతి ప్రకోపానికి
విలవిలలాడుతూ
కరువు రక్కసితో
నిరంతరం యుద్ధం చేస్తూ
ప్రతిచోట భంగపడ్డా
తన ఉనికిని చాటుకుంటూ
తరాల బాటలోనే నడుస్తాడు
చిగురించేమొక్కై అంకురించడానికి
గిట్టుబాటు ధరలు కరువై
రోదిస్తూ

అధిక వడ్డీల అప్పులతో
సతమతమవుతూ
గుప్పెడు మెతుకులు
అరువైన బతుకు పోరులో
గెలవలేక
ఊపిరి దీపాలను
ఆర్పేసుకుంటాడు

మట్టినే దైవంగా కొలిచిన రైతు
మట్టితోనే మమేకమై
మట్టి వాసనలు కప్పుకుంటాడు
ఆ మట్టి పరిమళాన్ని విశ్వంపై
వెదజల్లి ఆవిరైపోతున్న
చెమట బిందువుల్లో
గుభాలిస్తాడు
మన ఆకలి బాధల

ఆకారం దాల్చే ఆ గుండె
ఎన్ని నాగలిపోట్లనైనా
ఎన్నోసార్లు తట్టుకున్నా
కొన్నిసార్లు ఆగిపోతూనే
ఉంటుంది
అరువు బరువైనాక
జీవనవేదనా గమనంలో
రైతు జీవచ్ఛవంలా వుండిపోతాడు
అన్నదాత బతుకు మారితేనే కదా
వ్యవసాయ క్షేత్రం సుభిక్షం
రైతు బతుకు గట్టెక్కితేనే
అభివృద్ధి గట్టెక్కేది అది
దేశమైనా సమాజమైన...

- సునీత నెల్లుట్ల
7989460657

తెలుగు వీర ఆపవా




జంధ్యాల రఘుబాబు
9849753298

ఏం చేయాలనుకుంటున్నావు అని మిత్రుడి కొడుకుని అడుగుతాడు ఒక ప్రకాష్ రాజు. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ కాకుండా బి.ఎ. బి.కాం చేస్తానంటాడు ఆ మిత్రుడి కొడుకైన కథానాయకుడు వెంకీ. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అంటున్నప్పుడు అవతలవైపు ఉన్న పాత్ర వేసే నటుడు అదోలా చూస్తాడు కథా నాయకుడిని. నీకంత సీనుందా అన్నట్టు. అందుకే డైలాగు మారుస్తాడు. నిజానికి ఏదైనా చేయగల సీను అందరికీ ఉంటుంది. కాని చేయాలన్న పట్టుదలే ఉండదు. ఆ పట్టుదల మస్తుగా ఉన్నవాళ్ళ గురించి తెలుసుకుందాం. గొప్పకార్యాలు సాధించాలంటే గొప్పగా పనిచేయాలి మరి.

తెలుగు తేజాలు అన్ని చోట్లా విజృంభిస్తున్నారు. ఒక పక్క ఐ.ఎ.ఎస్సులు, ఐ.పి.ఎస్సులు, ఫారెస్టు సర్వీసుల్లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారు. ఐ.ఐ.టి.లు ఇతర ఇంజనీరింగు కోర్సులు, వైద్య విద్యకు సంబంధించి ఒకటి, ఒకటి, రెండు, రెండు అలా ఎన్నో రెండులు, మూడులూ, నాలుగులు అంతే ఒక్కోటి పది సార్లు టీవీల్లో చెబుతున్నారు, పేపర్లలో ప్రకటిస్తున్నారు. ఇలా ర్యాంకుల మీద ర్యాంకులు తెలుగు తేజాలు తెస్తున్నారు. ఇన్ని మంచి ర్యాంకులు వస్తున్నాయి వీళ్లకు పోటీదారులు లేరా అనుకుంటే పొరబాటే. వాళ్ల మధ్య యమ పోటీ ఉంటుంది. ఏమేమి చదివావు అనడిగితే మాత్రం అబ్బే ఫలానావి చదవనేలేదన్నలు అని చెప్పొచ్చు. నిజం చెప్పకపోవచ్చు. అయితే ఎవరి చదువు వాళ్లు చూసుకుంటారు కాని ఇతరులను చదవకుండా చేయడం, ఇతరులను రెచ్చిపోయేలా మాట్లాడడం చేయరు వాళ్లు. అలాంటి వాటికోసం సమయాన్ని వృధా చేయనే చేయరు. అది నిజమైన పోటీ అంటే. పరుగు పందెంలోనో, అలాంటి ఇంకో పోటీలోనో ఎవరి సామర్థ్యం వాళ్లు చూపిస్తుంటారు. పక్కవారిని చూస్తుంటారు కాని వారికి ఆటంకం కలిగించరు. ఒకరిని చూసి ఒకరు ఇంకా ఎక్కువగా చదివి తమని తాము నిరూపించుకుంటారంతే.

ఇక రాజకీయ పోటీదారుల గురించి చూద్దాం. ఎవరైనా సరే ఒకరిని తిట్టాలన్నా, ఓ మాట అనాలన్నా పెద్దగా చదువు అవసరమే లేదు. కాస్త నిర్మొహ మాటం కావాలంతే. ఇతరులు ఏమనుకుంటున్నారన్న ధ్యాసను కాస్త, కాదు కాదు పూర్తిగా పక్కన పెట్టాలంతే. అప్పుడు నోరు, బుద్ధి అన్నీ సమాజాన్ని, మనుషులను మరచిపోయి తమ అరివీర భయంకరమైన ప్రతాపాన్ని చూపిస్తాయి, ఇప్పుడు ఎండ చూపిస్తున్నట్టు. అసలు ఇన్ని సందర్భాలు, ఇన్ని పదాలు, ఇన్ని ఆలోచనలు, ఇన్ని ప్రయోగాలు ఒక్క తెలుగు రాజకీయ వీరులకే సాధ్యమా లేక అన్ని భాషలవారూ ఇలాగే ఉన్నారా అన్న అనుమానమూ వస్తుంది. అలా కనుక్కున్నప్పుడు తేలిందేమిటంటే కేరళ, పంజాబు, కర్నాటక, మహారాష్ట్ర ఆ జాబితా కిందికి వస్తాయి. ఇదంతా కూడా గూగుల్ తల్లి అందించిన సమాచారం. మరి ఇవే తెలుగు తేజాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎలా ప్రవర్తిస్తున్నారు అని ఒక్కసారి చూస్తే విసుగొస్తుంది. ఓ దేశమంతా ఇలానే ఉంది, విలువలు పడిపోతున్నాయని సర్దుకుంటే మనమేమీ చేయలేము. వాళ్లకి ఎవరు చెప్పాలి మరి మంచి విషయాలు. అధికారం మినహా ఇతర విలువల గురించిన ధ్యాసే ఉండదు. ప్రపంచం వేడెక్కిపోతోంది, మన దేశం, మన రాష్ట్రాలు కూడా. మొదట మనల్ని మనం సరిదిద్దుకుందాం అనుకొని చెట్లను పెంచడం, నీటిని జాగ్రత్తగా భూమిలోకి పంపడం ఇలా ఇంకెన్నో చర్చల గురించి ఒక్క పార్టీ వారైనా తమ మ్యానిఫెస్టోల్లో పెట్టారా?

పైన చెప్పుకున్నట్టు ఎవరి చదువులు వాళ్లు చదివినట్టు ఇతరులను తిట్టకుండా లేదా తగుమాత్రం తిట్టి ప్రజల కోణంలో ఎవరైనా మాట్లాడుతున్నారా? అసలు తిట్లకి విమర్శకి తేడా తెలుసుకోవాలి వీళ్లు. ప్రజల పార్టీలు మినహా ఇతరులు నిజంగా ప్రజలకేమి కావాలి అని ఆలోచించే క్రమంలో ఉన్నారా అంటే లేదనే చెప్పాలి. ఎంతసేపూ సభల్లో, సమావేశాల్లో ఇతరులను మొదట తిట్టి ఆ తరువాత సమయం మిగిలితే తామేమి చేస్తామో చెబుతున్నారు కాని అసలు ప్రజలకు తామేమి చేస్తాము, నిజంగా వారి జీవితాల్లో ఎలా



వెలుగులు నింపాలి అన్న ఆలోచన రాదు. తమ, తమ కుటుంబ, తమ పార్టీల్లో వెలుగులు నింపడమే ప్రధానం అని తెలిసిపోతూనే ఉంటుంది. ఇంతకు ముందు పాలించినోళ్లు సరిగా ఉద్యోగాలివ్వలేదు, మేము ఉద్యోగావకాశాలను బాగా కల్పిస్తామని చెబుతారు. ఉద్యోగం ఇవ్వడానికి, ఉద్యోగావకాశం కల్పించడానికి తేడా దండిగానే ఉంది. మనం జాగ్రత్తగా వింటుండాలి వీళ్ల మాటలు. మొదట వాళ్లు చేయలేదని చెప్పి మరీ తామేం చేస్తామో చెబుతారు. పైకలా చెప్పినా మొదటిదే ముఖ్యం ఓట్లు అటుపక్క పోకుండా చూసుకోవడానికి.

సురుకు

ప్రజల తరపున మాట్లాడేవారిని ట్రోలింగ్ చేస్తున్నారు. సభ్య సమాజంలోనివారు చదవలేని, దిగజారిన భాషలో సందేశాలు పెడుతూ తమ నైజం చూపుతున్నారు. క్రికెట్ మైదానంలో కొన్ని దేశాల క్రీడాకారులు ప్రత్యర్థులను నానా మాటలూ అంటుంటారు. దాన్ని స్లెడ్జింగ్ అంటారు. ఇప్పుడు అన్ని టీముల వాళ్లు ఒక్కో జట్టుగా ఏర్పడి ఐ.పి.ఎల్ ఆడుతున్నారు. తమ తమ జట్లలో కొట్టుకున్నంత పని చేసినోళ్లు కూడా ఇక్కడ ఐకమత్యంగా ఆడాలి. ఇక్కడ రాజకీయాల్లోనూ అలాగే ఉంది అన్ని పార్టీలు చుట్టేసుకొచ్చినోళ్లు ఇప్పుడు తమకవసరమైన పార్టీలో చేరి దోస్త్ మేరా దోస్త్ అని కలిసిపోయి పనిచేస్తున్నారు. ఈ పార్టీకే ఓట్లేయమని మరీ అడుగుతున్నారు. మీరు తిట్టుకునే తిట్లు ఆపితేనే ఓట్లేస్తామని ప్రజలు బెదిరిస్తేనన్నా బాగుండు కొద్దిగా మారతారు. అసలు ప్రతి ఓటరు పేరు లేకుండా తమ తమ అభిప్రాయాలను ఒక చీటీ రాసి దాన్ని ఒక బాక్సులో వేస్తే ఎలా ఉంటుంది? వాటిని కనీసం వచ్చే ఎన్నికల్లో అమలు పరిచేలా చేస్తే ఎలా ఉంటుంది?

తెలుగువాళ్ల మాత్రమే కాదు మొత్త దేశమే ఇలా ఉందని అన్ని రాష్ట్రాల్లో, అన్ని భాషల్లో ఇది సహజమని మన తెలుసువాళ్లనే అనడం బాగాలేదని ఎవరైనా అనొచ్చు. వాళ్లకు చెప్పేదొకటే. మంచి ఎవరి దగ్గరైనా సరే నేర్చుకోవాలి. మొదట చెప్పుకున్న తెలుగు తేజాల నుండి కాస్త గ్రహించమని, పాటించమని మనవి. తెలుగువీరులు ఇకనైనా తిట్ల దండకాలు ఆపి ప్రజలకు పనికొచ్చే మాటలు మాట్లాడతారని కోరుకుందాం.

క్రికెట్ మైదానంలో కొన్ని దేశాల క్రీడాకారులు ప్రత్యర్థులను నానా మాటలూ అంటుంటారు. దాన్ని స్లెడ్జింగ్ అంటారు. ఇప్పుడు అన్ని టీముల వాళ్లు ఒక్కో జట్టుగా ఏర్పడి ఐ.పి.ఎల్ ఆడుతున్నారు. తమ తమ జట్లలో కొట్టుకున్నంత పని చేసినోళ్లు కూడా ఇక్కడ ఐకమత్యంగా ఆడాలి. ఇక్కడ రాజకీయాల్లోనూ అలాగే ఉంది అన్ని పార్టీలు చుట్టేసుకొచ్చి నోళ్లు ఇప్పుడు తమకవసరమైన పార్టీలో చేరి దోస్త్ మేరా దోస్త్ అని కలిసిపోయి పనిచేస్తున్నారు. ఈ పార్టీకే ఓట్లేయమని మరీ అడుగుతున్నారు. మీరు తిట్టుకునే తిట్లు ఆపితేనే ఓట్లేస్తామని ప్రజలు బెదిరిస్తేనన్నా బాగుండు కొద్దిగా మారతారు. అసలు ప్రతి ఓటరు పేరు లేకుండా తమ తమ అభిప్రాయాలను ఒక చీటీ రాసి దాన్ని ఒక బాక్సులో వేస్తే ఎలా ఉంటుంది? వాటిని కనీసం వచ్చే ఎన్నికల్లో అమలు పరిచేలా చేస్తే ఎలా ఉంటుంది?

"మోడి"యా

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతగా ఉండాలని అంటున్నారు. నకిలీ, తప్పుదారి పట్టించే వార్తలు, ద్వేషపూరిత ప్రసంగాలు, ఒక నిర్దిష్ట కథనాన్ని ముందుకు నెట్టడానికి వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించటం వంటివి బీజేపీ శ్రేణులు చేస్తున్నా.. మీడియా మాత్రం దానిని పట్టించుకోవటం లేదని సామాజికవేత్తలు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."నకిలీ వార్తలపై భారత యుద్ధం: తప్పుడు సమాచారం భారతదేశానికి మొదటి ముప్పుగా ఎలా మారింది" అనే శీర్షికతో ఉన్న డాక్యుమెంటరీ.. "భారత్‌లో నకిలీ వార్తలు పరిశ్రమగా ఎందుకు రూపాంతరం చెందాయి?" అని ప్రశ్నించింది. ఈ డాక్యుమెంటరీలో ఫేక్ న్యూస్ ద్వారా పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవటానికి ప్రయత్నిస్తున్న ఫ్యాక్ట్ చెకర్లు కూడా ఉన్నారు.ప్రధాన స్రవంతి మీడియా వార్తలను నివేదిస్తున్నది కానీ ప్రశ్నించటం లేదని మేధావులు అంటున్నారు. ఉదాహరణకు.. "అబ్కీ బార్ 400 పార్" అనే నినాదాన్ని బీజేపీ వినిపిస్తున్నది. "ఆ పార్టీకి అదనపు సీట్లు ఎక్కడి నుంచి వస్తాయని మీడియా ఎందుకు అడగటం లేదు? బీజేపీకి 150 సీట్లు మాత్రమే వస్తాయని చెబుతున్న రాహుల్ గాంధీని ఎందుకు ప్రశ్నించదు" అని విశ్లేషకులు అంటున్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం అంతా తన ఆలోచనేనని, విజయవంతమైందని మోడీ చెప్పారు. ఇది ఎన్నికల నిధులను సమకూర్చటంలో పారదర్శకతను తీసుకువచ్చిందనీ, దురదృష్టవశాత్తూ ఇప్పుడు మనం నల్లధనం పాత రోజులకు తిరిగి వస్తామని ఆయన అన్నారు. అయితే, ఈ సందర్భంలో 'సుప్రీంకోర్టు' అనే పదం జర్నలిస్టు నుంచి కానీ, మోడీ నుంచి కానీ రాకపోవటం గమనార్హం. ఎలక్టోరల్ బాండ్ల మొత్తం పథకాన్ని "రాజ్యాంగ విరుద్ధం" అని సుప్రీంకోర్టు ప్రకటించిన విషయం విదితమే. బాండ్లను ఎవరు కొనుగోలు చేశారు? ఏ రాజకీయ పార్టీ వాటిని ఎన్‌క్యాష్ చేసిందనే మొత్తం డేటాను బహిర్గతం చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)ని సైతం సుప్రీం ఆదేశించింది.ఇంటర్వ్యూ మొత్తం మోడీకి అనుకూలంగా జరిగింది. ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన 16 కంపెనీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు చేసిందనీ, వాటి విరాళాల్లో 67 శాతం ప్రతిపక్ష పార్టీలకు వెళ్లాయని ఆయన చెప్పారు. "ఇవి ఏయే కంపెనీలు? అనేక కంపెనీలపై దాడులు జరిపిన తర్వాత బీజేపీకి విరాళాలు అందిన వాటి సంగతేంటి?" వంటి ప్రశ్నలను సదరు ఏఎన్ఐ జర్నలిస్టు ఎందుకు అడగలేదని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి కఠినమైన, కష్టతరమైన ప్రశ్నలు లేనందున మోడీ తాను చెప్పాలనుకున్నది అంతరాయం లేకుండా చెప్పారని అంటున్నారు.

కీలకాంశాలు లేవనెత్తని 'న్యూస్‌వీక్'

అంతర్జాతీయంగా పేరున్న 'న్యూస్‌వీక్' జర్నల్ కూడా ప్రధానితో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఇదే విధానాన్నిన అవలంబించిందని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ప్రశ్నలు లేని ఒక ఇంటర్వ్యూగా ఇది సాగిందని చెప్తున్నారు. పైగా ఇది మోడీ ఫేస్‌తో, "అన్‌స్టాపబుల్" అంటూ ఇది కవర్ స్టోరీగా మారిందని తెలిపారు. అయితే, ఈ ఇంటర్వ్యూలలో భారత్‌లో మతపరంగా వివక్షను ఎదుర్కొంటున్న మైనారిటీల గురించి, ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛపై ప్రశ్నలు ఎందుకు రాలేదని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

'ముస్లిం మైనారిటీ'లకు బదులు పార్శీల గురించి సమాధానం

లండన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న ఫైనాన్షియల్ టైమ్స్.. సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు ముందు మోడీని ఇంటర్వ్యూ చేసింది. ఈ ఇంటర్వ్యూకు సంబంధించి ఒక ప్రశ్న-జవాబు ఆకృతిలో కాకుండా.. నివేదికగా పొందుపర్చింది సదరు సంస్థ. ఇంటర్వ్యూలో భాగంగా ఫైనాన్షియల్ టైమ్స్ భారత్‌లోని ముస్లిం మైనారిటీల భవిష్యత్తు గురించి అడిగింది. భారత్‌లో నివసిస్తున్న మతపరమైన సూక్ష్మ-మైనారిటీ అని ఆయన అభివర్ణించే భారతదేశ పార్శీల ఆర్థిక విజయాన్ని మోడీ ఈ సందర్భంగా సూచించారు. "ప్రపంచంలో మరెక్కడా హింసను ఎదుర్కొంటున్నప్పటికీ, వారు భారత్‌లో సురక్షితంగా ఉన్నారు. సంతోషంగా అభివృద్ధి చెందుతున్నారు" అని మోడీ చెప్పారు. దేశంలోని ముస్లింల గురించి మాత్రం ఆయన ప్రత్యక్షంగా ప్రస్తావించకపోవటం గమనార్హం. దీని ప్రకారం భారతీయ సమాజానికి ఏ మతపరమైన మైనారిటీ పట్ల వివక్ష భావం లేదని చెప్పటం ఆయన ఉద్దేశంగా కనిపిస్తున్నదని విశ్లేషకులు చెప్పారు. ఏఎన్ఐ వంటి ఈ రకమైన జర్నలిజం.. ఒక రాజకీయ నాయకుడు చాలా తేలికగా తప్పించుకోవడానికి అనుమతిస్తుందని మేధావులు, విశ్లేషకులు, సామాజికవేత్తలు అంటున్నారు.

ఎన్‌డీఏకు ఎదురుగాలి



(మొదటిపేజీ తరువాయి)

బ్లాక్‌లో ప్రధాన భాగస్వామ్య పార్టీల్లో ఒకటైన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పేర్కొన్నారు. బీఎస్పీ ఎంపీ, ప్రస్తుతం అమ్రోహాలోని దోలక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానిష్ అలీకి మద్దతుగా ఆయన శుక్రవారం ఓ ర్యాలీనుద్దేశించి మాట్లాడారు. మోడీ పదేండ్ల పాలనపై యువత, రైతుల, సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఇదిలా వుండగా. తొలివిడత పోలింగ్ తీరు తెన్నులపై ఎన్నికల పరిశీలకుల విశ్లేషణలు కూడా దీనినే బలపరుస్తున్నాయి. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు శుక్రవారం జరిగిన తొలి విడత పోలింగ్‌లో బీజేపీకి గతం కన్నా తగ్గవచ్చని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఈ నూట రెండు స్థానాల్లో బీజేపీ 62 సీట్లు గెలుచుకుంది. గతసారి పుల్వామాలో ఉగ్రవాద దాడిని ఉపయోగించుకుని దేశవ్యాపితంగా భావోద్వేగాలను రెచ్చగొట్టింది. అంతకుముందు అంటే 2014 ఎన్నికల్లో ముజఫర్ నగర్ మత అల్లర్లపై బీజేపీ పెద్దయెత్తున తప్పుడు కథనాలను ప్రచారంలో పెట్టింది. హిందూ యువతులను ముస్లింలు ఎత్తుకుపోతున్నారంటూ మత విద్వేషాలను రెచ్చగొట్టింది. ఈసారి అయోధ్యలో రామ మందిరాన్ని ముందుకు తెచ్చి లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నించినా, అది అంతగా క్లిక్ కాలేదు. పైగా బీజేపీకి ఇంతవరకు మద్దతుగా ఉన్న జాట్ రైతులు దాని నుంచి దూరమవుతున్నారు. పంటలకు కనీసమద్దతు ధర (ఎంఎస్పీ) ఇస్తానని చెప్పి మోసగించడం, ఎంఎస్పీ కోసం ఉద్యమించిన పంజాబ్, హర్యానా రైతులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించడం వంటి చర్యలతో బీజేపీ అభాసుపాలైంది. బీజేపీ అవినీతికి పరాకాష్టగా నిలిచిన ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వంటి చర్యలతో మోడీ గ్రాఫ్ మరింత పడిపోయిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతసారి రాజస్థాన్‌లోని మొత్తం 25 పార్లమెంటు స్థానాలను బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి అక్కడ ఒక అంకెకు మాత్రమే పరిమితమవుతుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఒక్క ఓటరు కోసం..
అడవిలో 18 కి.మీ. ప్రయాణం

కేరళ : కేరళలోని ఇడుక్కి జిల్లాలో ఒక్క ఓటరు కోసం పోలింగు సిబ్బంది 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలో ప్రయాణించి ఎడమలక్కుడి అనే కుగ్రామానికి చేరుకున్నారు. ముగ్గురు మహిళలు సహా 9 మంది సిబ్బంది వీలైనంత దూరం జీపులో వెళ్లారు. కాలినడకన సెలయేరు, కొండ దారులు దాటుతూ ఆ గ్రామంలో నివసించే శివలింగం (92) అనే ఓటరును కలుసుకున్నారు. వయసు మీదపడి మంచానికి పరిమితమైన శివలింగానికి ఓటు వేయాలనే సంకల్పం బలంగా ఉండటంతో ఇంటి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. పోలింగు సామగ్రితో బుధవారం ఉదయం ఆరింటికి బయలుదేరిన సిబ్బంది మధ్యాహ్నానికి గ్రామానికి చేరుకున్నారు. శివలింగం ఇంట్లో మంచం పక్కనే పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. తన మనవడి సాయంతో ఓటు వేసిన శివలింగం పోలింగ్ సిబ్బందికి కన్నీటితో వీడ్కోలు పలికారు.

పోలింగ్ డ్యూటీకి వెళ్తూ...

- పోలీసులు ఉన్న బస్సు బోల్తా.. 21 మందికి గాయాలు


భోపాల్: పోలింగ్ డ్యూటీలో పాల్గొన్న పోలీసులు ప్రయాణించిన బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 21 మంది గాయపడ్డారు. వీరిలో 8 మంది పోలీస్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు భోపాల్-బేతుల్ హైవేలోని బరేతా ఘాట్ సమీపంలో లారీని తప్పించే క్రమంలో ఆ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులోని 40 మంది పోలీస్ సిబ్బందిలో 21 మంది గాయపడ్డారు. తీవ్ర గాయాలైన ఎనిమిది మంది బెతుల్‌లోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. స్వల్ప గాయాలైన వారికి షాపూర్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

శ్రీలంక తెగ, భారత జాతి జనాభాకు

జన్యు సంబంధం

సీఎస్ఐఆర్-సీసీఎంబీ అధ్యయనం





హైదరాబాద్: సీఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ) కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయం వెల్లడైంది. ఇది శ్రీలంకలోని ఆదిమ ప్రజలు, స్థానిక సమూహం అయిన వెద్దాలు.. భారత్‌లోని జాతి జనాభా మధ్య పురాతన జన్యు సంబంధాలను కనుగొన్నది. హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-సీసీఎంబీలో పరిశోధకులు డాక్టర్ కె తంగరాజ్ మాట్లాడుతూ.. "శ్రీలంకలో అతి తక్కువ అధ్యయనం చేయబడిన స్థానిక జనాభా వెద్దాలు. వారి ప్రత్యేక భాషా, సాంస్కృతిక లక్షణాల కారణంగా శాస్త్రవేత్తలు, చరిత్రకారులు చాలా కాలంగా ఆసక్తిని కలిగి ఉన్నారు" అని తెలిపారు. అధ్యయనంలో భాగమైన 10 మంది పరిశోధకులలో తంగరాజ్ ఒకరు.

దగ్గరి భాషా సారూప్యతలు లేనప్పటికీ, దేశీయ జనాభా భారతదేశంలోని జాతి జనాభాతో గణనీయమైన జన్యుపరమైన సంబంధాన్ని పంచుకున్నదని పరిశోధన సూచిస్తున్నది. "మా ఆటోసోమల్ విశ్లేషణలు వివిధ భాషలు మాట్లాడే వెద్దా, భారతీయ జాతుల మధ్య సన్నిహిత జన్యు సంబంధాన్ని సూచిస్తున్నాయి. ఇది భాషా వైవిధ్యాలకు పూర్వం ఉన్న లోతైన పాతుకుపోయిన చరిత్ర వైపు చూపుతున్నది" అని వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్‌యూ) మాలిక్యులర్ ఆంత్రోపాలజిస్ట్ ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ చౌబే అన్నారు. కొలంబో యూనివర్శిటీకి చెందిన ప్రధాన రచయిత డాక్టర్ రువాండి రాణాసింగ్ మాట్లాడుతూ.. "వెద్దా జనాభా జన్యు ప్రవాహానికి ఇటీవల అడ్డంకి ఎదురైందని అధ్యయనం ప్రతిపాదించింది. దీని ఫలితంగా పొరుగున ఉన్న సింహళీయులు, శ్రీలంక తమిళ జనాభా నుంచి పరిమిత జన్యు ప్రవాహంతో ప్రత్యేకమైన జన్యు అలంకరణ ఏర్పడింది" అని తెలిపారు.ఈ పరిశోధన శ్రీలంక, విస్తృత దక్షిణాసియా ప్రాంత జనాభా చరిత్రపై కొత్త దృక్కోణాలను అందిస్తుందని నిపుణులు చెప్తున్నారు. వెద్దా.. వారి చుట్టూ భారీ సాంస్కృతిక, భాషాపరమైన మార్పులు ఉన్నప్పటికీ వారి జన్యు గుర్తింపును ఎలా సంరక్షించుకున్నారో అధ్యయనం వెల్లడిస్తున్నది. సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ నందికూరి మాట్లాడుతూ.. దక్షిణాసియాలోని జన్యు వైవిధ్యాన్ని బాగా అర్థం చేసుకోవటానికి, వెద్దా ప్రజల ప్రత్యేకమైన సాంస్కృతిక, జన్యు వారసత్వంపై లోతైన ప్రశంసలను పెంపొందించడానికి అంతర్దృష్టులు సహాయపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టులంటేనే పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ చౌరస్తాలో శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షతన 'బీజేపీని ఓడిద్దాం-ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడుదాం' నినాదంతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ రాఘవులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మీద ప్రేమ కంటే బీజేపీని ఓడించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. గడిచిన పదేండ్లలో కనీవిని ఎరుగని రీతిలో ధరలు పెరిగాయి కానీ వేతనాలు పెరగలేదన్నారు.

బీఆర్ఎస్ గడిచిన పదేండ్లలో కనీస వేతనం చట్టం మార్చలేదని రాఘవులు విమర్శించారు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే మూడు నల్ల చట్టాలు మళ్లీ వస్తాయని, కార్మికుల హక్కులను కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. ట్రేడ్ యూనియన్ నాయకులందరినీ జైలుకు పంపిస్తారని, ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక ఉద్యమాలు మరింత అవసరం అని చెప్పారు.

ఫుడ్ కార్పొరేషన్‌ను రద్దు చేస్తే రేషన్ బియ్యం కూడా అందవన్నారు. మైనార్టీల హక్కులను బీజేపీ కాలరాస్తోందన్నారు. బీజేపీ భయంతో బీఆర్ఎస్ కమ్యూనిస్టులను దూరం చేసుకున్నదన్నారు. 'అయితే జేబులోకి.. లేదంటే జైలుకు' అని కేటీఆర్ మాట్లాడుతున్నారన్నారు.

కమ్యూనిస్టులు అంటేనే పోరాటం అని చెప్పారు. 'న్యూస్ క్లిక్' వెబ్ ఛానెల్‌లో రైతుల ఉద్యమం గురించి ప్రచురించినందుకు యజమానిని జైల్లో పెట్టారని, మీడియాను ప్రశ్నించకుండా మోడీ భయపెడుతున్నారని అన్నారు.

మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్‌కు సినిమా చూపిస్తారని.. రేవంత్‌రెడ్డి ఎక్కడ ఉంటారో ఆలోచించుకోవాలన్నారు. కేరళ సీఎం విజయన్‌పై కేసులు పెట్టి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని.. ఆయన కూతురిపై కూడా కేసులు పెట్టారన్నారు. ఇలాంటి సందర్భంలో మనల్ని వదిలి పెడతాడనుకోవడం లేదన్నారు. కేరళ సీఎంను ఎందుకు అరెస్టు చేయడం లేదని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని.. కేసులు పెట్టి జైల్లో వేయాల్సి వస్తే ముందుగా రేవంత్ రెడ్డి, సోనియా, రాహుల్ గాంధీని అరెస్టు చేయాలన్నారు. బీజేపీపై రేవంత్ రెడ్డికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. జైలుకి వెళ్లాల్సిన లిస్టులో రేవంత్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని అన్నారు. భువనగిరిలో తమకు కాంగ్రెస్ మద్దతు ఇస్తే మిగతా 16 చోట్ల ఆ పార్టీకి మద్దతు ఇస్తామని తెలిపారు. జగన్, చంద్రబాబు, రేవంత్ రెడ్డి మోడీకి భయపడుతున్నారన్నారు.

సీపీఐ(ఎం) మినహా దాదాపు మిగతా పార్టీల నాయకులు చొక్కాలు మార్చినట్టుగా పార్టీలను మార్చుతున్నా రన్నారు. ఎలక్టోరల్ బాండ్లతో రూ.16 వేల కోట్లు రాగా.. ఇందులో బీజేపీకి రూ.8 వేల కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1700 కోట్లు, బీఆర్ఎస్‌కు రూ.1400 కోట్లు వచ్చినట్టు తెలిపారు. సీపీఐ(ఎం) ఒక్కటే అవినీతికి దూరంగా ఉందన్నారు.

రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తోందన్నారు. జీఎస్టీ పన్ను మొత్తం ఢిల్లీకి వెళ్తే అందులో 30శాతం కూడా రాష్ట్రాలకు తిరిగి రావడం లేదని చెప్పారు. కేరళ పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎప్పుడైనా ధర్నా చేసిందా అని ప్రశ్నించారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నికతో నష్టం అన్నారు. ఎన్నికల తర్వాత మళ్లీ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. దేశానికి బీజేపీ ప్రమాదకరంగా మారిందన్నారు. కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు మాట్లాడుతూ.. ఇండ్లు కట్టిస్తామని కేంద్రం పేదలను మోసం చేసిందన్నారు. అవినీతిపరులను బీజేపీలో చేర్చుకుని.. కాపాడుతోందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం, కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, చింతల యాదయ్య, వినోద, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, జి.శ్రీనివాసులు, ఎన్ శ్రీనివాసులు, రాజశేఖర్, లక్ష్మణ్, సబిత, సృజన, ఎర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి లక్ష్యం కోసమే ఎన్నికల్లో పరస్పర సహకారం

- ఇండియా కూటమిని గెలిపించాలి
- దేశ రక్షణ కోసం బీజేపీని ఓడించాలి: భట్టి విక్రమార్క , కూనంనేని పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అత్యంత ప్రమాదకరమైన బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలనే ఉమ్మడి లక్ష్యం కోసమే పరస్పరం సహకరించుకుంటున్నామని కాంగ్రెస్, సీపీఐ వెల్లడించాయి. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతు ఇవ్వాలంటూ సీపీఐని కోరినట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. అందుకు ఆ పార్టీ సానుకూలంగా స్పందించిందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు తెలిపారు. ఇదే అంశంపై చర్చించేందుకు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విచ్చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి, అజీజ్ పాషా, పి.శ్రీనివాసరావు, పశ్యపద్మ, బాల మల్లేష్, ఈటీ నరసింహ, వీఎస్ బోస్ తదితరుల బృందం ఆయనకు స్వాగతం పలికారు. తాజా రాజకీయ పరిణామాలు, పార్టీల పరస్పర సహకారంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మతోన్మాద బీజేపీని రాష్ట్రంలో అడుగు పెట్టకుండా చేసేందుకు నిటారుగా నిలబడి మనమంతా కలిసి పని చేయాలని కాంగ్రెస్, సీపీఐ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు.

మతోన్మాద బీజేపీకి అడ్డుకట్ట వేస్తాం : భట్టి

లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి అడ్డుకట్ట వేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. ఆ పార్టీ నియంతృత్వ పోకడలతో భారత రాజ్యాంగానికి పెనుప్రమాదం పొంచి ఉందన్నారు. దేశంలోని సహజ వనరులను క్రోనిక్యాపిటలిస్టులకు బీజేపీ కట్టబెడుతోందన్నారు. లౌకిక పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందని తెలిపారు. దేశ రక్షణ కోసం బీజేపీని నిలువరిస్తామన్నారు. ఈ కార్యసాధనలో సీపీఐ సహకారం కోరినట్టు తెలిపారు. పేదల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ కూడా సానుకూల నిర్ణయం తీసుకోవడం అభినందించదగ్గ పరిణామమన్నారు. సీపీఐతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం తనను ఇక్కడికి పంపిందని వివరించారు. అన్ని నియోజకవర్గాలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇస్తామని సీపీఐ హామీ ఇచ్చిందని తెలిపారు.

ఏక వ్యక్తీకరణ, నియంతృత్వమే : కూనం

పార్లమెంటు ఎన్నికల్లో మోడీ గ్యారంటీ అంటూ బీజేపీ విస్తృతంగా ప్రచారం చేస్తున్నదనీ, మోడీ గ్యారంటీ అంటే ఏక వ్యక్తీకరణ, నియంతృత్వమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తమ పార్టీ ఒకట్రెండు ఎంపీ సీట్లల్లో పోటీ చేయాలని నిర్ణయించినా, అనివార్య పరిస్థితుల్లోనే ఆ ఆలోచనను విరమించుకున్నట్టు స్పష్టం చేశారు. దేశంలో బీజేపీ అతిపెద్ద అవినీతికర పార్టీ అని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ. 13వేల కోట్లు వస్తే...అందులో రూ.8వేల కోట్లు బీజేపీ ఖాతాల్లోకే వెళ్లాయని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కు మాత్రం ఖర్చులకు కూడా పైసలు లేకుండా చేసిందన్నారు. సీపీఐకి పెనాల్టీ వేసిందని చెప్పారు. మోడీ నయా హిట్లర్, తలపిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం త్యాగాల పునాదులపై ఏర్పడిందనీ, ఈ గడ్డపై బీజేపీకి స్థానం ఉండబోదని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనావస్థకు చేరుకుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓడిపోబోతున్నాయని తెలిపారు. కమ్యూనిస్టులు ఎప్పటికీ కలిసే ఉంటారనీ, ఎన్నికల్లో వారి బలం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) పొత్తు కుదరలేదన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజక వర్గంలో బీజేపీ ప్రమాదం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్‌ను మట్టికరిపించాలి

- ప్రజల్లో మార్పు వచ్చింది
- అన్ని వర్గాలనూ మోసం చేసినందుకు గుణపాఠం నేర్పాలి :

బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ, వద్దిరాజు, మధు



నవతెలంగాణ-జూలూరుపాడు

అలవికాని వాగ్దానాలతో అధికారంలోకొచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏన్కూరులో గల కమ్మ కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు, ఏన్కూరు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రజల ఆలోచనలో మార్పు వచ్చిందని, వారితో మమేకమై బూత్ స్థాయిలో కష్టపడి పని చేస్తే మనదే విజయమన్నారు. ఏదో చేస్తారనే ఆశతోనే గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, కష్టాలపాలయ్యారని చెప్పారు. అంబేద్కర్ జయంతి రోజు ఆయన విగ్రహానికి కనీసం పూల దండ కూడా వేయకుండా అవమానించిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తేనే కనువిప్పు కలుగుతుందని తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, తనను గెలిపిస్తే ఐదేండ్లు అండగా ఉంటానని చెప్పారు. ఎంపీగా జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశానని, రూ.8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు.

బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రయోజనాలు, హక్కుల రక్షణకు నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని, మరో 4 స్థానాల్లో గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. 420 హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా కష్టపడి నామ విజయానికి కృషి చేయాలన్నారు.నామ 2 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు.బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి, కరువుకు కారణమైన కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. ఈ సమావేశంలో జూలూరుపాడు జెడ్పీటీసీ భూక్యా కళావతి, నాయకులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, యదళ్లపల్లి వీరభద్రం, చావా వెంకట రామారావు, ఏన్కూరు జెడ్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు వాసిరెడ్డి మోహనరావు, బాణోత్ సరోజిని పాల్గొన్నారు.

ఓటేసే అవకాశాన్ని వదులుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత పౌరులమని, రాజ్యాంగం పౌరులైన మనకు అనేక హక్కులు కల్పించిందని అన్నారు. అయితే, ప్రతి ఒక్కరూ తనకు అప్పగించిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ఒకటి ఓటు వేయడమన్నారు. గొప్ప మాతృభూమి పౌరులుగా బాధ్యతాయుతంగా ఓటు వేసే అవకాశాన్ని వదులుకోవద్దని అందరినీ అభ్యర్థిస్తున్నానన్నారు. ప్రతి ఐదేండ్లకు ఐదు నిమిషాలు కేటాయించి, గర్వంగా ఓటు వేయాలని సీజేఐ పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులకు పాత్ర ఉందని, అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం.. ప్రజలచే.. ప్రజల కొరకు' అని రాసుందన్నారు. ఈ సందర్భంగా సీజేఐ ఆయన తొలిసారిగా ఓటరుగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా అనిపించిందన్నారు. న్యాయవాదిగా పని చేస్తున్న సమయంలో ఓటు వేయడంలో విఫలం కాలేదన్నారు.

క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో గణనీయమైన మార్పులకు దేశం సిద్ధం

క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో గణనీయమైన మార్పులకు దేశం సిద్ధంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. 'క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్‌లో భారతదేశ ప్రగతిశీల మార్గం' అనే అంశంపై కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సీజేఐ ప్రారంభోపన్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యాధారాల చట్టం (బీఎస్ఎ)పై అవగాహన కల్పించేందుకు న్యాయమంత్రిత్వ శాఖ సదస్సును నిర్వహించింది. ఈ సందర్భంగా కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాలు నేర న్యాయంపై భారతదేశం చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను కొత్త యుగంగా మార్చాయన్నారు. బాధితుల ప్రయోజనాలను కాపాడేందుకు, నేరాలపై విచారణ జరిపేందుకు ఈ మార్పు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. కొత్త చట్టాలకు పార్లమెంట్ ఆమోదం తెలపడం.. దేశం మారుతున్నదని, పురోగమిస్తోందనడానికి సంకేతమని, ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త చట్టపరమైన చర్యలు అవసరమని సీజేఐ అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలతో తీసుకువచ్చిన మార్పుల నుంచి దేశం పూర్తిగా ప్రయోజనం పొందేలా అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ఫోరెన్సిక్ నిపుణులు, పరిశోధకులకు శిక్షణ ఇవ్వడంతోపాటు మన కోర్టు వ్యవస్థపై పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సదస్సులో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పాల్గొన్నారు.

మన పాలకుల్ని మనమే నిర్ణయించుకోవాలి

- తప్పకుండా ఓటు వేయండి : రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్
- ఓటర్లకు అవగాహన కోసం ఎంజీబీఎస్‌లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ పిలుపునిచ్చారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) ప్రాంగణంలో మూడు రోజుల పాటు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ మనల్ని ఎవరు పాలించాలనే విషయాన్ని మనమే నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రతీ ఓటరు ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా తమ ఓటు ఉందో, లేదో చెక్ చేసుకోవాలని కోరారు. పోలింగ్ సెంటర్ తెలుసుకుని ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు కార్డుతో పాటు మరో 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వివరించారు. ఓటు వేయడాన్ని బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ప్రాధాన్యతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు రద్దీ ప్రదేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈసీఐ పోర్టల్ మొబైల్ యాప్స్ ద్వారా ఓటర్లు తమ పోలింగ్ బూత్‌ల వివరాలను తెలుసుకోవచ్చని చెప్పారు. ఎండాకాలం నేపథ్యంలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నదని వికాస్ రాజ్ తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ సజ్జనార్ మాట్లాడుతూ ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఎంజీబీఎస్ నుంచి ప్రతీ రోజు లక్ష మంది ప్రయాణిస్తుంటారనీ, ఇక్కడ ఫొటో ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనేందుకు పోలింగ్ రోజు ఇచ్చే సెలవును ఓటు వేసేందుకు ఉపయోగించుకోవాలని తొలిసారి ఓటు వేసే వారికి సూచించారు. ఉచితాలకు ప్రభావితం కావద్దని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రాంగణాల్లో ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, పీఐబీ అడిషనల్ డీజీ శృతి పాటిల్ మాట్లాడుతూ పట్టణ ఓటర్లలో ఉదాసీనతను పోగొట్టేందుకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంతో కలిసి తెలంగాణలోని ముఖ్య పట్టణాల్లో ఇలాంటి ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సీబీసీ సాంగ్ అండ్ డ్రామా విభాగం కళాకారులు ఓటే మన ఆయుధం అనే నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, టీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.పురుషోత్తం నాయక్, పీఐబీ డైరెక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డివన్నీ అబద్ధాలే

- ఆయనకెవ్వరో స్క్రిప్టు తప్పు రాసిచ్చారు :మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెదక్‌లో మాట్లాడినవన్నీ అబద్ధాలేననీ, ఆయకెవ్వరో స్క్రిప్టు తప్పు రాసిచ్చారని బీజేపీ నేత, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దుబ్బాకలో ఓడిపోతే మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేయొద్దా? కొడంగల్‌లో ఓడిపోతే మల్కాజిగిరిలో రేవంత్‌రెడ్డి పోటీచేయలేదా? అని ప్రశ్నించారు. ఇక్రిశాట్, బీడీఎల, బీహెచ్ఈఎల్, ఐడీపీఎల్ సంస్థలు ఇందిరాగాంధీ హయాంలో వచ్చాయన్నది పచ్చి అబద్ధమన్నారు. 1980లో ఇందిరా గాంధీ మెదక్‌లో గెలిస్తే మెదక్ రైల్వే లైన్ తెస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. మోడీ ప్రధాని అయ్యాక పదేండ్లలో మెదక్ రైల్వే లైన్‌ను ప్రారంభించారని తెలిపారు. మోడీ పదేండ్ల అభివృద్ధి చర్చించేందుకు సిద్ధమా అని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ దోచుకున్న సొమ్మును స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్న హామీ ఏమైందని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. బీసీలకు ఇస్తామన్న లక్ష కోట్ల రూపాయలు ఏమయ్యాయని నిలదీశారు. క్యాబినెట్‌లో ఎంతమంది బీసీ మంత్రులున్నారు? ముదిరాజ్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఎందుకివ్వలేదు? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వమొచ్చినా రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు దొంగ మాటలు చెప్పి దుబ్బాకలో తను దెబ్బకొట్టారనీ, తాను ఓడిపోలేదని చెప్పారు. రాష్ట్రానికి నిధుల అవసరం కోసం ప్రధాని మోడీని బడేభాయ్ అని ఇప్పుడేమో నోటికొచ్చినట్టు తిట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఆగస్ట్ 15 నాటికి రైతు రుణ మాఫీ చేయకపోతే రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

వర్ష బీభత్సం

- ఈదురుగాలతో నేల వాలిన పంటలు : రోడ్లపై కూలిన చెట్లు చల్లబడిన హైదరాబాద్ నగరం



నవతెలంగాణ- విలేకరుల బృందం

పలు జిల్లాల్లో శనివారం ఉదయం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుని.. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు 40నిమిషాలపాటు బలమైన ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షంతో పంటలకు నష్టం వాటిల్లింది. బలంగా వీచిన ఈదురు గాలులకు వరి, జొన్న, నువ్వు పంటలు నేలవాలాయి. వరి కోతలు కొనసాగుతున్నందున కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ కవర్లను కప్పి ఉంచినప్పటికీ ఈదురు గాలుల మూలంగా కవర్లు ఎగిరిపోయాయి. ధాన్యం తడిసిపోయింది. మరికొందరు రైతులకు సంబంధించిన వరి ధాన్యంపై ప్లాస్టిక్ కవర్లు ఉన్నప్పటికీ భారీ వర్షం మూలంగా అడుగు భాగంలో ఉన్న ధాన్యం తడిసింది పలుచోట్ల చెట్లు వేర్లతో సహా విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. వరి పంటకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినట్టు రైతులు వాపోతున్నారు. మెండోరా మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. నువ్వు, వరి పంట నేలకొరిగింది.

పిడుగుపడి ఐదుగురికి గాయాలు..

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలోని ధర్మోరా గ్రామ శివారులో ధాన్యం ఆరబెడుతున్న సమయంలో పిడుగుపడటంతో ఐదుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ధర్మోరా గ్రామానికి చెందిన శివ, బన్నీ, నారాయణ, శంకర్, సుంకరి ధర్మన్న వడ్లు ఆరబెడుతుండగా వారిపై పిడుగు పడింది. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

చల్లబడ్డ నగరం

ఉరుములు, మెరుపులతో వర్షం

వడగాల్పులు, ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించింది. శనివారం ఉదయం పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. శుక్రవారం వరకు భానుడి భగభగలతో నగరమంతా నిప్పుల కొలిమిని తలపించింది. అల్లాడుతున్న నగరవాసులకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ, ముషీరాబాద్, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో వర్షం కురిసింది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.

బయటకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటించాలి

ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. తప్పనిసరిగా వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

ప్రశ్నించే గొంతుకలపై బీజేపీ కత్తి

- ప్రమాదంతో ప్రజాస్వామ్యం : టీజేఎస్ వర్క్‌షాప్‌లో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాన్ని ప్రయోగించి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని తెలంగాణ జన సమితి(టీజేఎస్)అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో 'ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం' మనమేం చేద్దాం? అనే అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ బీజేపీ అనుసరిస్తున్న విధానాల మూలంగా దేశంలో అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలిచ్చిన అధికారాన్ని వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఉప యోగించకుండా..కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు బీజేపీ ఉపయోగిస్తున్నదని తెలిపారు. ఆయా శక్తులకు రాజ్యాంగ పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే వ్యవస్థలన్నింటికీ తూట్లు పొడిచిందన్నారు. ప్రభుత్వ రంగ విభాగాలను బీజేపీ తన అనుబంధ రంగాలుగా మార్చిందని ధ్వజమెత్తారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. అందుకే దేశంలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజలందరూ సంపూర్ణ మానవులుగా జీవించలేక పోతు న్నారని చెప్పడమే ప్రజాస్వామ్యమన్నారు. అలా చెప్పటాన్ని తప్పు పడితే ప్రజాస్వామ్యమెలా అవుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం మనం అసత్యాల మధ్య బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నుంచి బీజేపీ పెద్దల వరకు నెల రోజులుగా అబద్ధాలు వల్లిస్తున్నారని వివరించారు. అందులో సత్యాలు ఎక్కడున్నాయో వెతుక్కో వాల్సి వస్తున్న దని ఎద్దేవా చేశారు. రాజ్యాంగమే మనది కాదనీ, అదో అతుకుల బొంత అని ఆర్ఎస్ఎస్ వారు వి ని గుర్తు చేశారు. వారు ఏనాడు జాతీయ జెండా ఎగురవేయలేదనీ, స్వాతంత్రోద్యమంలో అసలు పాల్గొనలేదని తెలిపారు. వారు దేశభక్తులు ఎలా అవుతారు? ప్రశ్నించిన వారు దేశ ద్రోహు లు ఎలా అవుతారో విజ్ఞతతో ఆలోచించా లన్నారు. బీజేపీ ప్రభుత్వం న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్‌ను బలహీ నపరుస్తున్నదని వివరించారు. ఎంతో ప్రసవవేదనతో సృష్టించుకున్న రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనుకోవటం సమాజాన్ని తిరోగమనం వైపు నడిపించటమేనని విమర్శిం చారు. పీఎల్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ డి నర్సింహారెడ్డి, ఎన్ వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రధాని దక్షిణ భారత దేశం పై వివక్ష చూపుతున్నారని వాపోయారు. బీజేపీ ప్రభుత్వంలో కార్పొరేట్ శక్తుల లాభాలు పెరిగాయనీ, మత వైషమ్యాలు పెచ్చరిల్లుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ సర్వనాశనమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయనీ, నిరుద్యోగం పెరిగిందని వివరించారు. కార్యక్రమంలో టీజేఎస్ ప్రధాన కార్యదర్శులు పల్లె విజయ్ కుమార్, దర్మార్జున్, బైరి రమేష్, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు రూ.16,512 కోట్ల లాభాలు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 37.1 శాతం వృద్ధితో రూ.16,512 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో కంపెనీ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 24.5 శాతం పెరిగి రూ.29,077 కోట్లకు చేరింది. వడ్డీయేతర ఆదాయం రూ.18,166 కోట్లుగా చోటు చేసుకుంది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,731 కోట్లుగా ఉంది. త్రైమాసిక ఫలితాల సందర్భంగా ఆ బ్యాంక్ 2023-24కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.19.5 డివిడెండ్‌ను ప్రకటించింది. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.26 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు 0.33 శాతానికి పరిమితమయ్యాయి.

ఇప్పట్లో ఎలన్ మస్క్ భారత పర్యటన లేనట్లే..!

న్యూఢిల్లీ : టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ భారత పర్యటన వాయిదా పడింది. విద్యుత్ కార్ల తయారీ సంస్థకు చెందిన అతి ముఖ్యమై బాధ్యతల కారణంగా తన పర్యటన ఆలస్యమవుతోందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్నారని వెల్లడించారు. భారత్‌లో టెస్లా పెట్టుబడుల అంశమై ఏప్రిల్ 21, 22న భారత్‌కు రానున్నట్లు తొలుత తెలిపారు. ప్రధాని మోడీతో భేటీ కానున్నారని పేర్కొన్నారు. భారత టెస్లా ఇవి కార్ల పెట్టుబడులకు వీలుగా ఇటీవల మోడీ సర్కార్ ఎలన్ మస్క్‌కు అనుకూలంగా ఇవి పాలసీని ప్రకటించిన విషయం తెలిసిందే.

ఇకపై అన్ని వయస్సుల వారికి వైద్య బీమా

- ఐఆర్‌డీఏ వెల్లడి

న్యూఢిల్లీ : వైద్య బీమా పాలసీ కొనుగోలుకు వయస్సు నిబంధనను ఎత్తివేస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏ) నిర్ణయం తీసుకుంది. పాలసీ కొనుగోలు చేయడానికి గల వయో పరిమితి నిబంధనను తొలగిస్తున్నట్లు పేర్కొంది. ఇక నుంచి వైద్య బీమా పాలసీని వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఇంతకు ముందు గరిష్టంగా 65 ఏండ్ల వరకు మాత్రమే వైద్య బీమా తీసుకునే వీలుండేది. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక పాలసీను ఆవిష్కరించాలని ఐఆర్‌డీఏ సూచించింది. వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చానెల్ ఏర్పాటు చేయాలని పేర్కొంది. తాజా నిర్ణయాన్ని బీమా కంపెనీలు స్వాగతించాయి.

దేశంలో గిగ్ వర్కింగ్‌కు డిమాండ్

- వాహన్ టెక్నాలజీస్ హెడ్ సిద్ధార్థ్

హైదరాబాద్ : దేశంలో గిగ్ వర్కింగ్‌కు డిమాండ్ పెరుగుతుందని వాహన్ టెక్నాలజీస్ సంస్థ సప్లై, అక్విజిషేన్ హెడ్ సిద్ధార్థ్ చౌహన్ తెలిపారు. ఈ రంగంలో నియామకాలు పెరుగుతున్నాయన్నారు. ఖోస్లా వెంచర్స్, ఎయిర్‌టెల్ వంటి పెట్టుబడిదారుల మద్దతు కలిగిన వాహన్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లో బ్లూ కాలర్ రిక్రూట్‌మెంట్‌పై ఒక సెమినార్‌ను నిర్వహించింది. ఫుడ్ డెలివరీ, క్విక్ సర్వీస్, ఇ-కామర్స్, తయారీ వంటి పరిశ్రమల నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఆ రంగాల్లో నియామకాలపై దృష్టి సారించినట్లు సిద్ధార్థ్ తెలిపారు. బ్లూ కాలర్ ఉపాధిలో సవాళ్లను పరిష్కరించడం, కార్మికులకు ఉపాధి కల్పించడంపై దృష్టి కేంద్రీకరించామన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులకు తాము కొన్ని గంటల్లో ఉద్యోగాన్ని ఎలా అందించామో ఆయన వివరించారు.

ఐపీఓకు ప్రీమియర్ ఎనర్జీస్

- రూ.1,500 కోట్ల నిధులపై దృష్టి

ముంబయి : ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) కోసం ప్రీమియర్ ఎనర్జీస్ సెబీకి ప్రతిపాదన పత్రాల (డీఆర్‌హెచ్‌పీ)ను అందించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.1,500 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం సెల్లింగ్ షేర్ హోల్డర్లు 2.82 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో విక్రయించనున్నారు. సమీకరించిన నిధుల్లో రూ.1,168 కోట్ల మొత్తాన్ని అనుబంధ సంస్థ ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ (పిఇజిఇపిఎల్)లో ఇన్వెస్ట్ చేయాలని సంస్థ భావిస్తోంది. తెలంగాణలోని హైదరాబాద్‌లో 4గిగావాట్ సోలార్ పివి టాప్‌కాన్ సెల్, 4 గి.వా. సోలార్ మాడ్యూల్ తయారీ ప్లాంటుకు పాక్షికంగా నిధులను వెచ్చించనున్నట్లు పేర్కొంది. మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుందని తెలిపింది.

మహావీరుని బోధనలు అనుసరణీయం


- సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వర్ధమాన మహావీరుని ఆధ్యాత్మిక బోధనలు అనుసరణీయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జైనుల ఆరాధ్య దైవం వర్ధమాన మహావీరుని జయంతి (ఆదివారం) పురస్కరించుకుని ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక సమాజంలో క్రమశిక్షణతో కూడిన జీవనానికి అయన బోధనలు ఎంతో దోహద పడుతాయని సీఎం చెప్పారు.

కవికి సామాజిక లక్ష్యముండాలి

- వ్యక్తి కేంద్రీకృత భావజాల విస్తరణ సరికాదు : ప్రముఖ కవి నిఖిలేశ్వర్
- సమస్తజ్ఞానం సమసమాజం కోసమే : వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్
- ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నంలో కవులు : నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్
- ఎస్వీకేలో 'హోరుగాలి' కవితా సంపుటి పుస్తకావిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆధునిక కాలంలో ప్రతి కవితా వస్తువులో సామాజిక లక్ష్యం ఉండాల్సిన అవసరముందనీ, అప్పుడే దానికి సాఫల్యం చేకూరుతుందని ప్రముఖ కవి నిఖిలేశ్వర్ నొక్కి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో నాటకకర్త, కవి కె.శాంతారావు రచించిన 'హోరు గాలి' కవితా సంపుటిని ఆవిష్కరించారు. దీనికి తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షత వహించారు. పుస్తకావిష్కరణ అనంతరం నిఖిలేశ్వర్ మాట్లాడుతూ..డిజిటల్ యుగంలో చైతన్యపరిచే కవితల్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కవులు తమ బాణిని బలంగా వినిపించాలని కోరారు. అదే సమయంలో వ్యక్తికేంద్రీకృత భావజాల విస్తరణ దిశగా వస్తున్న కవిత్వం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్‌మీడియా, పత్రికల్లో కవితలు రాస్తున్న యువకులు సామాజిక పరాయీకరణకు గురవుతున్నారని వాపోయారు. రాజకీయాలు, సమాజమేంటి? పాలకులు ఏం చేస్తున్నారు? ఆర్థిక అంశాలేంటి? ఏమిటనేవి పట్టించుకోకుండా పక్కదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఆనందం, అనుభూతులకే పరిమితమై సమాజం గురించి మనకేంటి? అనే భావన పెరిగిపోవడం సరిగాదన్నారు. ఇది సమాజానికి క్షేమకరం కాదని నొక్కి చెప్పారు. 'హోరుగాలి' కవితాసంపుటిలో వస్తువుకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ప్రజల్లోకి సులువుగా తీసుకెళ్లే ప్రయత్నం చేయడాన్ని ప్రశంసించారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామిక, సామాజిక, లౌకికతత్వ ఉద్యమాలు రావాల్సిన అవసరముందని కవి శాంతారావు ప్రతి కవితలోనూ నొక్కి చెప్పేందుకు ప్రయత్నించారని తెలిపారు. వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. సమస్తజ్ఞానం సమసమాజం కోసమేనని నొక్కి చెప్పారు.

ఈ కాలానికి అవసరమైన కవిత్వం హోరుగాలిలో ఉందన్నారు. చాలా మంది పట్టించుకోదలుచుకోని అంశాలను సమాజం ముందు పెట్టడం, చర్చనీయాంశం చేయడడమే విప్లవాత్మకమని చెప్పారు. నాటిక, కవిత్వానికి మధ్య విభజనరేఖను తుడిచే ప్రయత్నాన్ని శాంతారావు చేశారని కొనియాడారు. ఆయన ఉద్యమోపజీవి అనీ, విలువల్లో, ఆచరణలో, ఆలోచనల్లో ఆయన తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నారని చెప్పారు.

ఉద్యమనిర్మాణంలో భాగం కాలేదన్న బాధ, వేదన ఆయనలో కనిపించిందన్నారు. సాహిత్యం పని మనిషిని ఉత్తేజీకరించడమేనని నొక్కి చెప్పారు. నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ మాట్లాడుతూ.. హోరుగాలి కవితాసంపుటిలో ప్రభుత్వలోపాలను సమాజం ముందు విడమర్చి చెప్పడంలో కొత్తదనం కనిపించిందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి, ఎదిరించడానికి ఈ సాహిత్యం వస్తోందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం జరుగుతున్నదనీ, ఇలాంటి కవితలు వివిధ రూపాయల్లో వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర నాయకులు అనంతోజు మోహనకృష్ణ, సలీమా, ఏబూషి నర్సింహ్మా, మేరెడ్డి రేఖ, కొండా రవీంద్ర, ముజాహిద్, అశోక్, వీరన్న, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం

- మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గురుకులాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలపై ఆయన ఎక్స్ వేదికగా శనివారం స్పందించారు. మొన్న భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి వచ్చిందని తెలిపారు.

నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బాధిత విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేసీఆర్ మీద బట్ట కాల్చి వేస్తే...

- ప్రజలు కర్రు కాల్చి వాత పెడతరు : దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద బట్ట కాల్చి వేస్తే, ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రదాని మోడీ ఏజెంట్ అని ఆరోపించారు. ఏదో ఒక రోజు రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్ అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయని రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేసేందుకు ప్రజలను ఓట్లు వేయమని అడుగుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేయలేదనీ, ప్రజాదర్బార్‌ను నిర్వీర్యం చేశారనీ, టికెట్లను అమ్ముకుంటూ మాదిగలను, ముదిరాజ్‌లను మోసం చేశారని విమర్శించారు.

బీఆర్ఎస్ ఎప్పటికీ బీజేపీకి మద్దతివ్వదు

- మాజీ మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎప్పటికీ బీజేపీకి మద్దతివ్వదని మాజీ మంత్రి మహమూద్ అలీ స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పేరుకే లౌకికవాదం అని చెప్పుకుంటుందే తప్ప చేసేదేమి లేదని ఎద్దేవా చేశారు. లౌకికవాదాన్ని అమలు చేసిందే కేసీఆర్ అని అన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ముస్లిం మైనార్టీల కోసం 204 రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి మైనార్టీలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రజల్లో మార్పు మొదలైందనీ, బీఆర్ఎస్ 12 ఎంపీ స్థానాలను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

25న రాష్ట్రానికి అమిత్‌షా

- నేడు, రేపు రాష్ట్రంలో బన్సల్ పర్యటన : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఈ నెల 25న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఆది, సోమవారాల్లో రాష్ట్ర ఇన్‌చార్జి సునిల్ బన్సల్ పర్యటిస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. సభలకంటే స్థానికంగా సమావేశాలు, డోర్ టూ డోర్ ప్రచారాలకే ప్రాధాన్యం ఇస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో భువనగిరి అభ్యర్థి బూరనర్సయ్యగౌడ్‌కు బీ ఫారమ్ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగైందన్నారు. నేతలు పార్టీలు మారటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. కామారెడ్డిలో బీజేపీ చేతిలో ఓడిపోయినా కేసీఆర్ మారట్లేదన్నారు. ఉనికి కోసం బీఆర్ఎస్ కొట్లాడితే బాగుంటుందని సూచించారు. ఎన్నికల కోడ్ సాకుతో పథకాల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేస్తోందని విమర్శించారు. జూన్ నాలుగో తేదీన ఎన్నికల కోడ్ ముగిస్తే ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ కోసం ఆగడమెందుకని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల తరువాత ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తోందని విమర్శించారు. కవితకు బెయిల్ బీజేపీ ఇవ్వదనీ, ఫోన్ ట్యాపింగ్ కేసులో సీఎం బెయిల్ ఇస్తాడా? అని ప్రశ్నించారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనన్నారు. తమ అభ్యర్థులు గెలిచినా పార్టీ మారరని కేసీఆర్ గ్యారంటీ ఇస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణలోనూ డబుల్ డిజిట్ స్థానాలు బీజేపీవేనన్నారు. రేవంత్‌రెడ్డి బేస్‌లెస్ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

హరితహారం పేర హుష్

- రూ.380 కోట్ల అటవీ భూములకు ఎసరు !
- 106 ఎకరాల కబ్జాకు యత్నం
- ప్రయివేటు వ్యక్తితో అప్పటి కలెక్టర్ కుమ్మక్కు !!
- సీఎం రేవంత్ ప్రత్యేక చొరవ
- 'సుప్రీం' తీర్పుతో గుట్టు రట్టు
- బీఆర్ఎస్ సర్కారుకు రూ.5 లక్షల జరిమానా



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో జరిగిన రూ. వందల కోట్ల విలువైన అటవీ భూముల దురాక్రమణ భాగోతం వెలుగులోకి వచ్చింది. ఒకవైపు అడవులు పెంచుతామంటూ హరితహారం చేపడుతూనే, మరోవైపు రియల్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ అప్పటి ప్రభుత్వం అటవీ భూములకు ఎసరు పెట్టింది. ఇటీవల కొంపెల్లి అటవీ భూములకు సంబంధించి సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పుతో భూదందాలో కొత్త కోణం బయట పడింది. భూపాలపల్లి జిల్లా కొంపెల్లిలో ఏకంగా 106 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేసేందుకు అప్పటి బీఆర్ఎస్ లీడర్లు, అధికారులు కలిసి ఆడిన నాటకం రాష్ట్రంలో సంచలనానికి కారణమవుతున్నది. దాదాపు రూ.380 కోట్ల విలువైన అటవీ భూములను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేలా గత ప్రభుత్వం పథకం ప్రకారం పావులు కదిపింది. అటవీ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ఏకంగా కబ్జాదారులకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు అప్పుడు నివేదికలు ఇవ్వడం గమనార్హం. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన హోదాలో ఉన్న అప్పటి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కబ్జాదారులతో చేతులు కలుపటం, వారికి లబ్ది చేసేందుకు ఏకంగా సుప్రీంకోర్టులో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేయటం ఐఏఎస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అత్యంత విలువైన అటవీ భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేలా తప్పుడు నివేదికలిచ్చిన బాధ్యులపై విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పునకు అనుగుణంగా బాధ్యులైన అధికారులపై విచారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో ఈ వ్యవహారం ఎవరి మెడకు చుట్టుకోనుందనే ఉత్కంఠ నెలకొంది. భూపాలపల్లి జిల్లా కొంపల్లి గ్రామ పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న 106 ఎకరాల భూమిపై హక్కులు తనవేనని 20 ఏండ్ల కిందటే ఒక ప్రయివేటు వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. 1994లోనే వరంగల్ ఉమ్మడి జిల్లా కోర్టు అటవీ శాఖకు అనుకూలమైన తీర్పునిచ్చింది. తర్వాత ఆక్రమణదారుడు హైకోర్టును ఆశ్రయించినప్పటికీ జిల్లా కోర్టు తీర్పునే సమర్థించింది. 2021లో బీఆర్ఎస్ హయాంలో ఈ కేసుపై హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలైంది. దీని ప్రకారం అప్పుడు ప్రయివేటు వ్యక్తికి చెందినదని తీర్పునిచ్చింది. అటవీ శాఖ పట్టించుకోకపోవటంతో ఆక్రమణదారుడు తిరిగి కంటెప్ట్ ఆఫ్ కోర్టు పిటిషన్ సైతం దాఖలు చేశారు.

ఈ వ్యవహారంపై హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అటవీ శాఖ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్‌పీ)ను దాఖలు చేసింది. దానికి భిన్నంగా అక్కడి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అనుమతి లేకుండానే సుప్రీంకోర్టులో రిజాయిండర్ అఫిడవిట్ వేశారు. ఆ భూమి సదరు ప్రయివేటు వ్యక్తికి చెందుతుందనీ, హైకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుకూలంగా ఈ అఫిడవిట్ తయారు చేసి సమర్పించారు. రెండు ప్రభుత్వ విభాగాలు పొంతన లేకుండా భిన్నమైన అఫిడవిట్లు సమర్పించటంపై అభ్యంతరం తెలిపిన సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి వివరణ కోరింది.



ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తన దృష్టికి వచ్చిన ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వెంటనే సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయించి, కేసు గెలిచేందుకు న్యాయపోరాటం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం జోక్యంతో సుప్రీంకోర్టులో సదరు జిల్లా కలెక్టర్ సమర్పించిన అఫిడవిట్‌ను ఉపసంహరింపజేశారు. ఈ భూమి రిజర్వు ఫారెస్ట్‌కు చెందినదేనని ఫిబ్రవరి ఎనిమిదో తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు రెండు రోజుల కిందట ఈ కేసులో తీర్పు వెలువరించింది. ఈ భూమి అటవీ శాఖకు చెందుతుందని ఆ తీర్పులో స్పష్టం చేసింది. ప్రయివేటు వ్యక్తులకు అనుకూలంగా అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. గత ప్రభుత్వం చర్యలను ఖండించిన సుప్రీంకోర్టు ఆక్రమణదారుకు, పాత బీఆర్ఎస్ ప్రభుత్వానికి రూ.5 లక్షల జరిమానా విధించింది. ఆక్రమణదారులతో చేతులు కలిపిన అధికారులపై విచారణ చేసి, వారి నుంచి జరిమానాను రికవరీ చేసుకోవడానికి కూడా ఎలాంటి అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు తీర్పులో తేల్చిచెప్పింది. ఈ వ్యవహారంలో ఒక బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఒత్తిడితోనే సదరు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులతో చేతులు కలిపి తప్పుడు నివేదికలు తయారు చేసినట్టు చర్చ జరుగుతున్నది. తమకు అడ్డు లేకుండా, ఆక్రమణదారులు, ప్రయివేటు వ్యక్తులు కోరినట్టు నివేదికలు తయారు చేయించేందుకు అప్పట్లోనే ఇద్దరు డీఎఫ్ఓలను సైతం రాజకీయ జోక్యంతో బదిలీ చేయించినట్లు సమాచారం.

నవతెలంగాణ
హైదరాబాద్
ఆదివారం | ఏప్రిల్ 21, 2024 | www.navatelangana.com

మూడో రోజు 7 నామినేషన్లు

- హైదరాబాద్‌లో నాలుగు.. సికింద్రాబాద్‌లో మూడు...



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో శనివారం మూడో రోజు మొత్తం 4 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. పులిపాటి రాజేష్‌కుమార్(కాంగ్రెస్ పార్టీ), సయ్యద్ జామిల్ (ఏడీఆర్ పార్టీ), ఎస్‌వీఎల్ సబ్బారావు(స్వతంత్ర), గడ్డం హరీష్ (ధర్మ సమాజ్‌పార్టీ)లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నుదీప్ దురిశెట్టికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. సికింద్రాబాద్ లోక్ సభ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. రాయపాటి సామ్యేల్ జ్హోన్ థామస్ (జై స్వరాజ్ పార్టీ), సిద్దిఖ్ అహ్మద్ ఖాన్ (ఇండిపెండెంట్), మహమ్మద్ అబ్దుల్ అజీమ్ (ఇండిపెండెంట్) నామినేషన్లు దాఖలు చేశారు.

ధరల పెరుగుదలతో పేదల జీవితాలు దుర్భరం

- ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్



నవతెలంగాణ - ధూల్ పేట్

దేశంలో పెరుగుతున్న హింసా ధోరణి, ధరల పెరుగుదలతో పేదల జీవితాలు దుర్భరమవు తున్నాయని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పాతబస్తీ చెత్త బజార్ లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో శాంతిని స్థాపించడంతోపాటు అన్యాయం, అక్రమాలకు వ్యతిరేకంగా అందరూ కృషి చేయాల ని కోరారు. ఎంపీజే స్థాపన అసలు ఉద్దేశం అన్యాయం, అక్రమాలకు వ్యతిరేకంగా ఉద్యమించడ మేనన్నారు. తమ సంస్థ కులమతాలకతీతంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రజాభిప్రాయాలను జాగృత పరుస్తుందన్నారు. ఈ కృషిలో భావసారూప్యత కలిగిన సామాజిక సంస్థలకు, కార్యకర్తలకు సహాయపడటం, ఇతర సంస్థల సహాయం తీసుకోవడానికి ఎంపీజే ప్రయత్నిస్తుందన్నారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గౌలిగూడ ఫైర్ అధికారి మహమ్మద్ ముస్తఫా అన్నారు. శనివారం గౌలిగూడ అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఫైర్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ స్టాల్‌ను ఝాన్సీ శాంతినికేతన్ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు, ప్రజలు ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అగ్నిమాపక కేంద్రం ఫోన్ నెంబర్ 101 ప్రతి ఒక్కరూ నోట్ చేసుకోవాలని సూచించారు. వారం రోజుల పాటు దవఖానాలు. వ్యాపార సముదాయాలు, స్కూల్స్, బస్తీల్లో ప్రజలకు, వ్యాపారులకు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించామని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ సునీల్ కేతిరెడ్డి, జి.ఎస్ రెడ్డి, దినేష్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటే ప్రధానమైనది
- ఓటరు జాబితాలో పేరును సరి చూసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి జిల్లాలోని ప్రతీ ఓటరు తమకు నచ్చిన వారికి ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగించుకోవడం, సి-విజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం యాప్, చెక్ యువర్ ఓట్, ఓటరు ప్రతిజ్ఞ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు ఓటు వేసేలా చైతన్య పరచడానికి చేపటాల్సిన చర్యలపై చర్చించారు. ఆర్ డబ్ల్యు ఏ ప్రతినిధుల సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ కాలనీలలో గల ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని, మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ప్రతీ ఓటరు ఓటు వేసేలా అన్ని విధాలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు తప్పనిసరిగా వేయాలన్నారు. ఓటు వేయడం ప్రతీ పౌరుడు బాధ్యతగా భావించాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ, లేనిదీ పరిశీలించుకోవాలని, ఉంటే ఏ బూత్‌లో ఉందన్నది చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.ఆయా ఏరియాలకు సంబంధించిన బిఎల్‌ఓల పేరు, ఫోన్ నెంబర్లను అందిస్తామని, డిజిటల్ సమాచారం, వీడియోలు, క్యాంపెయిన్ మెటీరియల్ అందిస్తామని,దాంతో పాటు కాలనీ వారీగా రెసిడెన్షియల్ అసోసియేషన్ వారిగా స్వీయ యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని కోరారు. ఒకే కుటుంబంలో ఉన్న వారందరి ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, పీడబ్ల్యుడి ఓటర్లు ఫారం - 12డి కింద దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుండి ఓటు వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈనెల 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటింటికీ ఓటర్ గొప్పతనం తో పాటు పోలింగ్ తేదీ సూచించే స్టిక్కర్‌ను పంపిణీ చేయనున్నట్లు, అదే విధంగా ఆడియో ద్వారా ఓటు యొక్క ప్రాముఖ్యత పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు కూడా పంపిణీ చేస్తామని అన్నారు. ఓటింగ్ రోజున సెలవు రోజుగా అందురూ భావిస్తారు కానీ మన బాధ్యత గల రోజుగా నగర ఓటర్లు భావించే విధంగా సిద్ధం చేసే బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రజా స్వామ్యంలో పోలింగ్ రోజున పండుగ రోజు భావించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఓటర్లను చైతన్య పరచి ప్రతి ఓటరూ ఓటు వేసేలా చేపట్టాల్సిన చర్యలపై సూచనలు,సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (యుసిడి) చంద్రకాంత్ రెడ్డి, ఎన్నికల కమిషనర్ అలివేలు మంగతాయారు, పిడి సౌజన్య, విద్యుత్ ఈఈ మమత, జాయింట్ కమిషనర్ వెంకట్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వాకీల్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐసీసీ అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ), అఖిల భారత సంఘటిత సంఘం
- రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ డా.జ్యోతి బుద్ధ ప్రకాష్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలోని ఆటో రిక్షా, ఫోర్ వీలర్స్ వాహనాల డ్రైవర్లు ఆర్టీఏ కార్యాలయాల్లో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఏఐసీసీ అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ), అఖిల భారత సంఘటిత సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు శనివారం రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ డా.జ్యోతి బుద్ధ ప్రకాష్ కు కేకేసీ చైర్మెన్ కౌశల్ సమీర్, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, ఆటో రిక్షా విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, నాయకులు బీరప్ప, సయ్యద్ అక్రమ్ తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఆటో రిక్షాలు, ఫోర్ వీలర్స్ వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఆర్టీఏ కార్యాలయాల్లో కేటాయించడం లేదన్నారు.దీంతో ఆటో రిక్షా డ్రైవర్లు విద్యావంతులు కాకపోవడంతో వారికి ఆర్టీఏ నియమాలు తెలియడం లేదని, దీంతో సమస్యలు వస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు.ఆర్టీఏ కార్యాలయాల్లో వాహనాల పత్రాలు, వాహన లావాదేవిలు ఆమోదించడం లేదని, కంప్యూటర్ రికార్డుల్లో హై సెక్యూరిటీ ప్లేట్లను చూపించడం లేదన్నారు. కాబట్టి అన్ని రవాణా వాహనాలు, ఆటో రిక్షా ప్యాసింజర్ వాహనాలపై హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.



వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వాలతో ఏఐఎంఐఎం దోస్తి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత

నవతెలంగాణ - ధూల్ పేట్

వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో ఏఐఎంఐఎం దోస్తి చేశారు తప్ప హైదరాబాద్ అభివృద్ధి కోసం కాదని బీజేపీ పార్లమెంటు అభ్యర్థి మాధవి లత అన్నారు. ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం ఏనాడు ఎఐఎంఐఎం పని చేయలేదని విమర్శించారు. అజాంపురా లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంటు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను చేర్చడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. గత పదేండ్ల పరిపాలన సమయంలో మోడీ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఉచిత రేషన్ పథకం, ఆయుష్మాన్ భవ లాంటి కార్యక్రమాలను ఇక్కడ అమలు కాకుండా ఎంఐఎం చూస్తోందని, దీనిపై పోరాటం ఉధృతం చేస్తానన్నారు.

మోడల్ పరీక్షలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

- ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎంసెట్ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అవి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్ అన్నారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం నారాయణగూడలోని న్యూ చైతన్య కళాశాలలో మోడల్ పరీక్ష పత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మోడల్ పరీక్షల వల్ల పరీక్షలకు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వధా కాకుండా పరీక్ష ఎలా రాయాలి అనేది తెలుస్తుందన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌ను ఆయన అభినందించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని భవిష్యత్తులో సోషల్ ఇంజినీర్లు, డాక్టర్లుగా పని చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఆ దిశగా రేపు ఉన్నత స్థానాల్లో ఉన్నప్పుడు సమాజం పట్ల అవగాహనతో పని చేసి పేద, మధ్య తరగతి ప్రజలను ఆదరించి హక్కున చేర్చుకోవాలని సూచించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు గ్యార నరేష్, హైదరాబాద్ అధ్యక్షులు చైతన్య యాదవ్, నాయకులు కళ్యాణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి..

- రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఏ కృష్ణనాయక్



నవతెలంగాణ-ధూల్‌పేట్

బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఏ కృష్ణనాయక్ అన్నారు. శనివారం ఫలక్ నుమా ఇన్‌స్పెక్టర్ ఆది రెడ్డికి రవీందర్ నాయక్ నగర్ కాలనీ బంజారా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ యాజమాన్యం సహకారంతో విచ్చలవిడిగా రవీంద్ర నాయక్ నగర్ కాలనీలో కొంతమంది బెల్టుషాపులు నడిపిస్తున్నారన్నారు. కాలనీలోని బయటివారు ఎక్కువ మంది రావడంతో స్థానిక మహిళలు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో ఎక్సైజ్ అధికారుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. దాంతో తాగుబోతులు రోడ్లపై పడిపోవడం, అరవడం, బూతులు మాట్లాడటం సర్వసాధారణమైపోయిందని తెలిపారు. వాహనాల రద్దీకూడా బాగా పెరిగి స్థానికులకు దారిలేకుండా పోయిందన్నారు. అనారోగ్యంగా ఉన్నవారు ఎమర్జెన్సీగా ఆస్పత్రికి వెళ్ళడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నదని వాపో యారు. తాగుబోతుల ఇబ్బందులను బెల్టుషాపు నిర్వాహ కులకు చెప్పినా ఉపయోగం లేకపోతోందన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి స్థానిక ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. వెంటనే బెల్టుషాపు నిర్వాహకులపై, వైన్స్ యాజ మాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాసులు కిషన్, రాజేష్, రాజ, నరేందర్, మహేష్, వినోద్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు

- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునీల్ జాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (ఎన్సీపీ) సునీల్ జాదవ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేకల శ్రీధర్ ను నియమించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ జాదవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదలకు అందకుండా చేస్తున్నారని అన్నారు. అనుభవం లేని నాయకులు అధికారంలోకి రావడం వల్ల అభివద్ధి కుంటుపడుతుందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకగా తమ పార్టీ ముందుంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బేషద్, ఎండి ఖలీమ్, మద్దెల శ్రీనివాస్, సుధాకర్, మురళీధర్ దేశ్పాండే, విఠల్నాయక్, బింగి రాములు, రామాచారి, వేణుగోపాల్, సుంకర నరేష్, మైపాల్రెడ్డి, గవ్వల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు ద్వారానే సమాధానం చెప్తాం



- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

నవతెలంగాణ - ముషీరాబాద్

మాదిగలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారానే సమాధానం చెప్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. శనివారం విద్యానగర్ లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ. రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాదిగలకు రెండు ఎంపీ సీట్లు ఇవ్వాలని దీక్ష చేసినా కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, మాదిగలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికలలో చిత్తుగా ఓడిస్తామన్నారు. రేవంత్ రెడ్డి తన ఎదుగుదలకు మాదిగలే ప్రధాన కారణమనే విషయాన్ని మరిచారన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లేష్, బంగారు శ్రీనివాస్, చిలకమర్ గణేష్ ,పొట్ట పెంజారా రమేష్, చిలుముల ఎల్లయ్య మాదిగ, వరలక్ష్మి మహిళా అధ్యక్షురాలు, నంగునూరు వేణు , పాలడుగు శ్రీనివాస్, సాప కష్ణ,ఎమ్మెస్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్, నందకిషోర్ ,రాహుల్ , శ్యామ్ రావు ,మహేష్ సురేష్ ,నగేష్ ,సాయన్న, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు

విద్యను వ్యాపారం చేస్తున్న..
ప్రయివేటు స్కూళ్ల అనుమతులు రద్దు చేయాలి



- డీవైఎఫ్ఐ జిల్లా హైదరాబాద్ సౌత్ కార్యదర్శి కృష్ణ నాయక్

నవతెలంగాణ - ధూల్ పేట్

స్కూల్ ఫీజులు పెంచుకుంటూ పోతున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా హైదరాబాద్ సౌత్ కార్యదర్శి కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండ్లగూడ ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ మండల పరిధిలో ప్రయివేట్ స్కూల్ విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే ఫీజులు వసూళ్ల చెస్తున్నారన్నారు. అంతేకాక నోట్స్, టెక్స్ బుక్స్, యునిఫామ్స్ స్టేషనరి వస్తువులు అమ్ముతున్నారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పై ఫీజుల భారం పెంచుతున్నారన్నారు. స్టేషనరీ వస్తువులు స్కూల్లో కొనాలి అని డిమాండ్ చేయడం దారుణమన్నారు. అసలు నాణ్యతమైన విద్యానందించడంపై దృష్టి లేకుండా ఫీజులు పెంచడం లో మాత్రం దృష్టి సారిస్తూ విద్యా వ్యాపారంగా మలుస్తున్నారన్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్య అందించాలని ఉన్నా ఏ స్కూల్ పాటించడం లేదన్నారు. అలాంటి స్కూల్ యజమన్యం పై చర్యలు తీసుకోవాలాని కోరారు. ఎంవీ ఫౌండేషన్ నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ...బాలలకు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 లోని సెక్షన్ 21, 22 ద్వారా తల్లి దండ్రులకు పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కల్పించుటకు దేశంలోని ప్రతి పాఠశాలలో పాఠశాల యాజమాన్య సంఘాన్ని ఏర్పర్చేందుకు చట్ట రూపం ఇవ్వడం జరిగిందన్నారు. ఇది తమ పిల్లల భవిష్యత్ కోసం పాఠశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, పాలనా ప్రక్రియలో పాల్గొని వాటిని సక్రమంగా నిర్వహించడం కోసం నిరంతరం ఉపాధ్యాయులతో, స్థానిక సంస్థలతో, ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరపలన్నారు. తద్వారా దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలను పాలనలో భాగస్వాములను చేసేందుకు ఉద్దేశించినదన్నారు. చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా ఏర్పాటు చేయాలనుకున్న 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల నిర్ణయా వెనక్కు తీసుకుని ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 21, 22 ప్రకారం పాఠశాల యాజమా కమిటీలకు ఎన్నికలు జరిపించాలన్నారు. వాటిని పటిష్ఠ పరచగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ కార్యకర్తలు సుబాని భాయ్, వినోద, లావణ్య, మీనాక్షి, నగలక్ష్మి, పద్మా, లక్ష్మీ సంగీత, సీఐటీయూ నాయకులు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఏకపక్షంగా వేసిన కమిటీ చెల్లదు


- అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు

నవతెలంగాణ-ముషీరాబాద్

50 ఏండ్లకు పైగా వేసిన కమిటీని కాదని, ఎవరూ లేని సమయం చూసి ఏకపక్షంగా వేసిన కమిటీ చెల్లదని అడిక్‌మెట్ డివిజన్ అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీను నాయుడు, సభ్యులు అన్నారు. బొట్టు శ్రీనివాస్ వేసిన కమిటీ చెల్లదని, అది కేవలం ఆయన రాజకీయ స్వలాభం కోసం వేసుకున్న కమిటీ అని ప్రధాన కార్యదర్శి శ్రీను నాయుడు అన్నారు. బొట్టు శ్రీనివాస్ స్థానికుడు కాదు... ఆయనకు కమిటీ వేసే అర్హత ఎక్కడిది అని అన్నారు. శనివారం అడిక్‌మెట్ అభయాంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీను నాయుడు మాట్లాడుతూ. ఎలాంటి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించకుండా నిబంధనలకు వ్యతిరేకంగా బొట్టు శ్రీనివాస్ ఏకపక్షంగా నూతన కమిటీని వేయడం విరుద్ధమన్నారు. మునిస్వామి నాయుడు వ్యవస్థాపకుడు 50 ఏండ్ల క్రితం ఈ ఆలయాన్ని స్థాపించారని, ఆ తర్వాత నుంచి ఆయన వారసులుగా, స్థానికులను కలుపుకొని తామే ఆలయ నిర్వహణను కొనసాగిస్తున్నామన్నారు. బొట్టు శ్రీనివాస్ వేసిన కమిటీలో ఎవరూ ఆలయానికి సేవ చేసే వారు కాదన్నారు. కోవిడ్ సమయంలో ఆలయ అధ్యక్షుడు సురేష్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన నాటి నుంచి ప్రధాన కార్యదర్శిగా అన్ని బాధ్యతలను తానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బొట్టు శ్రీనివాస్ కూడా తమ కమిటీలో జాయింట్ సెక్రటరిగా ఉన్నారని, తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నూతన కమిటీ వేసి నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. కమిటీ పెద్దలు సూచన మేరకు శ్రీరామనవమి ఉన్నందున తాము ఎటువంటి వ్యాఖ్యలు కానీ, ఖండించడం కానీ చేయలేదన్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శి శ్రీను నాయుడు, కోశాధికారి శ్యామల నరహరి, ఉపాధ్యక్షుడు రమేష్ తదితరులున్నారు.

టీజీడీఏ ఎన్నికలు నిలిపివేయాలి

- టీజీడీఏ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ శేఖర్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం(టీజీడీఏ) ఎన్నికలను తక్షణమే నిలిపివేయాలని టీజీడీఏ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం కోఠిలోని డీఎంఈ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎన్నికల కోడ్ ఉన్న స మయంలో టీజీడీఏ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాగా 2010లో నిర్వహించిన మెంబర్స్ లిస్టును ముందుకు వేసి ఈ ఎన్నికలు నిర్వహించడం సరికాదన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 26 మెడికల్ కళాశాలలు ఉండగా ప్రస్తుతం సభ్యత్వ నమోదు చేయడం ద్వారా సుమారు పది వేల మంది వైద్యులు ఓటర్లుగా నమోదవుతారని అన్నారు. అం తగా ఎన్నికలు జరుపాలనుకుంటే కోర్టు ఆదేశాల మేరకు జూన్ నెలలో నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందు అన్ని యూనిట్ల పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి జూన్ మాసంలో సాధారణ బదిలీలు చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు అప్పటివరకు ఆగడం ద్వారా బదిలీలు పూర్తవడంతో పాటు ఎన్నికల కోడ్ ముగుస్తుందని అన్నారు. తదనంతరం ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రతీ ఒక్క వైద్యుడికి న్యాయం జరుగుతుందని అన్నారు. లేని పక్షం లో దీర్ఘకాలికంగా ఉన్న వారికే ఈ ఎన్నికల నిర్వాహణతో పదవులు దక్కి నూతన వైద్యులకు టీజీడీఏలో చోటు దక్కే అవకా శం లేకుండా పోతుందని ఆరోపించారు. టీజీడీఏ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్లను ఏకపక్షంగా నిర్వహించడం సరికాదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీ సర్‌ను కోర్టు ఆధ్వర్యంలోనే నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యుల ఓటర్ లిస్టును యూనిట్ల వారిగా రూపొందించా లని అన్నారు. టీజీడీఏ ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిస్పక్ష పాతంగా ఎన్నికలు జరిగేటట్లు సీఎం ప్రత్యేక చొరవచూపాలని ఆయన కోరారు. కోఠిలోని వైద్య భవనాన్ని ప్రభుత్వం స్వాధీనపర్చుకొని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసిన అనంత రం ప్రభుత్వ వైద్యుల సంఘానికి అప్పగించాలన్నారు. ఈ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరుగుతుందని ఆయన వివరించారు.

కుల సంఘాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి



- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

కులసంఘాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన కుల సంఘాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల సంఘాల వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కావడం కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇప్పటికే విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 కులాల వారికి లాభం చేకూరిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక అభివద్ధిలో కుల సంఘాల పాత్ర గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, నేతలు గంధమాల ఆనంద్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, నంద కిషోర్, వినోద్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

8

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

ఆదివారం | ఏప్రిల్ 21, 2024 | www.navatelangana.com

112,113 సర్వే నెంబర్‌లో రిజిస్ట్రేషన్లు చేయకుండా చర్యలు తీసుకోవాలి : యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని డబీల్‌పూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 112,113లో రిజిస్ట్రేషన్లు చేయకుండా చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సల్ల వెంకటేష్ యాదవ్ జిల్లా కలెక్టర్, మేడ్చల్ తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 112,113లో ఏర్పాటు చేస్తున్న వెంచర్‌కు హెచ్ఎండీఏ, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని వెల్లడించారు. సదరు వెంచర్‌కు వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేదని ఆరోపించారు. వెంచర్ నిర్వాహకులు గ్రామానికి వెళ్లే రోడ్డును తమ లేఔట్‌లో కలుపుకుని గ్రామస్తులను బెదిరించి వెంచర్ నిర్మాణ పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల పరిధిలోని మూడు చింతలపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ వార్డు మెంబర్ వెంకటేశ్, రమేష్, మురళీ, ప్రవీణ్, శివ, మల్లేష్, భాస్కర్, తిరుపతి, నాగేష్, మహేష్, రాజు, శ్రీను తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు నర్సింహులు యాదవ్, మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకట రమణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, నరసింహులు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథం, గ్రామాధ్యక్షుడు భూపాల్ రెడ్డి, తదితరులున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం ఘట్కేసర్ మున్సిపల్ కేంద్రంలోని గురుకుల కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావనీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. క్రీడలు ఆత్మస్థైర్యాన్ని, మనోబలాన్ని, స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కౌన్సిలర్లు మల్లేష్, పద్మారావు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చేందర్ రెడ్డి, ఆర్గనైజర్లు నరేష్, సాయికిరణ్, చందు, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ఎస్టీసెల్ మేడ్చల్ అధ్యక్షులు సురేష్ నాయక్, ఎన్ఎస్‌యూఐ మేడ్చల్ అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, మైనారిటీ ప్రెసిడెంట్ ఫరూక్, ఎస్సీసెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు రఫీయుద్దీన్, సుభాష్ ముదిరాజ్, కార్యదర్శి ఆర్పాత్, నర్సింగ్‌రావు, సత్తిరెడ్డి, గణేష్, అబ్దుల్ ఖయ్యూం, అష్రాఫ్, సునీల్ కుమార్, సిరాజ్, శ్రీనివాస్ గౌడ్, జన చైతన్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సురేష్, సుధాకర్, రాజు, జగదీష్, నరేష్ గౌడ్, రమేష్ యాదవ్, గోదా సురేష్, ప్రభాకర్, అరుణ్, తదితరులున్నారు.

గౌడవెల్లిలో వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌కు రిపేర్ వచ్చి గత నెల రోజులుగా తాగునీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పలువురు గ్రామస్తులు వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు తమ వద్ద నిధులు లేవని చెప్పడంతో మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి రూ.50 వేలు, మాజీ సర్పంచ్ మాధవీశ్రీనివాస్ రాజు రూ.25 వేలు, సింహాలు యాదవ్ రూ.25 వేలు, మాజీ వార్డు సభ్యుడు సుదర్శన్‌రెడ్డి రూ.25 వేలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోమారం శ్రీనివాస్ రెడ్డి రూ.25 వేలు వేసుకుని మొత్తం రూ.1లక్ష 50 వేలతో వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు చేయించి శనివారం ప్రారంభించారు. గొప్ప మనస్సుతో సమస్యను పరిష్కరించిన నాయకులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ఘట్కేసర్ వ్యవసాయ క్షేత్రం వద్ద ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్, ఘట్కేసర్ మండలం అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ నాయకులు సురేందర్‌రెడ్డి, టి. మహేష్ ఘట్కేసర్ మండలం ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండా జంగారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎన్. కృష్ణారావు, పర్వతపురం అధ్యక్షులు యాసరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో..



ఉప్పల్ నియోజకవర్గంలోని ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ ఎన్టీఆర్ కూడలి టీడీపీ జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు నాయుడు75 జన్మదినాన్ని టీడీపీ నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో తెలుగు ప్రజలకు మరింత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీజీకే. మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీద రాములు యాదవ్, నాయకులు భింగి భిక్షపతి గౌడ్, కొమ్ము ఉపేందర్, నవీన్ (టింకు) వెంకటేష్,, శ్రీనివాస్ బొప్పన పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జవహర్‌నగర్

కేంద్రంలో మోడీ తెచ్చిన సంస్కరణలే బీజేపీకి మూడోసారి అధికారం కట్టబెడతాయని జవహర్ నగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి అన్నారు. శనివారం ఆమె ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మోడీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. అందుకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అధ్యక్షులు కమల్, నాయకులు మహేందర్ యాదవ్, జిల్లా నాయకులు లిఖిత యాదవ్, మండల నాయకులు వేపుల సన్నీ, రాము నాయక్, శేఖర్ బాబు, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సంగా గణేష్, సాయి రామ్, రాజేశ్వరి, సంపత్, తదితరులున్నారు.

'ఎంఎల్ఆర్ఐటీ'లో ఎన్‌డీటీ..

నవతెలంగాణ-సిటీబ్యూరో

మర్రి లక్ష్మారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్, వెల్డింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ (సినర్జెమ్ సహకారంతో) లాంఛనంగా ప్రారంభించింది. అకాడమిక్ ఎక్సలెన్స్ విషయంలో ఇది ఒక చారిత్రక మైలురాయిని కాలేజీ సాధించింది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ డైరెక్టర్ జీ.ఎ.శ్రీనివాసమూర్తి, కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కాలేజీ ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.ఎ.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో శిక్షణ, పరిశోధన ప్రాముఖ్యతను ఏరోస్పేస్, డిఫెన్స్, మాన్యుఫ్యాక్చరింగ్‌తో సహా వివిధ పరిశ్రమలలో ఎన్‌డీటీ సాంకేతికతలు, వెల్డింగ్ టెక్నాలజీల ప్రాముఖ్యతను వివరించారు. నేడు ప్రారంభించిన సెంటర్ ఆఫ్ ఎక్సె లెన్స్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాలను అందించడానికి అంకితమైన ప్రయోగశాలలను స్థాపించడంలో ఎంఎల్ఆర్ఐటీ చొరవను



ప్రశంసించారు. ఇంజినీరింగ్ విద్యలో నాణ్యతకు ఎమ్ఎల్ఆర్ఐటీ నిరంతర నిబద్ధతపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఈ రోజు ప్రారంభించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై సరికొత్త ట్రెండ్స్‌పై పరిశ్రమ ఆధారిత శిక్షణ అందించి విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేసేందుకు దోహదపడింది. ఈ రకమైన సదుపాయం విద్యార్థి సంఘం కోర్ కంపెనీలలో ప్లేస్‌మెంట్‌లు సాధించడానికి కూడా సహాయపడుతుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు పుష్కలమైన అవకాశాలను అందించడానికి తమ కాలేజీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. డీఆర్‌డీఎల్ నుంచి క్రింది శాస్త్రవేత్తలు కూడా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. డాక్టర్ సివిఎస్ మూర్తి, శాస్త్రవేత్త 'హెచ్'-అసోసియేట్ డైరెక్టర్, డీఆర్ డీఎల్, డాక్టర్ ఎస్.కృష్ణ మోహన్, సైంటిస్ట్ 'ఎఫ్' - డిపిఏ అండ్ టెక్ సలహాదారు, డిఆర్ డీఎల్ జివి శివరావు, సైంటిస్ట్ 'జి'గ్రూప్ డైరెక్టర్, టీఎస్ అండ్ ఏపీ, ఎం. వెంకట్ రెడ్డి, సైంటిస్ట్ 'ఎఫ్'-హెడ్, ఎస్ ఈఈడీ, డాక్టర్ పి.మస్తానియా ఎస్‌సి 'ఎఫ్'- డిప్యూటీ టెక్ డైరెక్టర్, డీఓఈ బ్రిజ్జేష్ పటేల్, శాస్త్రవేత్త 'డి'-వెల్డింగ్ విభాగం, డీఓఈ బి.హరి ప్రసాద్, శాస్త్రవేత్త 'జి'-గ్రూప్ డైరెక్టర్, ఇంజి. డాక్టర్ కిషోర్‌నాథ్, శాస్త్రవేత్త 'జి'-ప్రాజెక్ట్ డైరెక్టర్, వేద మర్రి లక్ష్మణ్ రెడ్డి చైర్మెన్ ఎంఎల్ఆర్ఐటీ డాక్టర్ కె.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్ రెడ్డి మెకానికల్ విభాగం హెచ్ఓడీ, డాక్టర్ ఎం.సత్యనార్య గుప్తా, ఏరోనాటికల్ హెచ్ ఓడీ, జి.విజయ్ కుమార్ డైరెక్టర్ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్‌డీటీ (నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్) ల్యాబ్ అల్ట్రాసోనిక్ టెస్టింగ్, రేడియోగ్రాఫిక్ టెస్టింగ్, మాగ్నెటిక్ పార్టికల్ ఇన్‌స్పెక్షన్, లిక్విడ్ పెనెట్రాంట్ టెస్టింగ్ వంటి అధునాతన టెస్టింగ్ మెథడాలజీలను ప్రదర్శించింది. విద్యార్థులకు లోపాలను గుర్తించడంలో, మెటీరియల్ సమగ్రతను అంచనా వేయడంలో అనుభవాన్ని అందిస్తుంది. వెల్డింగ్ ల్యాబ్, అత్యాధునిక వెల్డింగ్ యంత్రాలు, ఉపకరణాలతో అమర్చబడి, షీల్డ్ మెటల్ ఆర్క్ వెల్డింగ్, గ్యాస్ మెటల్ ఆర్క్ వెల్డింగ్ మరియు టంగ్‌స్టన్ జడ వాయువు వెల్డింగ్‌తో సహా వివిధ వెల్డింగ్ ప్రక్రియలను నేర్చుకోవడానికి విద్యార్థులకు వేదికను అందించింది.



జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

- ఈసీఐఎల్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిసిన సునీతారెడ్డి
- తనను గెలిపించాలని వేడుకోలు



నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్‌ను మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా డివిజన్ నాయకులు నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంటు నుంచి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని పేర్కొన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు సునీతామహేందర్ రెడ్డిని కూడా అదే తరహాలో గెలిపించాలని కోరారు.

కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌లో..



కాప్రా డివిజన్ పరిధిలోని కుషాయి గూడ కూరగాయల మార్కెట్‌లో కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు, పావనీరెడ్డి, రాఘవరెడ్డి, సీతారామ్ రెడ్డి, అంజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,పెద్ది సీను నాగరాజ్ గారు ,అజీజ్ ,లింగం ,విట్టల్ ,ప్రవీణ్ ,నర్సింహ, పోచయ్య, అల్లూరియ్య, గోపాల్ యాదవ్, ఎస్ ఖరీం, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

నాచారంలో చలివేంద్రం ప్రారంభం



నాచారం బస్టాండ్‌లో తెలంగాణ ఎక్స్ సర్వీస్ మ్యాన్ అసోసియేషన్, ఎస్ఎస్ఎస్ యువసేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డి, ఎక్స సర్వీస్ మ్యాన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, వెంకటేశ్వర్ల, రవీందర్, సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, హరిదాస్, నాచారం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి, నాచారం డివిజన్ ఇన్‌చార్జి రఘుపతి రెడ్డి, రాజు, ప్రకాష్‌రెడ్డి, మహేష్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి,సునీల్ రెడ్డి, ఉమా, క్రాంతి, నరేష్, అశ్వద్ధామరెడ్డి, బాలు యాదవ్, రేవంత్, సుజాత ,చందు పాల్గొన్నారు.

నెమలి సురేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.వీ. నగర్ కాలనీ నాయకులు నెమలి అనీల్ కుమార్‌ను ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకుని పార్టీ కోసం పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి అన్నారు. శనివారం నెమలి అనీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ సంఘాల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. మల్లాపూర్ డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా కుటుంబం లాగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, సేవాదళ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులున్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కాప్రా

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయా ఫౌండేషన్ (యూఎస్ఏ) సౌజన్యంతో ఓ పేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేశారు. దమ్మాయిగూడకు చెందిన ఎరుకల అనుష్క అదే ప్రాంతంలోని సెయింట్ పాయిస్ డిగ్రీ కాలేజీలో బీబీఏ తృతీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి చనిపోవడంతో తల్లి కష్టపడి చదివిస్తున్నది. కాలేజీ ఫీజు కట్టలేని స్తోమత లేకపోవడంతో చదువు మానేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ప్రేరణ ఫౌండేషన్ ఫౌండర్ శరత్ సుదర్శి, సహృదయా ఫౌండేషన్ ఫౌండర్ బిందు తాడివాక ద్వారా రూ.25వేలు ఆర్థిక అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కోమటి రవి మాట్లాడుతూ.. ప్రేరణ వంటి స్వచ్ఛంద సంస్థలు పేద విద్యార్థుల కోసం, అందులోనూ అమ్మాయిలు, మహిళల కోసం ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సంతోష్, నాయకులు నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



- తోటకూర వజ్రేష్ యాదవ్, సుధీర్‌రెడ్డి
- ఇంటింటి ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం జవహర్ నగర్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కొబ్బరికాయలు స్వామి వారికి సమర్పించారు. అనంతరం ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, నాయకులు శంకర్ గౌడ్, సదానంద్, బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, కార్పొరేటర్లు నిహారిక గౌడ్, వేణు, శ్రీకాంత్, సాయి, నాయకులు కన్నయ్య రాజు, రాజు, శ్రావణ్ కుమార్, మనోధర్ రెడ్డి, వెంకటేష్, యూత్ అధ్యక్షులు వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగిడి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినీరెడ్డి శనివారం నాచారంలోని ఎరుకల బస్తీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేండ్ల క్రితం మల్కాజిగిరి నియోజక వర్గం నుంచి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక కూడా మల్కాజిగిరిని పట్టించుకోవడం లేదన్నారు. మల్కాజిగిరి అభివృద్ధిపై ఆయనకు చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడని తెలిపారు. 25 ఏండ్ల నుంచి ఇక్కడి ప్రజలతో వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రాగిడిని ఎంపీగా గెలిపించాలని కోరారు. అనంతరం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ.. రాగిడి లక్ష్మారెడ్డి తనను కార్పొరేటర్‌గా గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. తన ట్రస్టు ద్వారా పేదలకు విద్యా, వైద్యాన్ని అందిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ ప్రెసిడెంట్ మేకల ముత్యంరెడ్డి, మేడల జ్యోతి, మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి



- 22న జరిగే సీఎం సభను జయప్రదం చేయాలి
- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నెల 22న జరిగే సీఎం సభ స్థలాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని అంతాయిపల్లి రెవెన్యూ పరిధిలో ఈ నెల 22న జరిగే సీఎం సభకు లక్ష మందిని తరలిస్తున్నామని తెలిపారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతుండడంతో నూతన ఉత్సాహం జోష్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు, తూంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల అధ్యక్షుడు వైఎస్ గౌడ్, కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాలేష్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, దేవరశెట్టి రాజు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మురళి గౌడ్, రవీందర్ గౌడ్, శశిధర్‌రెడ్డి శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-మేడ్చల్

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మున్సిపల్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో కరపత్రాలు పంచుతూ బీజేపీకి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,నాయకులు సురేష్, ఆంజనేయులు, కిషన్, రాంబాబు, వినయ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ చికెన్ 21వ శాఖ ప్రారంభం



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లో కేబీఆర్ చికెన్ 21వ కొత్త శాఖ ప్రారంభోత్సవం సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ టీం కరాటే కళ్యాణి, బుల్లెట్ భాస్కర్, శాంతి స్వరూప్, నరేష్ హాజరై అలరించారు. కేబీఆర్ క్రిస్పీ చికెన్ సాధారణంగా కూల్ డ్రింక్స్, ఫ్రైస్‌తో పాటు క్రిస్పీ చికెన్‌కు ప్రసిద్ధి. ఇక నుంచి అల్వాల్ ప్రాంతాల్లోని ఆహార ప్రియులకు సేవలు అందించనుంది.

కాంగ్రెస్ పథకాలను అమలు చేస్తాం

- మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీతారెడ్డి

నవతెలంగాణ - బాలానగర్

పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, పాంచ్ న్యాయ పథకాలు అమలు చేస్తామని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి కూకట్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్ డివిజన్లలో కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత బంధు, రైతు నేస్తం వంటి పథకాలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విమర్శించారు. బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు గెలిచి కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం, శ్రీరంగం, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఏ,బీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు ఉన్నారు.

నిమ్స్‌లో ఆటోప్సీ సీఎంఈ



నవతెలంగాన-సీటీబ్యూరో

నిమ్స్ పాతాలజి విభాగం ఆధ్వర్యంలో autopsy cme కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాధినిర్ధారణ నిపుణులు డాక్టర్ సుందర హాజరయ్యారు. నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప జ్యోతి ప్రజ్వలన చేసి autopsy ప్రొసీజర్ వ్యాధి నిర్ధారణలో అమూల్యమైనదని ప్రారంభ ఉపన్యాసం చేసారు. బెంగుళూరులోని నింహాన్స్ పాతోలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ autopsy పద్ధతులు, శాంపిల్ కలెక్షన్ గురుంచి చెప్పారు. ఈ కార్యక్రములో నిమ్స్ పాతాలజి విభాగఅధిపతి డాక్టర్ రోషిని, డాక్టర్ మేఘ ఉప్పిన్, నిమ్స్ డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్ పాల్గొన్నారు. Autopsy CME దేశంలోని వివిధ మెడికల్ కాలేజీల పాతాలజి పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని విద్యార్థులు, విభాగ అధిపతులు, వ్యాధి నిర్ధారణ నిపుణులు పాలుగొన్నారు.

మూడో రోజు 7 నామినేషన్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి-7 పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడవ రోజు శనివారం రోజు 7 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నుండి ఈటెల రాజేందర్, ఈటెల జమున నామినేషన్లు పత్రాలు దాఖలు చేశారు. ప్రజా వెలుగు పార్టీ నుంచి లోగరి రమేష్, ధర్మ సమాజ్ పార్టీ నుండి బోయిన దుర్గాప్రసాద్ యాదవ్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పెండ్యాల సాయి వరప్రసాద్, పెసరి కాయల పరీక్షిత్ రెడ్డి, కంటే సాయన్న నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు.

మ్యాన్ హొూళ్లు..తెరిచాయి నోళ్లు...



- నెలరోజులు గడుస్తున్నా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు
- ప్రమాదాల బారిన ప్రజలు, వాహనదారులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వెరసి ప్రజల, వాహనదారుల పాలిట శాపంగా మారుతుంది. నెల రోజులు గడుస్తున్నా మ్యాన్ హొుళ్ల పైకప్పుల సమస్య పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్ ప్రాంతంలోని ప్రధాన రోడ్డు మధ్యలో మ్యాన్ హొూల్ పైకప్పు పాక్షికంగా పగిలిపోయి ప్రమాద భరితంగా మారింది. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, పాదాచారులు వాహన దారులు, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన లకు గురవుతున్నారు. స్థానికులే హెచ్చరిక రూపకంగా కర్రను పాతరు. ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతి నిధులకు చెప్పిన కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని స్థానికులు మండి పడుతున్నారు. సందిట్లో సడేమియా లాగా ఎన్నికల సాకుతో వారు తప్పించుకుం టున్నారని వారి పనితీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న వారి పనితీరులో మార్పు రావడంలేదన్నారు. రాత్రి వేళల్లో నిత్యం ప్రమా దాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ ఇందిరాగాంధీ విగ్రహం చౌరస్తా వద్ద నిత్యం భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు, సంచరిస్తుండ డంతో మూలమలుపు వద్ద మ్యాన్ హొూల్ పూర్తిగా కుంచించుకొని పోయి గుంతలాగా ఏర్పడింది. దీంతో వాహనదారులు, పాదా చారులు, ప్రమాదాల బారిన పడుతున్నారు. వ్యాపార సముదాయాలు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులు, కండ్లు తెరిచి మ్యాన్ హొూళ్ల మరమ్మత్తుల పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



'కిమ్స్'లో జాతీయస్థాయి రుమటాలజీ సదస్సు

- శని, ఆదివారాల్లో క్లినికల్ రుమటాలజీ కాన్ఫరెన్స్-2024
- దేశం నలుమూలల నుంచి 400 మంది రుమటాలజిస్టుల హాజరు



నవతెలంగాన-సీటీబ్యూరో

ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, లూపస్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు తదితర రుమటాలజీ సమస్యలకు ప్రపంచ వ్యాప్తంగా అనేక కొత్త రకాల చికిత్సా పద్ధతులు వస్తున్నాయని, వీటి గురించి రుమటాలజిస్టులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రోగులకు సాంత్వన కలిగించేందుకు ప్రయత్నించడం ముదావహమని కిమ్స్ ఆస్పత్రుల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగిన క్లినికల్ రుమటాలజీ కాన్ఫరెన్స్ 2024 (సీఆర్‌సీ 2024) ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశం నలుమూలల నుంచి 400 మందికి పైగా రుమటాలజిస్టులు ఈ సదస్సుకు హాజర య్యారు. రెండేండ్లకోసారి మాత్రమే నిర్వహించే ఈ సదస్సులో ప్రధానంగా అనుభవజ్ఞులైన రుమటాలజిస్టులు అత్యంత సంక్లిష్టమైన కేసులకు ఎలా చికిత్స చేశారన్న విషయాన్ని కేసుల వారీగా చర్చించిన తరువాత, తద్వారా సదస్సులో పాల్గొన్న అందరికీ ఈ తరహా కేసులకు ఎలా చికిత్స చేయాలన్న విషయాలను సోదహరణంగా వివరించారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వీరవల్లి శరత్ చంద్ర మౌళి, సీఆర్‌సీ 2024 సైంటిఫిక్ ఛైర్ డాక్టర్ మోలీ థాబా నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, యాంకైలోజింగ్ స్పాండిలైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్, వాస్కులైటిస్, బాల్య ఆర్థరైటిస్, అరుదైన రుమాటిక్ కండిషన్ల వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ట్రైనీల కోసం రుమటాలజీ క్విజ్ కూడా నిర్వహించారు. ఇది యువ రుమటాలజిస్టులకు వారి జ్ఞానాన్ని పరీక్షించడానికి ఆకర్షణీయమైన వేదికను అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళి మాట్లాడుతూ, "సీఆర్‌సీ 2024 విజయవంతం కావడం, దేశవ్యాప్తంగా ఉన్న రుమటాలజిస్టులు ఉత్సాహభరితంగా భాగస్వామ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ సదస్సులో హాజరైన అనుభవజ్ఞులైన రుమటాలజిస్టులు అందరూ తమ తమ విజ్ఞానాన్ని పదిమందితో పంచుకోవడం, అత్యంత సమస్యాత్మకమైన కేసుల గురించి చర్చించడానికి ఈ సదస్సు ఒక విలువైన అవకాశాన్ని కల్పించింది. ఇందులో ప్రధానంగా రుమాటిక్, కండరాల వ్యాధులపై అవగాహన పొందగలిగాము" అన్నారు. భారతదేశం లో రుమటాలజీ రంగాన్ని అభివృద్ధి చేయడానికి క్లినికల్ రుమటా లజీ కాన్ఫరెన్స్ 2024 ఒక ప్రముఖ వేదికగా తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపించింది. రుమటాలజీలో విజ్ఞాన భాగస్వామ్యం, వృత్తిపరమైన అభివృద్ధి సంప్రదాయాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్న సీఆర్‌సీ తదుపరి ఎడిషన్ కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్‌పాయి, ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర, పాండిచ్చేరి జిప్‌మర్ రుమటాలజీ విభాగాధి పతి, ప్రొఫెసర్ డాక్టర్ మోలీ థాబా, సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి రుమటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్రమౌళి, హైదరాబాద్ రుమటాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్లో శనివారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన 'విశ్వనాథ్ తివారి' తో కలిసి డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి " ప్రీ ప్రైమరీ" నుండి "1వ తరగతి" కి ప్రమోషన్ చేస్తూ... యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో "పట్టాలు " అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నూతన విద్యా విధానంతో ఆక్టివిటీ బేస్డ్(activity based) విద్యనంది స్తూ... మా పిల్లలకు సాధ్యం కానీ సబ్జెక్టు విషయాలను సులభ పద్ధతిలో తల్లిగా, టీచర్‌గా తాము శ్రద్ధ వహించి తమ పిల్లల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దిన టీచర్స్‌కి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడ లేని విధంగా ఆటపాటలతో అలరిస్తూ చక్కటి విద్యాబు ద్ధులు నేర్పించారని ప్రశంసలు కురిపించారు. డైరెక్టర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. చిన్నారుల పట్ల సమన్వయంతో ప్రేమ చూపుతూ వారి వయసుతో పాటు చక్కటి సంస్కారం వినయ విధేయతలు నేర్పించడంలో తమ పాఠశాల అధ్యాపక బృందం నిరంతరం శ్రమిస్తూ... నూతన విద్యా విధానంతో విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, యూకేజీ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలస్యంగా వచ్చారని పరీక్షకు అనుమతించని కాలేజ్ యాజమాన్యం

- ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు
- ఐదు నిమిషాల గ్రేస్ టైమ్ ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సమయ పాలన పాటించలేదని, లా పరీక్ష రాయడానికి వచ్చిన, ఫస్ట్ సెమిస్టార్ విద్యార్థులను పరీక్షకు అనుమతించని, కూకట్‌పల్లి సుమిత్ర నగర్‌లోని అనంత లా కాలేజ్ యాజమాన్యం... పరీక్ష రాయడానికి అనుమతి ఇవ్వకపోవడంతో పలువురు లా విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ ముగ్గురు పరీక్ష రాయకుం డానే వెళ్లడంతో.. కనీసం రెండు నిమిషాల సమయం ఆలస్యమైనా, విద్యార్థులను పరీక్షలకు అనుమతివ్వకపో వడం పై, ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు క్రాంతి రణదేవ్, ఇతర లా విద్యార్థులు, కనీసం ఐదు నిమిషాల గ్రెస్ పిరియడ్ కేటాయించి, పరీక్ష లు రాసే విద్యార్థులకు అనుమతించాలని కోరారు. పరీక్ష కేంద్రాలు ఏ విద్యార్థికి తమ సమీప ప్రాంతాల్లో ఉండవని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఉంటారు. అందులో ఎన్నికల కోడ్, నామినేషన్ ర్యాలీలు, ఇతర సమస్యలు ఉంటాయి కాబట్టి, ఐదు నిమిషాల ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించక పోతే, వారి విద్యా సంవత్సరం వృధా అవుతుంది. విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని, ఉన్నత విద్యా శాఖ ఆలోచించి, చర్యలు చేపట్టాలని లా పరీక్ష రాయడానికి వచ్చిన విద్యా ర్థులు కోరారు. విద్యార్థులను అనుమతిం చక పోవడం పై, అనంత లా కాలేజ్ ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా.. ఉన్న త విద్యా శాఖ నిబంధనల మేరకు, రెండు గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు, 1గంట 45 నిమిషాలకు, కాలేజీ గేటు మూసివేయడం జరుగుతుందని, అయి నప్పటికీ రెండు గంటల వరకు విద్యార్థులను అనుమతిం చడం జరిగిందని, తెలిపారు. విద్యార్థులకు కేటాయించిన సమయం మేరకు విద్యార్థులందరినీ అనుమతించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

రూ.52 లక్షల నగదు స్వాధీనం..





నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎన్నికల కమిషన్‌నియమావళి పాటించకుండా, సరైన ధ్రువ పత్రాలు చూపెట్టక పోవడంతో, రూ. 54 లక్షల 52 వేల 488 రూపాయలు నగదును, తరలిస్తున్న ఇటాచి క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ వాహనాన్ని, వాహనంలోని సెక్యూరిటీ సిబ్బందిని, కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని, నగదు స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలని, అల్లూరి కాంప్లెక్స్ వద్ద బాలానగర్ ఎస్ఓటీ, కూకట్‌పల్లి పోలీసులు సంయుక్తంగా, వాహనాల తనిఖీ నిర్వహిస్తుం డగా, ఎన్నికల నియమావళి అతిక్రమాణ కేసు నమోదు చేసుకుని, నగదు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇటాచి క్యాష్ మేనేజ్ మెంట్ సర్వీస్‌కు చెందిన సెక్యూరిటీ సిబ్బంది ఇద్దరు, మహ్మద్ ఖలీల్, నగేష్‌లను అదుపులోకి తీసుకుని విచారిం చారు. పలు ఏటీఎంలలో నగదు జమ చేసేందుకు తీసుకెళ్తున్నట్టుగా తెలిపారు. అయితే నగదుకు చెందిన ఎలాంటి పత్రాలు చూపెట్టకపోవడం తో,నగదు స్వాధీనం చేసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ కాంగ్రెస్ నాయకులు బికన్ షా పుట్టినరోజు సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డిని కలిసి, వారి ఆధ్వర్యంలో బర్తే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాసరెడ్డి బికన్ షాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిన షేక్ రఫీయ బేగం, 2వ డివిజన్ ఇన్‌చార్జి వీరబాబు, డివిజన్ ప్రెసిడెంట్ చందు, ప్రశాంత్, ఆదిరెడ్డి ఫణిగుప్త తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా...



- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ... వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను శనివారం తన నివాసం వద్ద కార్యాల యంలో పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి, పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడు అందుబాటు లో ఉంటానని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలన్నారు.

కబ్జా యత్నాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి మండలం, ఎల్లమ్మ బండలోని, రైతు బజార్ ఆనుకుని ఉన్న ఖాళీ స్థలం కబ్జాకు యత్నిస్తున్న వారిని, కూకట్‌పల్లి ఆర్ ఐ .శ్రీనివాస్ రెడ్డి అడ్డుకున్నారు. గత కొన్ని రోజులుగా రైతు బజార్ పక్కన ఉన్న సర్వే నంబర్ 336 లోని ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను రెవెన్యూ సిబ్బంది భగ్నం చేశారు. శనివారం రోజున జేసీబీ సహాయంతో మట్టి తొడుతూ రోడ్డు కోసం చదును చేస్తుండగా.. సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది, హుటా హుటిన అక్కడికి చేరుకుని, కబ్జాకు యత్నిస్తున్న వారిని హెచ్చరించి పంపించారు. మరోసారి ఇలాంటి ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని... కఠిన చర్యలు తప్పవని అధికారులు తెలియజేశారు.

బ్రాహ్మణులను అవమానపరచకండి

- శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బ్రాహ్మణులను అవమాన పరచడం హేయమైన చర్య అని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో సనాతన ధర్మంపై అన్యమతస్తులు కొన్ని వందల సంవత్సరాలుగా నానా రకాలుగా దాడు లు చేస్తున్నా ఇంకా సనాతన ధర్మం ఫరిడ విల్లుతుంది అంటే అందుకు కార ణం బ్రాహ్మణులే అని ఆయన అన్నారు. ఒక వివాహ తంతులో ఒక బ్రాహ్మణుని పలు రకాలుగా అవమానపరుస్తూ వైరల్ అవుతున్న వీడియో పట్ల గోగులపాటి కృష్ణమోహన్ స్పందించారు. అగ్రవర్ణాలుగా గుర్తించబడిన బ్రాహ్మణులు అణ గారిన వర్గంగా జీవిస్తున్నారని... రిజర్వేషన్ల పుణ్యమాని విద్యా, ఉద్యోగాలకు దూరమైన బ్రాహ్మణులు ముఖ్యంగా కులవృత్తి మీద ఆధారపడ్డ వారు జీవితం గడపడం చాలా దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. వీటికి తోడు సంఘంలో అవమానాలు ఎక్కువయ్యావని అన్నారు. సినిమాలు టీవీ సీరియల్‌లో బ్రాహ్మణు లను జోకర్లుగా చూపిస్తూ అవహేళన, అపహాస్యం చేస్తుండడమే ఆకతాయిలకు అవకాశంగా మారిందని, బ్రాహ్మణులపై కక్ష సాధింపు చర్యలు అవమానాలు ఇలాగే కొనసాగితే బ్రాహ్మణ అట్రాసిటీ కోసం న్యాయపోరాటం చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. పై సంఘటన పట్ల ఆవేదన వ్యక్తపరుస్తూ దోషులను గుర్తించి న్యాయపరమైన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఠాపురం దగ్గర నాగులపల్లి గ్రామం పెళ్లిలో జరిగింది.

కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు మరో షాక్

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి
- ద్వితీయ శ్రేణి నాయకులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల చూసి కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక పరంపర కొనసాగుతుంది. అయితే బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు మాత్రం పార్టీని విడకపో వడం విశేషం. ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం ప్రజలకు చేరవ అవ్వాలని తపనతో ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాలు అందజేయాలని లక్ష్యంతో పార్టీలు మారుతున్నారని తెలుస్తోంది. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీటు కోసం ప్రయత్నాలు ఇప్పటినుంచి ముమ్మరం చేసుకుంటున్నారని సర్వత్ర వార్తలు వినిపిస్తు న్నాయి. ఈ క్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్‌లోని నిజాంపేట్ కార్పొరేషన్, తోపాటు కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్టీని వీడుతున్నారు. మే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల వరకు ఎటువంటి పరిణామాలు జరుగను న్నాయో... వేచి చూడాల్సిందే...

శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్‌లు తంగా లక్ష్మారెడ్డి, కటకం జయరాం, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు సయ్యద్ రషీద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణగౌడ్, మీర్జా రషీద్ బేగ్ ముప్వ రవికిరణ్‌లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, పట్నంమహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ కొలను హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి సీఎం కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.



ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శనివారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విధంగా పలు శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శనివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వారు సానుకూలంగా స్పందించారు.

నవతెలంగాణ-దుండిగల్



నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల 13వ గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల 13వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు చీఫ్ జస్టిస్ వేణుగోపాల్ రావు, జెఎన్ టీయూహెచ్ డైరెక్టర్ ఆఫ్ యూనివర్సిటీ ఎక్జామినేషన్స్ డా.అరుణ కుమారి విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే భావి భారత భవిష్యత్తు ప్రదాతలనీ, ప్రతి ఇంజనీర్ దేశాభివృద్ధికి దిశా నిర్దేశకులని, ఇంజనీరింగ్ వ్యవస్థ లేకపోతే ఎలాంటి అభివృద్ధిని ఈ ప్రపంచం చూసేది కాదనీ అన్నారు. నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ అయినా ప్రతీ ఒక్క ఇంజనీర్ ఎంతో గొప్పగా ఎదిగి, ఈ ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ వేణుగోపాల్ రావు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జెఎన్ టీయూహెచ్ డైరెక్టర్ ఆఫ్ యూనివర్సిటీ ఎక్జామినేషన్స్ డా.అరుణ కుమారి మాట్లాడుతూ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల 13వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ మధ్య కాలంలో నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ పైన జరిగిన వివిధ రకాల వర్కుషాప్స్, కాన్ఫెరెన్సులు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఎంతో అభినందనీయమైన అంశాలు అని పేర్కొన్నారు. కార్పొరేట్ రంగంలో అందరికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, సృజనాత్మక, మంచి నైపుణ్యం కలిగిన ఇంజనీర్స్‌కి డిమాండ్ బాగ ఉంది అని, ఈ ప్రపంచంలో రాణించాలి అంటే ఉపాధి పొందడమే కాకుండా ఉపాధి కల్పనలో కూడా యువత పాత్ర ఎంతో ముఖ్యమని గౌరవ అతిథి ఆశిష్ చింతకాయల తెలిపారు. జక్కుల ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని, పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు అని కళాశాల చైర్మెన్ నర్సింహా రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో 13 వసంతలుగా విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యావంతులను తీర్చిదిద్దిన విద్యాసంస్థ నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలని, సాఫ్ట్వేర్ ఇంజనీర్స్‌గా, ఎంట్రప్రెన్యూర్స్‌గా, వివిధ విభాగాలలో విద్యార్థులను ఉత్తమంగా తయారుచేశాం అని కళాశాల సెక్రటరీ త్రిశూల్ రెడ్డి తెలిపారు. నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్నో ఉత్తమ కళాశాలలకు ధీటుగా ఎదుగుతూ అన్ని బ్రాంచులలో ఉత్తమ ఫలితాలను సాధిస్తూ తెలంగాణ రాష్టంలోనే ఉత్తమ కళాశాలగా ఎదుగుతుంది అని డైరెక్టర్ డా.ఏ.మోహన్ తెలియజేశారు. పట్టభద్రులైన ప్రతీ ఒక్క విద్యార్థిని అభినందిస్తూ అందరు ఎక్కడ ఉన్న మన దేశానికి తమవంతుగా సేవను చేయాలని, దేశ భవిష్యత్తు మార్గ నిర్దేశకులు ఇంజనీర్లని ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాధం తెలిపారు. అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ముఖ్యఅతిథి హైకోర్టు చీఫ్ జస్టిస్ వేణుగోపాల్ రావు చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్యార్థులు తమ తోటి విద్యార్థులతో కోలాహలంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్స్ డా.వెంకట్రావు, డా.బి.రామసుబ్బారెడ్డి, డా.శోభన్, డా.శైలేందర్ యాదవ్, వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీలు, పట్టభద్రులైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బోరబండ కంటెస్టెడ్ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తాండ్ర సరళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ& టనుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు వారు తెలియజేశారు.
నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కంటోన్మెంట్‌లో ప్రచార రథాలు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గ బై ఎలక్షన్ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ ప్రచార రథాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సంబంధించిన నివేదిత ఈ నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్న సందర్భంగా బోయినపల్లిలోని మర్రి రాజశేఖర్‌రెడ్డి కార్యాలయంలో ప్రచారరథాలకు ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.

జిల్లపల్లి నాగేశ్వరరావుకు ఓయూ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీ రింగ్ (ఇన్ఫర్మాటిక్స్) విభాగంలో డాక్టర్. వి.బి.నరసింహా పర్యవేక్షణలో "ఇంప్లిమెంటేషన్ ఆఫ్ డీప్ లేర్నిగ్ అండ్ కంప్రెషన్ టెక్నిక్స్ ఆన్ హెల్త్ కేర్ సిస్టం ఫర్ ఇంప్రూవ్డ్ డేటా స్టోరేజ్ ఎఫీసైన్సీ" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేసి నందుకు గాను జిల్లపల్లి నాగేశ్వర రావుకు ఓయూ పీహెచ్డీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఓయూ పరీక్షల విభాగం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులకు రుణపడి ఉంటానని, తన తండ్రి దివంగత జిల్లపల్లి ప్రసాద్ తన డాక్టరేట్ అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రొ.సుధ, ప్రొ.శ్యామల, ప్రొ.వెంకట్ దాస్, ప్రొ.సురేష్ కుమార్, ప్రొ.సుజాత, ప్రొ.హమీద్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు కుటుంబసభ్యులు జె.నాగేశ్వరరావును అభినందించారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత శనివారం మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్‌తో కలిసి నాలుగో వార్డులో బస్తీలలో కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ముదిరాజ్ బస్తీ, యాదవ్ బస్తీ, అం జనమ్మ కాలనీ, దోబీ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థిం చారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగి నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందిన సంక్షేమ కార్యక్రమాలను వివరిం చారు. కాంగ్రెస్ హయాంలో నిరు పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. గులాబీజెండాతోనే తెలంగాణ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని విన్నవించారు. మాజీ సభ్యురాలు నళిని మాట్లాడుతూ ఇతర పార్టీలు ఎన్ని డ్రామాలాడినా కంటోన్మెంట్ ప్రజలంతా బీఆర్ఎస్‌నే నమ్ముతున్నారని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు వినోద్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, రామ్మోహన్, సంతోష్, గణేశ్, ఆనంద్, హ్యాపీ టీమ్ సభ్యులు, మహేశ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మధుకర్

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ శనివారం బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ అధ్యక్షతన కాంగ్రెస్ చేరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధుకర్‌కు కాంగ్రెస్ కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకరితుడై తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అయితే తనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఇప్పటి పరిచయం కాదని, కొన్ని ఏండ్ల నుంచి పరిచయం ఉందన్నారు. మధుకర్‌తో పాటు భాస్కర్ ముదిరాజ్ శేఖర్ ముదిరాజ్ నర్సింగ్ సతీష్ భారతిరెడ్డి సిద్ధార్థ పాల్గొన్నారు.

చేనేతను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

పూజిత వినయ్

నవతెలంగాణ-బంజారాహిల్స్



జాతీయ చేనేత పట్టు వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన షరూ చేసిన సందర్భంగా మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత పూజిత వినయ్ అన్నారు. బం జారాహిల్స్ శ్రీనగర్ కాలనీలోని సత్యసాయిలో క్రాఫ్ట్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్-గుజరాత్ నేతృత్వంలో ఏర్పాటైన 6 రోజుల జాతీయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శనను శని వారం పూజిత వినయ్, నిర్వాహకులు జయేషోతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్ హ్యాండ్‌లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. దేశంలోని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమని ఆమె అన్నారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 25వ తేది వరకు జరిగే ఈ ప్రదర్శ నలో దేశంలోని 14 నగరాల నుండి చేనేత కారులు,చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉన్నాయని వివరించారు.

బాపూజీనగర్‌లో శ్రీ గణేష్ పర్యటన

నవతెలంగాణ-కంటోన్మెంట్



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ బాపూజీ నగర్‌లో శనివారం పర్య టించారు. కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని స్థానికులను కోరారు.

వారసిగూడలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఓయూ



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం నారా చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు శనివారం వారసిగుడ చౌర దగ్గర ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు పండ్లు మరియు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాలుబందు శ్రీనివాస్, సీనియర్ నాయ కులు మంద వెంకట్ స్వామి, బౌద్ధ నగర డివిజన్ ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని డివిజన్ల నాయకులు కలిసి పని చేయాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ బూత్ స్థాయి పార్లమెంట్ సమావేశాన్ని యూసుఫ్ గూడా చెక్‌పోస్ట్‌లోని మహమూద్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు, స్థానిక నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అజాహరుద్దీన్‌ను గెలిపించాలని ఎంత ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదని, అందువల్ల మరొకసారి సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని చేజారకుండా చూసుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మనలో మనకు ఎన్ని విభేదాలు ఉన్నా అందరం కలిసి పనిచేసి ఎంపీ స్థానాన్ని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.జూబ్లీహిల్స్ కంటెస్టడ్ ఎమ్మెల్యే అజాహరుద్దీన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎంతో కష్టపడి పని చేసినప్పటికీ ఎమ్మెల్యే సీటు కోల్పో యామని, అందుకు ప్రధాన కారణం నాయకులు మధ్య సఖ్యత లేకపోవడం వల్లనే అని, బూత్ ఏజెంట్లు సరిగా పని చేయలేదని అందుకే ఓడిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. అయితే ఎంపీ స్థానాన్ని గెలిపించుకోవాలంటే అన్ని డివిజన్‌లోని నాయకులు కలిసి పనిచేయాలని, అవసరమైతే పాదయాత్ర చేయాలని, అదేవిధంగా బూతు ఏజెంట్లు నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత తీసుకోవాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంటు సీటు గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అందరం కలిసి పని చేయాలని, విభేదాలు లేకుండా పని చేసి సికింద్రాబాద్ పార్లమెంటు సీటు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మా ట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల తీరుస్తానని, అందుకే నేను ఏ పార్టీలో ఉన్నా ఓటర్లు నా వెంటే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. శనివారం బూత్ కమిటీ సమావేశంలో నాయకులు విభేదాలు వీడి అందరు కలిసి ఒకే వేదికపై రావటం, నాకు అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ రాజకీయ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్, యువ నాయకుడు వెంకట్ యాదవ్, బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కార్పొరేటర్లు సిఎన్‌రెడ్డి, సంగీత యాదవ్, కంటెస్టెంట్ కార్పొరేటర్ భవాని శంకర్, ఉపేందర్‌రెడ్డి, మురళి గౌడ్ నాయకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

సుపరిపాలన విజన్‌కు కేరాఫ్ చంద్రబాబునాయుడు

- ఓయూలో ఘనంగా 74వ, పుట్టినరోజు వేడుకలు
- కేక్‌కట్ చేసి మొక్కలు నాటిన అభిమానులు

నవతెలంగాణ-ఓయూ



మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్ తొలి సీఎం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 74వ పుట్టినరోజు వేడుకలను శనివారం చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్, స్కూల్ ఆఫ్ సీబీఎస్ అధ్యక్షుడు ఓయూ పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తలారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుపరిపాలన విజన్‌కు కేరాఫ్‌గా చంద్రబాబు నాయుడు అన్నారు అయ్యారని, ఇక ఆరోగ్య పరంగా కూడా 74 ఏండ్లలో కూడా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారన్నారు. .నేటి యువ నేతలకు భావి పాలకులు అయిన ఒక ఉదాహరణ మార్గదర్శిని, టెక్నాలజీని ఒడిసి పట్టుకొని ఇటు యూత్‌కు ఉపాధి అవకాశాలు ఇస్తు ఆర్థికంగా రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన నేత చంద్రబాబు అని అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు ఆయన కృషి చొరవతో నేడు పార్టీ ప్రతిష్టాత్మకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసిసోయేషన్, స్కూల్ ఆఫ్ సీబీఎస్ అభిమానులు, నేతలు సతీష్‌గౌడ్, సాయిరామ్, సిహెచ్.గోపీ, వెంకట్ స్వామి, బి.గోపీ, నరేష్, అభిమానులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు టెస్ట్ నిర్వహిస్తే సహించేది లేదు

- తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయల నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసి

నవ తెలంగాణ-ఓయూ



పాలమూరు యూనివర్సిటీ పాలకవర్గం, అధికారులు కాంట్రాక్టు ఉద్యోగులకు టెస్ట్ నిర్వహించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిద్దామని తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయల నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసి డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీ 19న కాంట్రాక్టు ఉద్యోగులకు టెస్ట్ చేయాలని ఒక సర్క్యులర్ జారీచేసిందని దానిని ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయల నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసి నేతలు శనివారం ఓయూలో సమావేశం అయ్యి ఖండించారు. పాల మూరు యూనివర్సిటీ సర్క్యు లర్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు టెస్ట్ నిర్వహిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, గత 20 సంవత్స రాలుగా చాలీచాలని జీతాలతో నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా యూనివర్సిటీ అభివృద్ధిలో మమేకమై విధులను నిర్వ హిస్తున్న కాం ట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేవిధంగా ప్రయత్నాలు చేయకుండా కొందరి స్వార్థం కోసం టెస్ట్ నిర్వహిస్తామని సర్క్యులర్ తీసి ఉద్యోగులను అయోమయానికి గురి చేస్తావున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ టెస్ట్ అంశాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులకు ఎలాంటి హాని జరిగిన పాలమూరు యూనివర్సిటీ పాలక వర్గం, అధికారులే బాధ్యత వహించాలని, తెలంగాణా రా ష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ పక్షాన వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు యూని వర్సిటీ తీసుకున్న నిరంకుశ నియంతృత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. తెలం గాణా రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ చెప్పారు.

దృఢమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో సీఎంఏ పాత్ర కీలకం



అశ్విన్‌కుమార్ జీ దళవాడి

నవతెలంగాణ-బంజారాహిల్స్

దృఢమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) పాత్ర ఎనలేనిదని ఐసీఎంఏఐ అధ్యక్షుడు సీఎంఏ అశ్విన్‌కుమార్ జీ దళవాడి తెలిపారు. శనివారం అమీర్ పేటలో ఓ హెూటల్లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, విధాన నిర్ణేతలు, పరిశ్రమలు, కార్పొరేట్ ప్రపంచానికి సీఎంఏలు బలమైన శక్తిగా ఉన్నామనీ కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ పాత్ర పూర్తిగా రూపాంతరం చెందిందన్నారు. వ్యాపార కార్యకలాపాలలో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్నారని, సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి, కార్పొరేట్ అనుకూల విధానాలు, పథకాలను సూచించడానికి వీలు కల్పిస్తుందన్నారు. సీఎంఏలు తమ కార్యకలాపాలు, అంతర్గత నియంత్రణలు, పాలనా ప్రక్రియలు, రిస్క్ మేనేజ్‌మెంట్, నియంత్రణ వ్యవస్థల సమర్థత, ప్రభావాన్ని మూల్యాంకనం చేయడం ద్వారా సంస్థలకు సహాయం చేస్తున్నాయన్నారు. ఖర్చు, ధర, ఆర్థిక, పన్ను విధానాలు రూపొందించడం, పర్యవేక్షించడంతో పాటు సలహా ఇవ్వడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తున్నాయన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ ప్రాముఖ్యం చెందినదన్నారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్ తదితర క్లాస్-1సేవలతో సమానంగా 1978లో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ కాస్ట్ అకౌంట్స్ సర్వీస్‌ను ఏర్పాటు చేశారన్నారు.కంపెనీల చట్టం ప్రకారం..చట్టబద్ధమైనకాస్ట్ అకౌంటింగ్ రికార్డులను నిర్వహించడానికి, ఆడిట్ చేయడానికి సేవా రంగంతో పాటు కొన్ని పరిశ్రమలకు ప్రభుత్వం ఒక నిబంధనను ప్రవేశపెట్టిందన్నారు. ఆర్థిక, పర్యావరణ, సామాజిక సమతుల్యతతో నిలకడగా పని చేయడానికి వ్యయ ప్రయోజనాలతో వ్యాపార నమూనాలను రూపొందిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ 'ఆత్మ నిర్భర్ భారత్'కు మద్దతు ఇవ్వడంలో సీఎం ఏలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఐదు ట్రిలియన్ యూఎస్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధనకు ఇవన్నీ అవసరమన్నారు. కాల క్రమేణా ఈ వృత్తిలో సానుకూల మార్పు వచ్చిందని, సీఎంఏలు దేశ నిర్మాణంలో భాగ స్వాములుగా మారారన్నారు. కర్మాగా రాల్లోని కాస్ట్ అకౌంటెంట్ల నుంచి బోర్డ్ రూమ్‌లలోని మేనేజ్‌మెంట్ అకౌంటెం ట్‌లకు మారుతోందని తెలిపారు. పన్నులు, కార్పొరేట్ చట్టాలు, మధ్యవర్తిత్వం, దివాలా, వాల్యుయేషన్, సోషల్ ఆడిటింగ్, ఇం డిపెండెంట్ డైరెక్టర్‌షిప్, బ్యాంకింగ్, బీమా వంటి రంగాల్లో ఇప్పుడు సీఎంఏలు పని చేస్తున్నందున మా వృత్తికి అనేక మైలురా ళ్లు కూడా ఉన్నాయన్నారు. చాలా వ్యాపారా లు పెద్ద అంతరాయాలు (అస్థిరత, అనిశ్చితి, సంక్లిష్టత, అస్పష్ట త)ను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వీరు ఎంఎన్సీలు, ప్రయివేట్, ప్రభుత్వ రంగాలలో చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, డైరె క్టర్ ఆఫ్ ఫైనాన్స్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జనరల్ మేనేజర్, ఫైనాన్స్ మేనేజర్ తదితర ఉన్నత మేనేజ్‌మెంట్ పదవులను కలిగి ఉన్నార న్నారు. ప్రభుత్వ ప్రయి వేట్ రంగం, బ్యా ంకింగ్, ఫైనాన్స్ సెక్టార్, డెవలప్‌మెంటల్ ఏజెన్సీలు, విద్య శిక్షణ, పరిశోధన, సర్వీస్, పబ్లిక్ యుటిలిటీ సెక్టార్‌లో సీఎంఏ లకు చాలా డిమాండ్ ఉందన్నారు. కొత్త లక్ష్యాలు, సాధనాలు, కోర్సులను పరిచయం చేయ డం ద్వారా పాఠ్యాం శాలను అభివృద్ధి చేయడం అవసరమన్నారు. ఇనిస్టిట్యూట్ తన విద్యార్థుల కోసం 'ఎస్ఏపీ సర్టిఫి కేషన్', 'మైక్రో సాఫ్ట్ సర్టిఫికేషన్', కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ సర్టిఫి కేషన్', 'ఈ-ఫైలింగ్' రూపంలో ఆన్‌లైన్ ఉపాధి, టెక్నో-స్కిల్ శిక్షణా సౌకర్యాలను విజయవంతంగా ప్రారంభించిందని చెప్పారు. పదిహేను నెలల ప్రాక్టికల్ శిక్షణను తప్పనిసరి చేశామ న్నారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్‌లో బిజినెస్ డేటా అనలిటిక్స్, బిజినెస్ కమ్యూనికేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్టార్ట్-అప్‌లు, రిస్క్ మేనేజ్‌మెంట్‌ని కూడా ప్రవేశపెట్టా మన్నారు. ఐసీఎంఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ఏవీఎస్ఎన్ మూర్తి, ఐసీఎంఏఐ చైర్‌పర్సన్ హైదరాబాద్ చాప్టర్ సీఎంఏ హిమ విద్యా సనగవరపు తదితరులు పాల్గొన్నారు.

మోత్కుపల్లి నరసింహులుకు అస్వస్థత

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు తీవ్ర అనారోగ్యనికి గురై బేగంపేటలోని వెల్నెస్ చేరారు. వైద్యులు అత్యవసర వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం ఏమీ లేదని, నాలుగు రోజులు రెస్ట్ సరిపోతుందని డాక్టర్లు చెప్పినట్లువారు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్, కృష్ణయ్య ఆస్పత్రిలో నరసింహులును పరామర్శించినట్లు తెలిపారు.

ఫోర్జరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి బాధితుల ఫిర్యాదు

నవతెలంగాణ-బంజారాహిల్స్



బాలాపూర్ మండలం బడంగ్‌పేట మున్సిపాలిటీలోని అల్మాస్‌గూడ పలువురు ఫోర్జరీ చేసి భూమిని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన బాధితుడు చాడ రమేష్ చందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ వినాయక హిల్స్ కాలనీలో సర్వే నంబర్ 94, 95, 96, 97, 103లో దాదాపు నాలుగు ఎకరాల స్థలానికి జీపీఏ హెూల్డర్‌గా ఉన్నారు. ఈ స్థలంలో ఏర్పాటయిన వెంచర్‌లో ప్లాట్ నెంబర్ 550లోని 300 గజాల స్థలాన్ని ఇటీవల చాడ రమేష్ చందర్‌రెడ్డి, అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న మరో వ్యక్తి మోహన్‌రెడ్డి అనే విక్రయించాడు. అయితే ఆయా స్థలంపై కొందరు ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి వేరొకరికి అమ్మినట్లు సమాచారం.దీంతో ఈ విషయాన్ని విచారించగా సుగుణకుమారి అనే మహిళ పేరుతో బోగస్ పత్రాలు తయారు చేయడంతో పాటు ఆమె లేకుండానే స్థలాన్ని అమ్మేశారని గుర్తించిన రమేష్ చందర్‌రెడ్డి కోర్టును ఆశ్రయించారు. అనంతరం కోర్టు స్టే విధించింది. అయితే కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఫోర్జరీ పత్రాలతో స్థలాన్ని విక్రయించిన వ్యవహారంపై విచా రణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఇటీవల మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోకపోవడంతో వనస్థలిపురం ఏసీపీకి కూడా ఫిర్యా దు చేశారు. ఐతే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకో లేదని, సివిల్ మ్యాటర్ అంటూ ఫోర్జరీ కేసు పెట్టకుండా తాత్సారం చేస్తున్నారని, ఎన్నిసార్లు వెళ్లినా కనీస విచా రణ సైతం చేయకుండా తమకు అన్యాయం చేస్తున్నా రని బాధితుడు రమేష్‌చందర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి శనివారం జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్‌రెడ్డి ఆశ్రయించారు. అనంతరం సీఎంవో కార్యాలయం సిబ్బందికి ఫిర్యాదును అందజేశారు. ఇటీవల ముఖ్యమంత్రికి ఈ సమస్యపై రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేశామని, దీనికి తోడు నేరుగా ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వెళ్లేందుకు వచ్చామని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫోర్జరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రాజ్యాంగ హక్కులను కాలరాసే ఎన్డీయే కూటమికి ఓటమి తప్పదు

- గిరిజన శక్తి అధ్యక్షులు

నవ తెలంగాణ-బంజారాహిల్స్



కార్పొరేట్ కంపెనీల కోసం దేశవ్యాప్తంగా ప్రజలకి చ్చిన అనేక హామీలను తుంగలోకి తొక్కి ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తున్న మతతత్వ పార్టీ బీజేపీ, ఎన్డీయే కూటమి ఓటమి తప్పదని గిరిజన శక్తితో కలసి తన మద్దతునూ ప్రకటిస్తున్నానని మాజీ మంత్రి రవీం ద్ర నాయక్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు చేశారు. ఈ సమావేశంలో గిరిజన శక్తి అధ్యక్షులు శరత్ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వన్ నేషన్, వన్ కానిస్ట్యూషన్ అనే సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్న బీజేపీ పార్టీ బంజా రాలను,లంబాడీలను ఒక్కో రాష్ట్రాల్లో ఒక్కో తెగలో ఎందుకు ఉంచారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేయగా తనకూ ఆ పార్టీలో సమా ధా నం చెప్పా లేదన్నారు. నూతన పార్లమెంటు భవన, రామ మందిర ప్రారంభోత్సవనికి మొదటి గిరిజన మహిళా రాష్ట్రపతిని ఆహ్వానించలేదని అందుకే ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి ఇందిరా గాంధీ హయంలో ఎస్సీ రిజర్వేషన్ అమలు చేసుకున్న విధంగానే ఇప్పుడు ఆ పార్టీ జాతీయ,రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి అభిప్రాయాలు చెప్పేందుకు ప్రయత్నం ము మ్మ రం చేసుకొని తమ హక్కులను సాధిం చుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్య క్షురాలు అనూష, గౌరవ అధ్యక్షులు సుబ్బు నాయక్, రమేష్ రాథోడ్, నరేందర్ పవర్, సతీష్ ,కిషోర్ మౌలాల్ తదితరులు పాల్గొన్నారు.

వార్షిక ఆదాయాలను ప్రకటించిన ఓకే ప్లే ఇండియా లిమిటెడ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్లాస్టిక్ మౌల్డ్ ఫర్నిచర్, అవుట్‌డోర్ ప్లే ఎక్విప్‌మెంట్స్, పాయింట్ ఆఫ్ పర్చేజ్ ఉత్పత్తులు, ఆటోమోటివ్ కాంపో నెంట్లు, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తిలో నిమగ్నమై ఉన్న ప్రముఖ సంస్థ ఒకే ప్లే ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో దాని త్రైమాసికం, సంవత్సరానికి సంబంధించిన బలమైన ఆదాయాలను ఈ ప్రతినిధులు శనివారం బంజారా హిల్స్‌లోని కార్యాలయంలో ప్రకటించి ప్రసం గించారు. వారు మాట్లాడుతూ ఇటీవల,కంపెనీ 1:10 నిష్ప త్తిలో కంపెనీ ఈక్విటీ షేర్ల విభజనను అమలు చేసిందని, అలాగే సంస్థ ఆధ్వ ర్యంలో ఒప్పందానికి ముఖ్యమైన ప్రాముఖ్యత ఉందని కేవలం కంపెనీకి మా త్రమే కాకుండా దేశానికి కూడా వాయుకాలుష్యం అనేది ప్రజారోగ్యం, పర్యా వరణంపై గణనీయమైన హానికరమైన పరిణామాలను కలిగిస్తుందన్నారు. శ్వాసకోశ వ్యవస్థలు, హృదయనాళ ఆరోగ్యం, మొత్తం జీవన నాణ్యతపై ప్రభావం చూపడంతోపాటు, ఎలివేటెడ్ లెవెల్స్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ యువతకు, భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తుందన్నారు.

ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్



బన్సీలాల్‌పేటలో స్థలసందర్శన వాయిస్ ఆఫ్ హెరిటేజ్ ప్రోగ్రామ్, స్టెప్ వెల్ పర్యటనలో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ , జి.వి.ఎస్.సూర్యనారాయణ మూర్తి, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మెన్ వేదకుమార్‌లు మణికొండ మెట్లబావి వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనిని అభినందించారు. ఈసందర్భంగా వారు శనివారం మెట్ల బావి దగ్గర మాట్లా డు తూ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో దాని ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రాజెక్ట్ వివరాలపై వారిని అం దించారు. ఈ సందర్భంగా డా.వసంత్ శోభ కూడా మెట్ల బావి చారిత్రక ప్రాముఖ్యతపై వెలుగునిస్తూ సంక్షిప్త ప్రసంగం చేశారు. స్థానిక కమ్యూనిటీకి చెందిన సీమ తన అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ప్రాజెక్ట్ విజ యంలో సంఘం ప్రమేయం కీలక పాత్రను నొక్కి చెప్పింది. ఆర్.ఇందిర కొల్లితో పాదయాత్ర ముగిసింది. భారత పురావస్తుశాఖ రిటైర్డ్ డైరెక్టర్ శ్రీతాహెర్, ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ నుండి శోభాసింగ్‌తో సహా వివిధ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంపై వారి అభిప్రాయలు, చర్చలు, లోతు ఆలోచనలు, పంస్పర అభిప్రాయ మార్పిడికి దోహదపడింది. భారతి హెూల్లికేరి, ఐఎఎస్, తెలంగాణ హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ వేరే కార్యక్రమం రాలేకపోయినా, కార్యక్రమం విజయవంతం కావాలని ఆమె తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ తరాలకు సాంస్కృతిక సంపదపై అవగాహన, పరిరక్షణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుని ఐసీఓఎంఓఎస్ డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సంయుక్తంగా జెబిఆర్ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సహకారంతో నిర్వ వాయిస్ ఆఫ్ హెరిటేజ్ కార్యక్రమం నిర్వహించారు. బావిని ఆదర్శప్రాయంగా పరిరక్షించి, సంరక్షిస్తున్నందుకు గండి పేట సంక్షేమ సంఘం రాజశ్రీ నిర్వాహకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసేవకే జీవితం అంకితం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రజా సేవకే జీవితం అంకితమని ప్రముఖ సంఘసేవ కుడు, వ్యాపారవేత్త ప్రకాష్ జైన్ పేర్కొన్నారు. జాంబాగ్-కాంగ్రెస్ ఇన్‌చార్జి సికే మూర్తి ఆయనను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ జైన్ మాట్లాడుతూ నిరంతరం సమాజ సేవ చేస్తూ పేద బడుగువర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. జాంబాగ్ పాటు గోషామహల్ నియోజకవర్గంలో ప్రజాసేవా చేసేందుకు ముందుంటానన్నారు.

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సం దర్భంగా శనివారం అంబర్‌పేట నియోజక వర్గంలో ఏదెల్లి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ అధికార ప్రదినిధి కిరణ్ కుమార్, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు సత్య నారాయణ, పరుశురాం, దశరథ్, ఓ.వెంకటేశ్, అశోక్ గౌడ్, భిక్షపతిచారి,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతిని పూర్తి చేయాలి



- ఇతరులకు ఇబ్బందులు కల్గించొద్దు
- నిర్వాహకులు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సీపీ సమన్వయ సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హనుమాన్ జయంతిని ప్రశాంతవాతావణంలో పూర్తి చేయాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమాన్ జయంతిని పురష్కరించుకుని నిర్వహించే ర్యాలీ సందర్భంగా ర్యాలీ నిర్వాహకులు, ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులతో బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అన్ని శాఖలు కలిసి సమన్వయంతో హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి హైదరాబాద్ నగరంతో పాటు సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ అధికారులతోపాటు బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, ఫైర్ సర్వీసెస్, ఎలక్ట్రిసిటీ, ఆరోగ్య, రవాణా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. హనుమాన్ జయంతి జండుగను, ర్యాలీని శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. ఊరేగింపుల ప్రారంభ సమయానికి సంబంధించి కొన్ని అంశాలు చర్చించినారు, డీజేను ఉపయోగించకుండా ఉండటం, ఫైర్ క్రాకర్లు పేల్చడం, బాటసారులపై కలర్స్ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా మారుణా యుదాలు తీసుకెళ్లడం నిషేధించాలన్నారు. రెచ్చగొట్టే నినాదాలు, ప్రసంగాలు, పాటలు, రెచ్చగొట్టే బ్యానర్‌లను ప్రదర్శించడం చేయకూడదని తెలిపారు. పరిమిత సంఖ్యలో వాహనాలను ఉపయోగించాలన్నారు. సాధారణ ప్రజలకు ఎలాంటి ఆటంకం కల్గకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాల వినియోగించకూడదన్నారు. సోషల్ మీడియాలో పుకార్లు, రెచ్చగొట్టే పోస్టులు, ఫేక్ మెసేజ్‌లు మొదలైన వాటిని వ్యాప్తి చేయవద్దని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. హనుమాన్ జయంతీ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం అందరు కలసి ప్రధాన యాత్ర కొనసాగే దాదాపు 12.2 కిలోమీటర్ల మార్గాన్ని పరిశీలించారు. మన్వయంతో ముందుకెళ్తామని కోరారు. ఈ సమావేశంలో అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కార్ఖానాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని కార్ఖానాలో వార్డ్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మె ల్యే తాను మల్కాజగిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డినీ గెలిచిన వెంటనే ఇందిరమ్మ స్ఫూర్తితో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో, సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా నని హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఓయూ టెక్నాలజీ కళాశాలలో అంబరాన్నంటిన టెక్నోస్మానియా సంబరాలు





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో జరుగుతున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ-2024 లో మూడో రోజు డిపార్టుమెంట్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో టెక్నో ఫార్మా -2024ను హెూటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో టెక్నో హాస్పిటాలిటీ - 2024ను ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమంలో టెక్నో ఫార్మాలో యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ లిమిటెడ్ ఎం.డి.రాజమౌళి ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్రీన్ ఫార్మా అనే అంశంపై మాట్లాడా రు.టెక్నో హాస్పిటాలిటీ ప్రిన్సిపాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ రీసెంట్ ఇన్నోవేషన్స్ ఇన్ ప్రాసెస్ ఇంజినీరింగ్ అండ్ అండ్ న్యూట్రిషన్ ఆఫ్‌ఫుడ్ అనే అంశంపై మాట్లాడారు. వివిధ విభాగాల ఆధ్వర్యంలో సమాంతరంగా ఒకే సారి డిబేట్, క్విజ్, దాండియా లాంటి కార్యమాలు నిర్వచించారు. సాయంత్రం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓఎస్డీ ప్రొ. రెడ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. చైల్డ్ మూవీ ఆర్టిస్ట్ అహన పాల్గొన్నారు. ఈ మూడు రోజులుగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. తరువాత విద్యార్థులు డిజె డాన్సులతో టెక్నోస్మానీయా ను అంబరాన్ని తాకే లా హెూరెత్తించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ. చింత సాయిలు, కన్వీనర్ ప్రొ. ఎస్.శ్రీను నాయక్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.వి. రమేష్ కుమార్, హెడ్ డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ప్రొ. వి.వి.బసవ రావు, ప్రొ.బి.రాజం, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ డా.ఎ.పరశురామ్,డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా.వి.భాస్కర్, డా.కె.శ్రీనివాసులు, డా. ఎస్. అనిత, డా. ఎ. కవిత, డా. ధీరజ్, ఆర్.రేణు, స్టూడెంట్ కోఆర్డినేటర్ లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి. అఖిల,ముకేష్, జె.సాహిత్య, ఎం.సూరి దుర్గ, ఎం.అరవింద్ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను మాదిగలు భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు గణేష్ మాదిగ పిలుపునిచ్చారు. శని వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు వెంకటేష్,రమేష్ మాదిగలతో కలిసి చలో నాగర్ కర్నూల్ పోస్టర్లను ఆవిష్కరించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూనాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 50 వేలకు పైగా మాదిగల ఓట్లు ఉన్నాయని, మాదిగల అస్తిత్వాన్ని కాపాడాలని, బహుజన బతుకులలో వెలుగు నింపడానికి తనకంటూ ఎలాంటి స్వార్థం లేకుండా ఐపిఎస్, అడిషనల్ డీజీపీ ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రవీణ్ కుమార్ కు మూడు లక్షల పైచిలుకు ఉన్న మాదిగలు లక్షపై చిలుకు మెజారిటీ ఇవ్వాలని కోరారు. పది లక్షల మంది విద్యార్థుల భవితలకు బాట వేశారని, తెలంగాణ గురుకులాల కార్యదర్శిగా అణగారిన వర్గాల పిల్లల అక్షర జ్ఞానం కోసం కృషి చేశారని, గురుకులాల ద్వారా విద్యార్థుల ప్రతిభను ఎవరెస్టు శిఖరానికి చాటి చెప్పి ప్రపంచానికే తెలియజేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని, గత మూడు దశాబ్దాలుగా మాదిగ లను రాజకీయంగా అణచివేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కురుమయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు సందీప్ మాదిగ, మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నవీన్ రాజ్, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ మాదిగ పాల్గొన్నారు.

కాంగ్రెస్ డివిజన్ కోఆర్డినేటర్‌గా శరగడం నర్సింగరావు నియామకం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియో జకవర్గ, గాజులరామారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ నాయకులు శరగడం నర్సింగరావు నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం ఆయన మేడ్చల్ మల్కాజగిరి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ల చేతుల మీదుగా నియామక పత్రం తీసుకున్నారు. ఏర్పాటుచేసిన సమావేశంలో శరగడం నర్సింగ్‌రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేసినందుకు తన సేవలను గుర్తించి ఈ పదవి అప్పజెప్పారన్నారు.ఈ పదవి తనకు మరింత బాధ్యత పెంచిందని కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా అంకిత భావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. మల్కాజగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నా రు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నర్సారెడ్డి భూ పతి రెడ్డి, పార్టీ అధి నాయక త్వానికి, కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HON' BLE PRINCIPAL JUNIOR CIVILJUDGE, R,R, DIST AT: HAYATHNAGAR O.S.No.234 OF 2024

Between:
Pallgutta Ram Reddy, S/o.Late Pallgutta Narsimha Reddy, aged about 40 yrs, Occ: Labour, R/o.H. No.1-40, Kuntloor Village, Abdulla purmet Revenue Mandal, Ranga Reddy District, T.S. & Others. ...Plaintiffs

AND

1.The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2.All concerned. ...Defendants

To,
All concerned
Know all men by these presents that the plaintiffs Pallgutta Ram Reddy & others had filed the above suit against the The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, and All concerned for declaring them as legal heirs of deceased Late Pallgutta Bharathamma, Vide O.S.No.234 of 2024 on the file of the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayath Nagar and the same is posted **to 29-04-2024.** So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.

G. Sathya Veer Reddy, Akki Shekar, Advocates
H.NO.16-1-30/A/29, Saidabad Colony, HYDERABAD-500 059. Cell: 9866211402

BEFORE THE DISTRICT CONSUMER DISOUTES REDRESSAL COMMISSION HYDERABAD E.A.No. 10 OF 2024 IN C.C.NO. 208 OF 2023

Between.
Mr.Eijaz Ahmed Khan ...Petitioner/Complainant
And
1.Ahmed Constructions rep.by Ahmed Wasi Uddin S/o Ahmed Razi Uddin And 2 others ...Respondants/Opposite Parties
To
Ahmed Construction rep.by Ahmed Wasi Uddin S/o Ahmed Raziuddin H.No: 9-4-51/22, Hakeempet, Tolichowki, Shaikpet, Hyd-5000 08
Please take notice that the Petitioner herein had filed E.A.No. 10 of 2024 in C.C.No. 207 of 2023 before the Honourable District Consumer Disputes Redressal Commission-1,Nampally, Hyderabad and the case is posted for your appearance on dated 6th May 2024. If you fail to appear on this date, then the Honourable commission would pass appropriate orders against you as per procedure of law.
(BY THE ORDER OF THE HONOURABLE DIST.CONSUMBER DISPUTE REDRESSAL COMMISSION. HYDERABAD)
FASULTANA. ADVOCATE
20-3-779, JALALKULCHA, SHAHGUNI, HYDERABAD, Phone no. 9390303423

మహరాజ శ్రీ తాడేపల్లిగూడెం స్పెషల్ ఆఫీసర్ ఆఫ్ టీఎన్సీ / ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
E.A.20/2024, E.A 24/2023
EP.NO.99/2010 ATC 80/2000
1.వెదుళ్ళ సత్యవతి (డైడ్ 22.08.2021)
2. చెరుకూరి కనకదుర్గ ...పిటీషనరు/2వ క్లైమెంటు
AND
1. ఎస్.వి.వి.యమ్. రాఘువాదేవి ...1వ రెస్పాడెంటు
2. వెదుళ్ళ ఆంజనేయులు ...2వ రెస్పాడెంటు
3. వెదుళ్ళ హిమవాణి (డైడ్) ...3వ రెస్పాడెంటు
4. వెదుళ్ళ శ్రావణి ...4వ రెస్పాడెంటు

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో 4వ రెస్పాడెంటు అయిన వెదుళ్ళ శ్రావణి తండ్రి (లేటు) వెదుళ్ళ నరసింహారావు, హిందూ, స్త్రీ, 21సం॥లు, ఉద్యోగం : డోర్ నెం.3-98-2/2, గండిమైసమ్మ క్రాస్ రోడ్డు, కుబ్బుల్లా పూర్, దుండిగల్ పోస్టు, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం వారు నోటీసులు తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున, పైన తెలిపిన శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపర చగలందులకు ఆర్డరు వెసినందున 4వ రెస్పాడెంటు అయిన మీరు ది.6.5.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెల్పిన కోర్టునకు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరుఅయి మీ యొక్క ఆక్షేపణలు తెలియపరుచుకొనగలరు. అట్లు గాని యెడల మీరు పరోక్షంగా తీర్మానించబడుదురని ఇందు మూలముగా మీకు తెలియపరచడమైనది.

//కోర్టు వారి ఆర్డరు ప్రకారం//

తాడేపల్లిగూడెం
తేది: 20.04.2024.

చిత్తగించవలెను
పిటీషనర్/2వ క్లైమెంటు
తరుపు న్యాయవాది.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Banothu Santhosha, W/o Banothu Ravinder** aged about 35 years, Occ: Housewife, R/o H.No. 7-47, Pallagattatanda, Janangam, Narayanpur, Yadadri, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Sale Deed Doct. No. 1995/2024 dated 29- 02-2024, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of her claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Smt. Banothu Santhosha, W/o Banothu Ravinder and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing 3-4-137 (PTIN No. 1060301020), admeasuring 50.0 Sq. Yds or equivalent to 35.73 Sq.Mtrs with a plinth area of 500.0 Sft., roofed with RCC, in Part of Sy.No. 378/E, Part of Sy.No. 378, situated at Attapur Village, GHMC, Rajendranagar Circle, Ranga Reddy District, Telangana State, and Bounded as follows:
Neighbour's Property 30'0 Wide Road
SOUTH:
NORTH:
:
EAST : Portion of Property House No. 3-4-136, 3-4-137 & 3-4-138
WEST: 20'0 Wide Road

For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
Shiva Shakti, H.No. 8-2-684/3, Plot No. 80, Road No. 12, Near GHMC Ward Office, Ministers Colony, Banjara Green Colony, Hyderabad, Telangana 500034

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT:MALKAJGIRI O.S.No.279 OF 2024

Between :
Lanka Devendranath & others ...Plaintiffs
And
The Thasildar & another ...Defendants
To
All Concerned
The Plaintiffs above named have filed the above suit for Declaration to declare that the Plaintiffs are legal heirs of deceased Late Smt. Lanka Lalitha Bai, and for that reason, you are hereby called upon to be present in person or through your counsel duly instructed **on the 24 th day of April, 2024 at 10-30 a.m.** before the said Court, failing which the above Suit will be decided against you.
//BY ORDER OF THE COURT//
V.Manoj Kumar, Advocate,
Office at No.2-4-36/E, Plot No.12, Road No.9, New Nagole Colony, Hyderabad – 35. 99480 98503

BEFORE THE DISTRICT CONSUMER DISOUTES REDRESSAL COMMISSION HYDERABAD E.A.No. 9 OF 2024 IN C.C.NO. 207 OF 2023

Between:
Mir Ishaq Ali ..Petitioner/Complainant
And
Ahmed Wasi Uddin S/o Ahmed Razi Uddin And 2 others ..Respondants/Opposite Parties
To
Ahmed Construction rep by Ahmed Wasi Uddin S/o Ahmed Raziuddin H.No: 9-4-51/22, Hakeempet, Tolichowki, Shaikpet, Hyderabad 5000 08 Please take notice that the Petitioner herein had filed E.A.No. 9 of 2024 in C.C.No. 207 of 2023 before the Honourable District Consumer Disputes Redressal Commission-I,Nampally, Hyderabad and the case is posted for your appearance on dated 6th May 2024. If you fail to appear on this date, then the Honourable commission would pass appropriate orders against you as per procedure of law
(BY THE ORDER OF THE HONOURABLE DIST.CONSUMBER DISPUTE REDRESSAL COMMISSION. HYDERABAD)
FASULTANA. ADVOCATE
20-3-779, JALALKULCHA, SHAHGUNI, HYDERABAD, Phone no. 9390303423

IN THE COUORT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR O.S.NO.214 OF 2924

Between:
1).Smt.Yasmeen Durdana & another ...Plaintiffs
AND
(1).Sama Dhanpal Reddy, S/o. Yadi Reddy, aged about 36 yrs, Occ: Business, R/o.H.No.9-18, Umarkhanguda Village, Abdulla purmet Mandal, Ranga Reddy Dist
(2).All Concerned ...Defendants
To,
All Concerned D-2
Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Sir Late Mohammed Akheelu Rahaman, who died **on 31-05-2019** and further declare that the Plaintiffs are the owners and possessor of the suit Schedule Property house site open plot bearing No.166, admeasuring 200 Sq yards, in Sy Nos. 975,978,930,934,9228931, situated Gramapanchayat, Abdulla purmet at Koheda Village Revenue Mandal, & (Formerly Hayathnagar Revenue Mandal, under Turkayamjal Municipality, Ranga Reddy District, bounded by **North:** Plot No. 165, **South:** Plot no. 167; **East:** plot no. 188; **West:** 33' Wide Road; hereinafter referred being legal heirs and successors of the Sir Late Mohammed Akheelu Raha man, against the defendant No.2 and the above case is posted **on 03-0524** for your appearance.
That if any person or persons having any objections, claims, they may appear before the Hon'ble Addl Junior Civil Judge, R.R.Dist, at Hayathnagar **on 03-05-2024 at 10-30 am,** either in persons or through an advocate, falling which the matter will be decided on merits.
//BY ORDERS OF THE HON'BLE COURT//
K.Koteshwar Reddy Advocate
Plot No. 38, Lecturers Colony, Hayathnagar, R.R. District 9849173202

IN THE COURT OF HON'BLE 1st SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI AT :MALKAJGIRI IN O.S.NO.2143/2022

BETWEEN:
Tholupunoori Sravani Goud ....Plaintiff/petitioner.
AND
Gandi SrisailamGoud&Ors ...Defendants/Respondents

Notice to Show Cause to Respondents D3, D64 D7 in OS.No. 2143 /2022

1.AdumilliRekha, C/o. Gandi SrisailamGoud, aged 28 yrs, Occ: Business, R/o.H.No. 5-2-9, Venkateshwara Nagar Colony, Rampally, KeesaraMandal, Medchal Malkajgiri District.
2.C.H.Arun C/o.GandiSrisailam Goud, aged 28 years, Occ: Business, R/o.H.No.5-2-9, Venkateshwara Nagar Colony, Rampally, KeesaraMandal, Medchal Malkajgiri District.
3.C.H.Prashanth C/o.GandiSrisailamGoud, aged 28 yrs, Occ: Business, R/o.H.No.5-2-9, Venkateshwara Nagar Colony, Rampally, KeesaraMandal, Medchal-Malkajgiri District.
The Defendants/ Respondents D3, D6 & D7 May Kindly take notice that in OS No.2143/2022 on the file of Hon'ble 1 senior Civil Judge Medchal-Malkajgiri,at Malkajgiri Stands Posted to 03/05/2024 at 10:30 A.M for your appearance in person or through Pleader duly instructed failing Which, the matter Shall proceed Ex-parte.
//By Order//
M/s.RAMANA ALLU, ABK Siva kasulu& Boddani Rama Sita ADVOCATES.
12-11-1346, Warasiguda, Secunderabad-500061. Cell:91 9440037524

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, CHEVELLA, R.R. DIST, AT: CHEVELLA. O.S.NO.542 OF 2022

Between:
Smt B. Rajasree ...PLAINTIFF
Vs.
Athelli Rajashekar Reddy and others ...DEFENDANTS

NOTICE/ SUMMONS

To,
1.B.Ugamraj Nahar, S/o Bawarlal Nahar, aged about 50yrs, Occ:Business, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayath nagar, Hyd (D7).
2.Gouthamchand Parak, S/o late Mohanlal Parak, aged about 50yrs, Occ:Business,R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd (D8).
3.Smt Barikhadevi Parak, D/o Gouthamchand Parak, aged about 43yrs, Occ: House wife, R/o H.No. 3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd(D9).
4.Smt Mainadevi Parak, W/o Vijay raj Parak, aged about 40 yrs, Occ: House wife, R/oH.No. 3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd (D10).
5.Nemichand Parak, S/o Vijayraj Parak, aged about 55yrs, Occ: Business, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayath nagar, Hyd(D11).
6.Smt Vimal Kanwar Parak, W/o Rikabchand Parak, aged about 55 yrs, Occ: House wife, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd(D12).
7.Jainesh Kumar, S/o Prakash chand, aged about 39yrs, Occ: Business, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayath nagar, Hyd(D13).
Sir,
Please take notice/Summon that the above named plaintiff has filed the above Suit for partition and separate possession in respect of lands bearing Sy.No.106/AA1 adm. Ac.1-21 guntas, Sy.No.106/AA3 adm. Ac. 0-30 guntas, Sy.No. 107/AA1 adm. Ac. 2-03 guntas, Sy. No. 107/AA3 adm.Ac. 1-01 guntas, Sy. No.110/AA5 adm. Ac. 0-07 guntas, Sy. No. 110/AA7 adm. Ac. 0-03 guntas, Sy.No.145/AA1 adm. Ac. 0-11 guntas, Sy. No. 145/AA3 adm. Ac.0-03 guntas, Sy.No.148/A1 adm. Ac.0-12 guntas, Sy.No. 148/A2 adm. Ac. 0-06 guntas, Sy. No.149/A1adm. Ac.0-15 guntas, Sy.No.149/E1 adm.Ac.0-07 guntas, Sy.No.150 adm. Ac.0-13 guntas, Sy. No. 150/A3 adm. Ac. 0-07 guntas, Sy.No.154/A1 adm.Ac.1-37 guntas, Sy.No.154/A3 adm. Ac. 0-17 guntas, Sy.No. 159/A1 adm. Ac. 1-26 guntas and Sy.No.159/A3 adm. Ac. 0-33 guntas, total adm. Ac.12-12 guntas situated at Chevella village and Mandal, Ranga Reddy Dist. In the above case you are the Defendant No.7 TO 13. And the above case is posted **on 30-04-2024** for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the Hon'ble Senior Civil Judge Court, Chevella **at 10-30 a.m. on 30-04-2024,** otherwise the matter will be decided in ex-party.
(BY ORDER OF THE COURT)
Sri.B.GURUVA REDDY, Advocate
Ph: 9440492354
(COUNSEL FOR THE PLAINTIFF)

PUBLIC NOTICE

The general public hereby informed that **K.SRINIVAS S/O.K.RANGAIAH** aged about 42 yrs, Occ: Pvt, Employee, R/o.H.No.49-62/3, Cherukupally Colony, Near HMT Main Road, Chital, Hyderabad, has approached the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **K.SRINIVAS S/O.K.RANGAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of the Open land bearing Plot No.105 Eastern Part, admeasuring 34 Sq.Yds., in Sy.No.64/1, 642/2 and 64/3, situated at Amberpet Kalan Village, Abdullapurmet Revenue Mandal (formerly under Himayath Revenue Mandal) Under Pedda Amberpet Nagar Panchayat (formerly under Pedda Amberpet Grampanchayat) Ranga Reddy and bounded by:

Boundaries for Open Plot No.93
NORTH: Plot No.83
SOUTH: 25' Wide Road.
EAST: Neighbours Land
WEST: Plot No. 105 Western Part

R.VENKATESHWAR RAO
Advocate,
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell:9391093566, 8519985749

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, CHEVELLA, R.R. DIST, AT: CHEVELLA. I.A.NO.592 OF 2022 IN O.S.NO.542 OF 2022

Between:
Smt B.Rajasree ...PETITIONER/PLAINTIFF
Vs
Athelli Rajashekar Reddy and others ...RESPONDENTS/DEFENDANTS

NOTICE/ SUMMONS

To,
1.B.Ugamraj Nahar, S/o Bawarlal Nahar, aged about 50yrs, Occ: Business, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayath nagar, Hyd(R7).
2.Gouthamchand Parak, S/o late Mohanlal Parak, aged about 50yrs, Occ: Business,R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd(R8).
3.Smt Barikhadevi Parak, D/o Gouthamchand Parak, aged about 43yrs, Occ:House wife, R/o H.No. 3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd(R9).
4.Smt Mainadevi Parak, W/o Vijayraj Parak, aged about 40yrs, Occ:House wife, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd(R10).
5.Nemichand Parak, S/o Vijayraj Parak, aged about 55yrs, Occ: Business, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayath nagar, Hyd(R11).
6.Smt Vimal Kanwar Parak, W/o Rikabchand Parak, aged about 55 yrs, Occ: Housewife, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayathnagar, Hyd(R12).
7.Jainesh Kumar, S/o Prakash chand, aged about 39yrs, Occ: Business, R/o H.No.3-6-429/3, Sri Sri Towers, Street No.4, Himayath nagar, Hyd(R13).
Sir,
Please take notice/Summon that the above named plaintiff has filed the above Suit for partition and separate possession in respect of lands bearing Sy.No.106/AA1 adm. Ac.1-21 guntas, Sy.No.106/AA3 adm. Ac.0-30 guntas, Sy.No. 107/AA1 adm. Ac. 2-03 guntas, Sy. No. 107/AA3 adm. Ac. 1-01 guntas, Sy. No.110/AA5 adm.Ac.0-07 guntas, Sy.No.110/AA7 adm. Ac.0-03 guntas, Sy.No.145/AA1 adm. Ac.0-11 guntas, Sy.No.145/AA3 adm. Ac.0-03 guntas, Sy.No.148/A1 adm. Ac.0-12 guntas, Sy.No. 148/A2 adm. Ac.0-06 guntas, Sy.No.149/A1adm. Ac.0-15 guntas, Sy.No.149/E1 adm.Ac.0-07 guntas, Sy.No.150 adm. Ac.0-13 guntas, Sy.No.150/A3 adm.Ac.0-07 guntas, Sy.No.154/A1 adm.Ac.1-37 guntas, Sy.No.154/A3 adm.Ac.0-17 guntas, Sy. No.159/A1 adm.Ac.1-26 guntas and Sy.No.159/A3 adm. Ac.0-33 guntas, total adm. Ac.12-12 guntas situated at Chevella village and Mandal, Ranga Reddy Dist. In the above case you are the Defendant/Respondent No.7 to 13. And the above case is posted **on 30-04-2024** for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the Hon'ble Senior Civil Judge Court, Chevella **at 10-30 a.m. on 30-04-2024,** otherwise the matter will be decided in ex-party.
(BY ORDER OF THE COURT)
Sri B.GURUVA REDDY, Advocate
Ph: 9440492354
(COUNSEL FOR THE PLAINTIFF)

'వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి'



నవతెలంగాణ -సంతోష్‌నగర్

ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంతోష్‌నగర్ శ్రీ వెంకటేశ్వర ఆలయం చైర్మన్ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ చార్యులు అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆస్పత్రి సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, భక్తులు, యువకులు, ఆసుపత్రి సిబ్బందులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర సలహా దారులు ఆర్కె వేణుగోపాల్‌ను శనివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, బ్రాహ్మణ సంఘ నాయకులు వక్కలంక శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట స్వరూప్ రాజ్, బ్రాహ్మణ నాయకులు తులసి శ్రీనివాస్, వారణాసి వంశీ, నందిరాజు లక్ష్మీనారాయణ, మంగపతిరావు, అరుణ యాదగిరి రావు తదితరులు ఉన్నారు.



చేవెళ్లలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్ల పార్లమెంట్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సరూర్‌నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశం పాపడమ్స్ హెూటల్లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచినటువంటి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలి అని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరెంటు పోతే వార్త కానీ.. ఇప్పుడు కరెంటు ఉంటే వార్త అని అన్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలవక ప్రజలు ఎంతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ ఆరు హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందని ఆరోపించారు. ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, జిల్లెల కృష్ణారెడ్డి, మహేందర్ యాదవ్, మంత్రి రవీందర్ రావు, అంకిరెడ్డి, నియోజకవర్గ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఋషి గుప్త, సుశీల, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

సరూర్‌నగర్ కూరగాయల మార్కెట్ ముందు వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ వ్యాపారం చేసుకునే వారిని అధికారులు ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని బెదిరిస్తున్నారని, విపరీతంగా చలాన్లు విధిస్తున్నారని బాధితులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. స్పందించిన సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత 25, 30 సంవత్సరాలుగా రైతు మార్కెట్ బయటి ప్రాంతంలో వ్యాపారం చేసుకుని కాలం వెళ్లబుచ్చుతున్నారని అన్నారు. అధికారులకు ఫోన్ చేసి వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.



వారందరూ కూడా రెక్కాడితే డొక్కాడని నిరుపేద వ్యాపారస్తులని, వారిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకి సూచించారు. మీ అందరికీ అండగా నేనున్నానని, త్వరలోనే పక్క ప్రణాళిక ద్వారా వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాటు చేసి మీకు అందజేస్తామని బాధితులు హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎమ్మెల్సీ దయానంద గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, అంకిరెడ్డి, ఋషి గుప్త, సుశీల, స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలవేళ

కుమ్ములాటలు

- అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేటర్ ఉన్న డివిజన్‌లో రాని మెజార్టీ
- సమీక్షా సమావేశంలో మాటల యుద్ధం
- ఎల్బీనగర్‌లో నడుస్తున్న నాలుగు స్తంభాలాట



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఎమ్మెల్యే ఎన్నికల్లో టికెట్ కోసం నలుగురు నాయకులు పోటీ పడ్డారు. దీంతో నియోజకవర్గంలో నాలుగు స్తంభాల ఆటలాగా మారింది. మల్ రెడ్డి రామిరెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రంగా పోటీపడ్డారు. అదే విధంగా జక్కిడి ప్రభాకర్‌రెడ్డి టికెట్ కోసం ప్రయత్నం చేశారు. లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మిద్దల జితేందర్ రెడ్డి కాంగ్రెస్ టికెట్‌ను ఆశించారు. వీరిలో ఎవరికి టికెట్టు దొరక్కపోవడం నాయకుల్లో అసంతృప్తి నెలకొంది. బీసీ నాయకులు మధు యాష్కీ గౌడ్ తెరమీదకి రావడం ఢిల్లీ నుండి టికెట్ తెచ్చుకోవడం జరిగిపోయింది. జక్కిడి ప్రభాకర్‌రెడ్డి మధుయాష్కీ గౌడ్ గెలుపు కోసం ప్రయత్నం చేశారు. మన్సూరాబాద్ డివిజన్లో కాంగ్రెస్‌కు గణనీయమైన ఓట్లను రాబట్టగలిగారు.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో 11 డివిజన్లు ఉన్నాయి. పది డివిజన్లో బీజేపీ కార్పొరేటర్స్ గెలుపొందారు. ఒక్క లింగోజిగూడ డివిజన్లలోనే కాంగ్రెస్ కార్పొరేటర్‌గా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి విజయం సాధించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో సమీక్ష సమావేశాన్ని చంపాపేట్ డివిజన్లో నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ వస్తుందని అందరూ ఆశించారు. లింగోజిగూడ డివిజన్లో 53 వేల 150 ఓట్లు ఉన్నాయి. 26,412 ఓట్లు పోలైనవి. బీఆర్ఎస్ అభ్యర్థికి 9వేల 6 వందల ఓట్లు రావడంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు మార్గము సుగమయమైంది. కాంగ్రెస్ అభ్యర్థికి 6, 216 ఓట్లు మాత్రమే లభించాయి. బీజేపీ పార్టీ అభ్యర్థికి 8,450 ఓట్లు సాధించి రెండోవ స్థానంలో నిలిచారు. లోకల్ కార్పొరేటర్ ఉన్న లింగోజిగూడ డివిజన్లో ఎమ్మెల్యే ఎన్నికలలో మూడో స్థానానికి పరిమితం అయింది. అందరూ అసెంబ్లీ ఎన్నికల వేళ లింగోజిగూడ డివిజన్లో దాదాపు 3 నుంచి 4వేల ఓట్ల మెజార్టీ లభిస్తుందని ఆశించారు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి మూడోవ స్థానానికి పరిమితం కావడం కాంగ్రెస్ అభిమానులను నిరాశపరిచింది. లోకల్ కార్పొరేటర్ ఉన్నా. మెజార్టీ రాకపోవడం ఏమిటి అని కాంగ్రెస్ అభిమానులు నిరాశకుగురయ్యారు.

లోకల్ కార్పొరేటర్ ఉన్న డివిజన్‌లో సరైన ఓట్లు రాలేదు...

ఇటీవల చంపాపేట్ డివిజన్‌లో మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల సమీక్షా సమావేశం జరిగింది. జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లోకల్ కార్పొరేటర్ ఉన్న లింగోజిగూడ డివిజన్లో ఎమ్మెల్యే ఎన్నికల్లో సరైన ఓట్లు రాలేదని, కార్పొరేటర్ సరిగా పని చేయలేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల వేళలో లింగోజిగూడ డివిజన్లో మెజార్టీ రావాలని కోరారు. దీంతో నాయకులు మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలీ వీసినా ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ మూడో స్థానానికి పరిమితం కావడం అభిమానులకు బాధ కలిగించిందని జక్కిడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కొంతమంది నాయకులు పని చేయలేదు అని విమర్శలు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నాలుగు గ్రూపులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తున్నారు. మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి. జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ముఖ్య నాయకులు గా పని చేస్తున్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఒక తాటి మీదికి వచ్చి గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి విజయం కోసం పని చేసినట్లు పనిచేయాల్సిన బాధ్యత నాయకులుపైన నెలకొన్నది.. ఎల్బీనగర్ నియోజకవర్గంలో గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి దాదాపు 29 వేల ఓట్ల మెజార్టీ లభించింది. ఈ మెజార్టీతోనే రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. ఇప్పుడు మల్కాజిగిరి అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కావడం మల్కాజిగిరి నియోజకవర్గంలో రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు వచ్చింది. ఇదే నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ పోటీ చేయడంతో మరింత ప్రతిష్టాత్మకంగా ఎన్నికలకు దారితీసాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన 30 వేల మెజార్టీని ఇప్పుడు దాటాల్సిన సమయం ఆసన్నమైనది. కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా పనిచేస్తారో వేచి చూడాల్సిందే.

ఇటీవల ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన రామ్మోహన్ గౌడ్ ఇటీవల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ రఘుమారెడ్డి, లింగాల నాగేశ్వరరావు అనేకమంది నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ 30 వేల మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అది సాధ్యం కాకపోతే కాంగ్రెస్ నాయకుల లోపంతోనే మెజార్టీ రాలేదని అపవాదు వచ్చే ప్రమాదం పొంచి ఉన్నది.

పేదలకు అండగా ఉప్పల ఫౌండేషన్ : శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

పేదలకు అండగా, పేదింటి ఆడపడుచులకు మంగళ సూత్రం, మెట్టెలు పంపిణీ చేస్తూ ఉప్పల ఫౌండేషన్ ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల్ మేడిపల్లి గ్రామానికి చెందిన కె.నందిని, పి. నందినిల వివాహం ఉందని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త అక్కడికి చేరుకొని..ఉప్పల ఫౌండేషన్ ద్వారా వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలను ఆదుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తనకు తోచిన విధంగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్, మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

గెలుపులో కార్యకర్తల కృషి ముఖ్యం

- గుర్రం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ - హయత్ నగర్

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపులో కార్యకర్తల కృషి ఎక్కువగా ఉండాలని ఎల్బీనగర్ బ్లాక్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్‌లో శనివారం ఇంటింటికీ డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి రేవంత్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఎల్బీనగర్ నుండే వచ్చిందని గుర్తు చేశారు. ఈ సారి కూడా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టించి పనిచేసి గత రికార్డ్‌ను ఈ సారి కూడా తిరగరాస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు ఆర్ కృష్ణ నాయక్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు సంతోష్, కే.పీ వెంకటేష్, రవి, విజయ్, గణపతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

'జీఎస్ఐలో 22 నుంచి వర్క్‌షాప్, ట్రైనింగ్'

నవతెలంగాణ- నాగోల్

ఈ నెల 22 నుండి 25వ తేదీ వరకు ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ నగరంలోని నాగోలు డివిజన్లో గల బండ్లగూడలోని జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ కార్యాలయంలో 'నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ (ఎన్ జి డి ఆర్ మరియు ఎక్స్‌ప్లోరేషన్ ఆఫ్ క్రిటికల్ అండ్ స్ట్రాటజిక్ మినరల్స్' పై వర్క్‌షాప్, ట్రైనింగ్‌ను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్. మాథ్యూ జోసెఫ్ హెడ్, యం -5th శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ అనేది గనుల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం యొక్క ప్రధాన చొరవ అని ఆయన పేర్కొన్నారు. వర్క్‌షాప్ కమ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, ఎన్‌జీడీఆర్ పోర్టల్ నుండి జియోసైంటిఫిక్ డేటాను ఎలా యాక్సెస్ చేయాలో మరియు క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజాల కోసం ఖనిజ అన్వేషణ కార్యకలాపాలను నిర్వహించడానికి క్రమబద్ధమైన విధానాన్ని అర్థం చేసుకోవడానికి వాటాదారులకు సహాయం చేస్తుందని వివరించారు. ఈ వర్క్‌షాప్ కమ్ ట్రైనింగ్‌ను ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈనెల 22న ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు శనివారం సీనియర్, జల్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్ నాయకత్వంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ రెడ్డి విజయం కోసం ప్రతీ ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

'మొదటి సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు మే 6 లోపు చెల్లించండి'

నవతెలంగాణ- హయత్ నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు మే 6 లోపు చెల్లించాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే జ్యోత్స్న ప్రభ, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ శంకర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం బీ.ఏ, బీ.కామ్, బీఎస్సీ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు మే 26 నుండి జూన్ 1 వరకు జరుగుతున్నట్లు తెలిపారు. పరీక్ష ఫీజు ప్రతి పేపర్‌కు 150 రూపాయలు చొప్పున అలాగే ప్రాక్టికల్ ఉన్న కోర్సులలో చేరిన విద్యార్థులు ప్రతి ప్రాక్టికల్ సబ్జెక్టుకు అదనంగా 150 రూపాయలు చెల్లించాలని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష ఫీజులు ఆన్లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలని, పరీక్ష ఫీజులు మీ సేవలో గాని ఏపీ ఆన్లైన్లో ద్వారా గాని ఇంటర్నెట్ సెంటర్ ద్వారా డెబిట్ కార్డ్ మరియు క్రెడిట్ కార్డ్ ద్వారా **www.braouonline.in** అనే వెబ్సైట్ను సందర్శించి పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 7382929771ను అభ్యాసకుల కేంద్రంను సంప్రదించాలని సూచించారు.

కామినేనిలో ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



నవతెలంగాణ - హయత్ నగర్

1944లో విధి నిర్వహణలో 66మంది అగ్నిమాపక సిబ్బంది మృతికి గుర్తుగా ప్రతి ఏటా ఏప్రిల్ 14నుండి 20వరకు వారోత్సవాలు జరుపుకుంటారు. అందులో భాగంగా వారం రోజుల పాటు బంక్ లు, హాస్పిటల్స్, గోదాంలు, పాఠశాలలు, ఫంక్షన్ హాల్స్‌లలో అవగాహన కల్పించారు. శనివారం ముగింపు సందర్భంగా ఎల్బీనగర్‌లో ఉన్న కామినేని హాస్పిటల్‌లో వైద్యులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ జిల్లా ఫైర్ అధికారి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ వేసవిలో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతాయని, అందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అగ్నిప్రమాదాలతో అప్రమత్తంగా లేకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ఆయన వెంట మల్కాజిగిరి అసిస్టెంట్ జిల్లా ఫైర్ అధికారి రంజిత్ రెడ్డి, వెంకటేష్, ఎల్బీనగర్, చర్లపల్లి, మల్కాజిగిరి ఫైర్ అధికారులు యాదగిరి, శేఖర్ రెడ్డి, మల్లేష్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భర్తను అభినందించే దినోత్సవం



- మాకు గౌరవం చాలు
- స్కిల్ డెవలప్మెంట్ చైర్మెన్ వి.జే.టి.విద్యా సాగర్

నవతెలంగాణ- సిటీబ్యూరో

మాకు గౌరవం ఇస్తే చాలు ఎంత పని అయినా చెయ్యగలం, ప్రేమను పంచగలమని స్కిల్ డెవలప్మెంట్ చైర్మెన్ లయన్ వి.జే.టి.విద్యా సాగర్ అన్నారు. క్లాసికల్ గార్డెన్స్ లో లయన్స్ ఇంటర్ నేషనల్ 8వ యాన్యువల్ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భర్తను అభినందించే దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ 1,2వ గవర్నర్లు, కోటేశ్వరరావు డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, బి.వినయ్ లను వారి భార్యలు లక్ష్మి, దీప, వనిత సన్మానించారు . ఈ కార్యక్రమంలో సి.హెచ్.గోపాల్ కృష్ణ, ప్రెసిడెంట్ బి.వినయ్, హర్ష , వనిత, డా.హిప్నో పద్మా కమలాకర్ పాల్గొన్నారు. జీవితంలో మీరు ఎంత కృతజ్ఞతతో ఉంటే మాకు అంత మంచిదన్నారు.

ధూల్‌పేట్‌లో నల్లమందు పట్టివేత

నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ ధూల్‌పేటలో భారీగా నల్లమందును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. రూ. 1.5 కోట్ల విలువైన 160 కిలోల మందును పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఎక్సైజ్ శాఖ అధికారులను అభినందించారు. మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

'ప్రజలతో మమేకమయ్యేందుకే మార్నింగ్ వాక్'



నవతెలంగాణ - ఎల్బీనగర్

ప్రజలతో నేరుగా మమేకమయ్యేందుకు నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో మార్నింగ్ వాక్ చేస్తున్నట్టు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్‌లు అన్నారు. మాల్కాజిగిరి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తపేట్‌లోని విక్టోరియా మెమోరియల్ హెూం, మన్సూరాబాద్‌లోని మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులలో శనివారం మార్నింగ్‌లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలను కలుసుకుంటూ తన ప్రచారం ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ఎస్వీ కృష్ణ ప్రసాద్, కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వివిధ విభాగాల ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రతోట కూర అస్సలు మిస్ చేసుకోకండి!!

ఆకు కూరలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలని అటు పెద్దలు.. ఇటు డాక్టర్లు చెబుతూనే ఉంటారు. అయినా చాలా మంది వాటిని అస్సలు పట్టించుకోరు. నిజానికి చికెన్, మటన్ కన్నా ఆకు కూరలు ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతూనే ఉంటారు. అయినా చాలా మంది వాటిని పట్టించుకోరు. వారానికి మూడు నాలుగు సార్లయినా మన డైట్‌లో ఆకూ కూరలు యాడ్ చేసుకుంటే చాలా మంచిది. నిజానికి చికెన్, మటన్ కన్నా ఆకు కూరలు తింటే ఎంతో బలం. ఆకుకూరల్లో ఎన్నో రకాలు ఉన్నాయి. అందులో ఒకటి ఎర్రతోట కూర. చాలా మందికి ఈ తోట కూర గురించి తెలీదు. ఇందులో పోషక విలువలు చాలా ఎక్కువ. ఎర్రతోట కూర ఎన్నో సమస్యలకు చెక్ పెడుతుంది. మరి ఈ ఎర్రతోట కూరతో ఉండే బెనిఫిట్స్ ఏంటో తెలుసుకుందామా.

- ఎర్రతోట కూరలో విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ ఈ, విటమిన్ బీ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైబర్, ప్రోటీన్ ఇలా ఎన్నో పోషకాలు పుష్కలంగా దొరుకుతాయి.
- రక్తం తక్కువగా ఉన్న వారు దీన్ని తీసుకుంటే ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది.
- అధిక రక్తపోటుతో బాధపడే వారు ఎర్ర తోటకూర తింటే మంచిది. ఇది రక్తపోటు స్థాయిలను అదుపు చేస్తుంది.
- ఎర్ర తోటకూర తినడం వల్ల ప్రేగులు ఆరోగ్యంగా ఉంటాయి.
- ముఖ్యంగా ఎర్రతోట కూరను తరుచూ తీసుకుంటే కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది.
- ఎర్రతోట కూర ఊబకాయానికి ఉత్తమ నివారణ. స్థూలకాయాన్ని తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.
- దీనిలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాలు దృఢంగా మారేలా చేస్తాయి.
- సీజనల్‌గా వచ్చే వైరల్ ఇన్ ఫెక్షన్లతో ఎర్రతోట కూర పోరాడుతుంది.
- అలాగే గొంతు క్యాన్సర్ రాకుండా ఎర్రతోట కూర సహాయం చేస్తుంది. ■

చేయాల్సింది చాలా ఉంది

సివిల్స్... ఎందరికో ఓ కల. నిజం చేసుకోవాలంటే కృషి, పట్టుదల, ఓర్పు చాలా ముఖ్యం. ఇక అమ్మాయిలు విజయం సాధించాలంటే వారి కృషితో పాటు కుటుంబ సహకారం తప్పని సరి. తన కలను నిజం చేసుకోవడం కోసం కార్పొరేట్ ఉద్యోగాన్నే వదిలేసింది. కుటుంబ సహకారంతోనే రెండు సార్లు పరీక్షలు రాసి క్వాలిఫై అయ్యింది. అయినా అనుకున్న లక్ష్యం చేరేందుకు పట్టుదలతో మరింత శ్రమించింది. ఆమే **చందన కూరుగంటి**. ఇటీవలె విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ఆలిండియా 50వ ర్యాంక్ సాధించిన హైదరాబాదీతో మానవి సంభాషణ...



మీ కుటుంబ నేపథ్యం చెప్పండి..?

మా సొంతూరు హైదరాబాద్. నాన్న రాంబాబు, సాఫ్ట్‌వేర్. అమ్మ లక్ష్మి ప్రైమరీ టీచర్. నాన్న ఉద్యోగ రీత్యా అనేక ప్రదేశాలు తిరిగాము. నేను పుట్టింది బెంగుళూర్. నాకు ఒక తమ్ముడు ఉన్నాడు. కొంతకాలం విదేశాల్లో కూడా ఉండి హైదారాబాద్ వచ్చిన తర్వాత జూబ్లీహిల్స్‌లోని భారతీ విద్యా భవన్‌లో 6వ తరగతిలో చేరాను. అక్కడే 10వ తరగతి పూర్తిచేశాను. రామయ్య ఇనిస్టిట్యూట్‌లో ఇంటర్ పూర్తి చేశాను. మా తాతయ్య రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్. దాంతో నా చిన్నప్పటి నుండి ఇంట్లో ఆ వాతావరణం ఉండేది.

సివిల్స్ చేయాలనే ఆలోచనతోనే మీ చదువు మొదలుపెట్టారా..?

మొదట్లో అలా ఏమీ లేదు. నేను కెమికల్ ఇంజనీరింగ్ చేశాను. తర్వాత రెండేండ్లు ఎంబీఏ కూడా చేశాను. పెద్ద కార్పొరేట్ కంపెనీలో జాబ్ వచ్చింది. అక్కడ 14 నెలలు పని చేసిన తర్వాత పబ్లిక్ సర్వీస్ చెయ్యాలనే ఆలోచన వచ్చింది. నాకు అదే సరైనదనే నిర్ణయానికి వచ్చాను. వెంటనే ఆ జాబ్ వదిలేసి ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయ్యాను. పరీక్షలు రాస్తే పాసై ఇండియన్ కార్పొరేట్ లా సర్వీస్‌కి రికమండ్ చేశారు. అక్కడ 21 నెలలు ట్రైనింగ్ తీసుకున్నాను. ఆ తర్వాత 2022లో మళ్ళీ ఎగ్జామ్ రాస్తే రెవిన్యూ శాఖ ఇన్‌కంటాక్స్‌లో పోస్ట్ వచ్చింది. ఆ జాబ్‌లో జాయిన్ అయ్యాను. మళ్ళీ ప్రయత్నం చేద్దామని 2023 మళ్ళీ ఎగ్జామ్ రాశాను. ఇప్పుడు 50వ ర్యాంక్ వచ్చింది.



ఒక పోస్ట్ వచ్చింది కదా మళ్ళీ మళ్ళీ ఎందుకు రాశారు?

గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యేటపుడే ఐఏఎస్ సర్వీస్‌లో ఉండాలనేది నా కల. అంతకు ముందు వచ్చిన పోస్టులు కూడా బాగానే ఉన్నాయి. ఇప్పుడు చేస్తున్న రెవెన్యూ సర్వీస్ కూడా చాలా బాగుంది. ఎక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా రెవెన్యూ చాలా ముఖ్యం. అయితే మొదటి నుండి ఐఏఎస్ నా గోల్ కాబట్టి ఓ ప్రయత్నం చేద్దామని ఎగ్జామ్స్ రాశాను. ఈ సారి మంచి ర్యాంక్ వచ్చింది. ఈ ర్యాంక్ రాకపోయినా రెవెన్యూలో కూడా హ్యాపీగానే ఉండేదాన్ని.

మరి ఇంట్లో వాళ్ళు ఎలా సహకరించారు?

నేను తీసుకున్న నిర్ణయాని గౌరవిస్తారు. బటయకు వెళ్ళి ఇంజనీరింగ్ చేస్తానన్నా, తర్వాత ఎంబీఏ చేస్తానన్నా, జాబ్ వదిలేసి గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతానన్నా ఇంట్లో ఎవ్వరూ ఏమీ అనలేదు. ఎందుకంటే నేను తీసుకునే నిర్ణయం కరెక్టుగా ఉంటుందని వాళ్ళ నమ్మకం. 'ఎందుకు, అవసరమా?' అనే ప్రశ్నలు వారి నుండి రాలేదు. మంచి ర్యాంక్ వచ్చినా, రాకపోయినా నా నిర్ణయానికి నన్ను వదిలేశారు. కాబట్టి ఇంట్లో నాకు మంచి సపోర్ట్ ఉంది.

చిన్నతనం నుండి స్వేచ్ఛగా పెరిగారా?

చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో పెంచారు. విదేశాల్లో ఉన్నా అలాగే ఉండేవాళ్ళం. చిన్నతనంలో నిర్ణయాలు తీసుకునే శక్తి లేదు కానీ ఎప్పుడైతే నా నిర్ణయాలు నేను తీసుకోగలను అని నమ్మారో అప్పుడు నాకు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఇచ్చారు. వాళ్ళు ఇచ్చిన స్వేచ్ఛను నేను ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదు. కాబట్టే నేను ఎలాంటి నిర్ణయం తీసుకున్నా వాళ్ళు గౌరవిస్తారు. ఏ విషయంలో అయినా బ్యాలెన్స్‌గా ఉండాను. అలాగే ఇంట్లో కూడా ఎప్పుడూ చదువూ చదువూ అనే వారు కాదు. చిన్నప్పుడు సంగీతం నేర్చుకున్నాను. ఇప్పుడు వీణ నేర్చుకుంటున్నాను. చదువుతో పాటు ఇతర యాక్టివిటీస్‌లో కూడా ప్రోత్సహించేవారు. అలాగే క్లాస్ పుస్తకాలతో పాటు జనరల్ పుస్తకాలు కూడా చదవమనేవారు. అమ్మానాన్న ఇలా పెంచబట్టే ఈ రోజు నేను ఇలా ఉన్నతంగా ఆలోచించగలుగుతున్నాను. ఇలాంటి వాతావరణం ప్రతి ఇంట్లోనూ ఉండాలి. అంటే పిల్లల ఎదుగుదలకు చదువుతో పాటు ఇతర యాక్టివిటీస్ కూడా చాలా అవసరం. ఆటల్లో, కళల్లో కూడా పిల్లల్ని ప్రోత్సహించాలి.

మీ కోచింగ్ ఎప్పుడు ప్రారంభమయింది?

జాబ్ చేస్తున్నప్పుడే నేను సంపాదించిన డబ్బుతోనే కోచింగ్ తీసుకోవాలని అనుకున్నాను. ఒక కోచింగ్ సెంటర్‌కు డబ్బు కూడా కట్టాను. అయితే కోవిడ్ రావడంతో క్లాసులు ఏమీ జరగలేదు. ఆన్‌లైన్ వీడియోలు కొన్ని చూశాను. సోషయాలజీ అనే ఆప్షన్‌కు వీడియోలు చూశాను. కోచింగ్ సెంటర్ల తరపున చాలా మాక్ టెస్టులు రాశాను. ఇవన్నీ నాకు బాగా ఉపయోగపడ్డాయి.

మీలా గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న అమ్మాయిలకు మీరిచ్చే సలహా..?

మొదట తల్లిదండ్రులు అమ్మాయిలను ప్రోత్సహించాలి. పిల్లల కలలు నిజం చేసుకునేందుకు అన్ని విధాలుగా సపోర్ట్ చేయాలి. సాధించినా సాధించలేకపోయినా ప్రయత్నించేందుకు సహకరించాలి. బయట వాళ్ళు ఏమన్నా 'నీకు మేమున్నాం' అనే మోరల్ సపోర్ట్ తల్లిదండ్రులు అమ్మాయికి ఇవ్వాలి. అలాగే అమ్మాయిలు కూడా సెల్ఫ్‌కాన్ఫిడెన్స్ పెంచుకోవాలి. 'నేను చేయగలను' అనే నమ్మకం ఉండాలి. గతంలో విజయం సాధించిన వారి నుండి స్ఫూర్తి పొందాలి. అప్పుడు కచ్చితంగా అనుకున్నది సాధించగలరు.

ఓ సివిల్ సర్వెంట్‌గా మీ లక్ష్యం..?

చేయాల్సింది చాలా ఉంది. ముందు విలువలతో ఉండాలి. స్మితా సబర్వాల్ వంటి వారు ఇన్స్పిరేషన్. వాళ్ళలా ఆలోచించడం, వర్క్ చేయడం నేర్చుకోవాలి. అయితే దీనికి కొంత టైం పడుతుంది. నేను ప్రత్యేకంగా ఎడ్యుకేషన్, స్కిల్ డెవెలప్‌మెంట్‌పై ఎక్కువ ఆసక్తి చూపిస్తాను. అందులోనూ ఉమెన్ ఎడ్యుకేషన్ చాలా అవసరం అనిపించింది. ఎడ్యుకేషన్ అంటే కేవలం అకడమిక్స్ మాత్రమే కాదు, సెఫ్టీసెక్యూరిటీ కూడా చాలా అవసరం. ఇలాంటివన్నీ చాలా విస్తృతం చేయాలి. మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడంతో పాటు మానసికంగా దృఢంగా తయారయ్యేలా వారికి సహకరించాలి.

- సలీమ

ఢిల్లీ మోడీకి..గల్లీ కేడీకి ఈ ఎన్నికల్లో గోరీ కట్టాలి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'కాంగ్రెస్ పార్టీ ఖాళీ కాబోతుందని కేసీఆర్ అంటున్నారు.. ఖాళీ చేయడానికి ఇదేమైనా ఫుల్‌బాటిలా..? బిడ్డ కేసీఆర్.. కాంగ్రెస్‌ను ప్రజలెన్నుకుంటే మేం అధికారంలోకి వచ్చాం. నీవు, మోడీ చీకట్లో మాట్లాడుకుంటే మా ప్రభుత్వం పడిపోతుందా..? ఎవడితో వస్తావో రా..! కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 20 మంది టచ్‌లో ఉన్నారని అంటున్నవ్ కదా..? కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడు.. హైటెన్షన్ వైరు మీద చేయి వేస్తే ఏమవుతదో అట్ల మాడి మసైతవ్. నేనేమైనా జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని అనుకుంటున్నవా..? బట్టలూడదీసి రోడ్డుపై పరుగెత్తించి కొట్టిస్త బిడ్డ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్, మోడీపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందరంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని అనంతరం రాందాస్ చౌరస్తాలో జరిగిన కార్నర్ సభలో ప్రసంగించారు.

1980లో ఇందిరాగాంధీని మెదక్ ఎంపీగా గెలిపించి ప్రధాన మంత్రిని చేసిన చరిత్ర మెదక్ ప్రాంత ప్రజలకుందని రేవంత్ అన్నారు. ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ మెదక్ ప్రాంతంలో బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఇక్రిషాట్, ఐడీఎల్, డైనమిక్ వాచ్ వంటి సంస్థలను తెచ్చి లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి ఫలితంగానే దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు మెదక్ ప్రాంతానికి వచ్చి బతుకుతున్నారని చెప్పారు. పదేండ్లు ప్రధానిగా మోడీ ఈ ప్రాంతానికి ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేడీ (కేసీఆర్) పదేండ్లు పరిపాలించి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా..? అని ప్రశ్నించారు. 25 ఏండ్లుగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ, బీఆర్ఎస్ చేతిలోనే ఉందని, అయినా ఒక్క పరిశ్రమ తెచ్చింది లేదన్నారు. నల్లచట్టాలు తెచ్చి రైతుల్ని బలితీసుకున్న మోడీ.. వాళ్ల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని, 2022 నాటికి పేదలందరికీ ఇండ్లు కట్టిస్తానని చెప్పిన మాటలు ఏమయ్యాయని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వల్ల జరిగిందేమీ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పి రాజకీయంగా గోరీ కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో లక్షలాది మంది ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో తిరుగుతున్నారని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందుతుందని, ప్రజల ఆరోగ్యం కోసం పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ సదుపాయం కల్పించామన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడుస్తున్న కాంగ్రెస్ పాలన చూసి కేసీఆర్‌కు కడుపు మండుతోందన్నారు. అందుకే ఓర్వలేక కారుకూతలు కూస్తున్నారని విమర్శించారు. ఉగ్రవాదుల తూటాలకు ప్రాణాలిచ్చిన ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగానే నేలకొరిగారని, ఆమె వారసుడిగా నీలం మధును మెదక్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. తల్లిదండ్రుల్లేని బీసీ బిడ్డ నీలం మధును ప్రజలే తల్లిదండ్రులై గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కేసీఆర్ గులాంగిరీ చేసే వ్యక్తి అని కలెక్టర్‌గా ఉండి మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ కింద 14 గ్రామాల ప్రజలపై దౌర్జన్యాలు చేసి భూములు లాక్కొని రోడ్డున పడేసిన నీచుడని విమర్శించారు. దుబ్బాకలో ఎమ్మెల్యేగా గెలిస్తే మోడీ దగ్గరికెళ్లి వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఎన్ని పైసలు తెచ్చావో చెప్పి ప్రజల్ని ఓట్లు అడగాలని అన్నారు. ప్రజలు మెచ్చిన పాలన అందిస్తూ పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండా సురేఖ, వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాసరెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు తూర్పు జగ్గారెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు కాట శ్రీనివాస గౌడ్, ఆవుల రాజిరెడ్డి, చెర్కు శ్రీనివాసరెడ్డి, నర్సారెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

నాగార్జున సాగర్‌లో అత్యవసర పంపింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల దృష్ట్యా నాగార్జున సాగర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్టు జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ శనివారం ప్రారంభమైంది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా ఉండేందుకు ఏడేండ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. అవసరమైతే రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సిబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. వచ్చే నెల 15 నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తామని వివరించారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. జనం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 508 అడుగులకు చేరిందన్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహానగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ - 1, 2, 3ల ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోందని వివరించారు. ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచామని, గతేడాదితో పోలిస్తే ఈసారి 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి ఉస్మాన్‌సాగర్ నుంచి 5 ఎంఎల్డీలు, 15 నుంచి హిమాయత్ సాగర్ నుంచి అదనంగా 7 ఎంజీడీల (30 ఎంఎల్డీలు) నీటిని సరఫరా చేస్తున్నామని, వచ్చే నెల 15 నుంచి మరో 30 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ప్రాజెక్టు డైరెక్టర్-2 సుదర్శన్, ట్రాన్స్‌మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉధృతంగా రైతన్నల పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

రైతులను హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం అరెస్టు చేయించింది. వీరిలో కొందరు రైతులను ఇప్పటికీ విడుదల చేయడం లేదు. ఈ నేపథ్యంలో హర్యానా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసిన రైతులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) వివిధ రూపాల్లో ఆందోళనలను సాగిస్తోంది. దీనిపై ప్రభుత్వం, పోలీసులు స్పందించకపోవడంతో హర్యానా సరిహద్దుకు సమీపంలో పంజాబ్‌లోని పాటియాలా జిల్లాలోని శంభు రైల్వే స్టేషన్‌ను ఈ నెల 17న రైతులు దిగ్బంధించారు. వందలాది మంది రైతులు రైల్వే పట్టాలపై బైటాయించారు. వీరి ఆందోళన శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. దీంతో రైల్వే అధికారులు అంబాలా - లూథియానా - అమృత్‌సర్ మార్గంలో 54 రైళ్లను రద్దు చేస్తున్నట్టు శనివారం ప్రకటించారు. అన్నదాతల నిరసనల కారణంగా ఈ నెల 17 నుంచి దాదాపు 380 రైళ్ల రాకపోకలపై ప్రభావం పడింది. అయితే తమ ఉద్దేశం ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించడం కాదని, దేశంలో అన్నం పెట్టే రైతన్నను కారాగారాల్లో బంధించిన బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకేనని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నాయుకులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఇతర ప్రయాణ ఏర్పాట్లు చేసుకొని శ్రమజీవుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. హర్యానా ప్రభుత్వం దిగివచ్చి తమ ముగ్గురు రైతు నాయకులను విడుదల చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) నేత శర్వాణ్ సింగ్ పందేర్ తెలిపారు. దేశంలో రైతన్న పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి చట్టబద్ధమైన హామీతో సహా తమ డిమాండ్లను ఆమోదించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఎస్కేఎం (నాన్ పొలిటికల్) మరియు కెఎంఎం ఈ ఏడాది ఫిబ్రవరి 13న 'ఢిల్లీ చలో' మార్చ్ చేపట్టారు. కార్మిక, కర్షకుల పాదయాత్రను భద్రతా దళాలు అడ్డుకోవడంతో పంజాబ్, హర్యానా మధ్య శంభు, ఖనౌరీ సరిహద్దు పాయింట్ల వద్దే అన్నదాతలు వివిధ రూపాల్లో తమ ఆందోళనలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

కోటరీతోనే కారుకు కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు సాగాయని అన్నారు. పార్టీలో పరిస్థితులపై.. ఓటమిపై అంతర్గత సమీక్షలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఉద్యమకారుల పేరుతో అధికారంలోకి వచ్చి చాలామంది కోటీశ్వరులు అయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఉనికి రాష్ట్రంలో నామమాత్రంగానే ఉండిపోతుందన్నారు. కేసీఆర్ బూతులు మాట్లాడటం సరికాదని అభిప్రాయపడ్డారు.

బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలు, నేతల సహాయ నిరాకరణతోనే ఎంపీ ఎన్నికల్లో తన కుమారుడు అమిత్ పోటీ నుంచి వెనక్కి తగ్గాడనీ స్పష్టం చేశారు. కేసీఆర్ సూచన మేరకు తన కుమారుడు ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. స్థానిక నేతల సహకారం లేకపోవడం.. కొందరు నేతలు పార్టీ మారుతున్నారని చెప్పడంతో పోటీ నుంచి అమిత్ తప్పుకున్నారని చెప్పారు. అంతేకాకుండా, నేతలు అహంకారంగా వ్యవహరించడంతో ప్రజలకు దూరమవుతున్నారని, బఠానీలు అమ్ముకునే నేతలు కోట్లకు పడగలెత్తారన్నారని పేర్కొనడంతో త్వరలో బీఆర్ఎస్ పార్టీకి గుత్తా సుఖేందర్‌రెడ్డి దూరం అవుతారని ప్రచారం సాగుతోంది. గతంలో తాను కేసీఆర్ చెప్పిన విధంగా మంత్రి పదవి హామీతోనే బీఆర్ఎస్‌లో చేరానని, కానీ కేసీఆర్ ఆ మాట నిలబెట్టుకోలేదని.. ప్రస్తుతం తాను ఏ పార్టీతోనూ సంబంధం లేని రాజ్యాంగబద్ధ పదవి శాసనమండలి చైర్మెన్ హోదాలో ఉన్నానని చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్సీల అనర్హతకు సంబంధించి ఫిర్యాదులను రాజ్యాంగం ప్రకారం న్యాయ నిపుణుల సలహాలతో నిష్పాక్షికంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు.

అగ్ర నాయకత్వం పట్ల గుత్తా అసంతృప్తి

గుత్తా సుఖేందర్ రెడ్డి కొంతకాలంగా బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ నాయకత్వంపై గుత్తా చేసిన విమర్శల నేపథ్యంలో ఆయన కూడా త్వరలో బీఆర్ఎస్‌ను వీడొచ్చన్న ప్రచారం వినిపిస్తున్నది. ఇప్పటికే కాంగ్రెస్ నాయకత్వం నుంచి గుత్తాకు, ఆయన కుమారుడికి రాజకీయ భవిష్యత్‌కు స్పష్టమైన హామీ లభించిన నేపథ్యంలోనే ఆయన బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలకు సిద్ధపడినట్టు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ రాజకీయాల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి, గుత్తా సుఖేందర్ రెడ్డికి మొదటి నుంచీ పొసగడం లేదు. తన కుమారుడు అమిత్ రెడ్డికి నల్లగొండ ఎంపీ టికెట్ రాకుండా జగదీశ్ రెడ్డి అడ్డుపడ్డారని గుత్తా కొంతకాలంగా అసంతృప్తితో రగిలిపోతున్నారు. తాజాగా గుత్తా జిల్లా బీఆర్ఎస్‌లో లిల్లీపుట్ నాయకులంటూ చేసిన వ్యాఖ్యలు జగదీశ్‌రెడ్డిని, ఆయన మద్దతుదారులైన కొందరు మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి చేసినవేనంటున్నారు. గుత్తా తాజా వ్యాఖ్యల క్రమంలో ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ రాజకీయాల్లో గుత్తా వర్గీయులకు.. జగదీశ్ రెడ్డి వర్గీయులకు మధ్య ముున్ముందు మరింతగా పరస్పర ఆరోపణల పర్వం కొనసాగే అవకాశముంది. గుత్తా బీఆర్ఎస్ వీడిన పక్షంలో జిల్లా రాజకీయాల్లో ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల తరుణంలో రాజకీయంగా నష్టం వాటిల్లే అవకాశముంది.

పార్టీ మార్పు అవాస్తవమే.. : గుత్తా

పార్టీ మార్పుపై వస్తున్న వార్తలను గుత్తా సుఖేందర్‌రెడ్డి ఖండించారు. పార్టీ మార్పు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని శనివారం సాయంత్రం తనను కలిసిన మీడియాతో వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీలో నిర్మాణ లోపం, అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందని అన్నారు. ఇప్పటికైనా పార్టీ నిర్మాణంపైనా, నాయకత్వంపైనా దృష్టిసారించాలన్నారు.

ఆయన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యత లేదు : జగదీశ్‌రెడ్డి

గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యత లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆయన చాలా సీనియర్ నాయకుడని, పార్టీ నిర్మాణంపై ఆయన సలహాలు తీసుకుంటామని అన్నారు. ఏ పార్టీ ఎలా ఉందనే విషయాలు గుత్తాకు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడిన అంశాలపై ఎంపీ ఎన్నికల తర్వాత చర్చిస్తామన్నారు.

ఐటీలో 64వేల ఉద్యోగాలు ఫట్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంక్‌లు తమ సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. అత్యవసరం అయితే తప్పా మార్పులు చేపట్టడం లేదు. ఇది ఐటీ కంపెనీల నియామకాలపై కొంత ప్రభావం చూపుతోంది.

ఐటీ, బీపీఓ, విద్యా, రిటైల్, వైద్య తదితర రంగాల్లో ఉద్యోగాల సృష్టిలో మందగమనం చోటు చేసుకుంటుందని ఇటీవల ఓ రిపోర్ట్ వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 డిసెంబర్‌లో నైపుణ్యవంతుల ఉద్యోగ (వైట్ కాలర్) నియామకాల్లో ఏకంగా 16 శాతం క్షీణత చోటు చేసుకుందని నౌకరీ.కామ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ ఇటీవల వెల్లడించారు. ఐటి నియామకాల్లో పూర్తి రికవరీ కోసం దీర్ఘకాలం వేచి చూడాల్సిందేనని పేర్కొన్నారు. బీపీఓ, విద్యా, రిటైల్, వైద్యం వంటి రంగాల్లో నియామక విశ్వాసాలు తగ్గాయని నౌకరీ.కామ్ వెల్లడించింది. ఆయా రంగాల్లో రిక్రూట్‌మెంట్స్ వరుసగా 17 శాతం, 11 శాతం, 11 శాతం, 10 శాతం చొప్పున క్షీణతను చవి చూశాయి. ఐటీ రంగం నియామకాల్లో ఏకంగా 21 శాతం పతనం చోటు చేసుకుందని తెలిపింది. మరోవైపు కొత్త ఉద్యోగాలపై గంపెడు ఆశలు పెట్టుకున్న నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. లక్షల రూపాయలు పోసి టెక్ చదువులు పూర్తి చేసిన వారు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీంతో దేశంలో నైపుణ్యవంతుల నిరుద్యోగం పెరుగుతోంది.

వయనాడ్‌లో రాహుల్ ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనాపరమైన సమస్యలు చక్కదిద్దేందుకు ఈ పదేండ్లు కేటాయించానని, ఇంకా ఎంతో పని చేయాల్సి ఉందని తెలిపారు. ఇండియా బ్లాక్‌కు నాయకుడంటూ లేరని, దాంతో దేశ భవిష్యత్తును ఎవరికి అప్పగించాలో ప్రజలకు తెలియడం లేదన్నారు.

గెలుపు మాదే

(మొదటిపేజీ తరువాయి)

ఈ కోర్సు తప్పనిసరి చేసిందన్నారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ బీజేపీని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలదన్నారు. అవినీతికి బీజేపీ నిలయంగా మారిందని విమర్శించారు.

లోక్‌సభకు 77 సెట్ల నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

స్థానం నుంచి కట్కూరి సందీప్, హైదరాబాద్ నుంచి పులిపాటి రాజేశ్‌కుమార్ నామినేషన్లు వేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ) అసెంబ్లీ స్థానానికి ఒక నామినేషన్ వచ్చింది. ఈ మేరకు శనివారం సీఈఓ వికాస్‌రాజ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

జిల్లాల్లో జడ్జీల బదిలీలు

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న 17 మంది జడ్జీలను హైకోర్టు శనివారం బదిలీ చేసింది. బదిలీ అయిన వారిలో సీబీఐ కోర్టు జడ్జి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, హైకోర్టు రిజిస్ట్రార్లు ఇద్దరు ఉన్నారు. బదిలీ అయిన జడ్జీలందరూ వివిధ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పులు, రిజర్వు చేసిన కేసుల్లో తుది ఉత్తర్వులను జారీ చేయాలంది. మే 1లోగా కొత్త పోస్టులను స్వీకరించాలంది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ చైర్మెన్, నాంపల్లి కోర్టు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, సిద్ధిపేట మొదటి అదనపు జిల్లా జడ్జి, హైకోర్టు రిజిస్ట్రార్ (ఇన్‌ఫ్రా), హైకోర్టు రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్), సీబీఐ కోర్టు జడ్జి, రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌లోని ఫ్యామిలీ కోర్టు అదనపు జడ్జి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి, సీబీఐ ప్రత్యేక కోర్టు ప్రిన్సిపల్ జడ్జి తదితర పోస్టుల్లోని వారిని బదిలీ చేసింది.

ఊచకోత.. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ విశ్వరూపం వర్ణించేందుకు ఈ పదం సరిపోదు!. పవర్‌ప్లేలో పవర్‌ఫుల్ బ్యాటింగ్ చేసిన ట్రావిశ్ హెడ్ (89), అభిషేక్ శర్మ (46) సరికొత్త రికార్డులు నమోదు చేశారు. తొలి ఆరు ఓవర్లలోనే 125 పరుగులు చేసిన సన్‌రైజర్స్..ఫిరోజ్ షా కోట్ల మైదానంలో అత్యధిక పరుగుల చేసిన జట్టుగా నిలిచింది. షాబాజ్ అహ్మద్ (59 నాటౌట్) అర్ధ సెంచరీతో మెరవటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 266/7 పరుగుల భారీ స్కోరు సాధించింది.ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 199 పరుగులకు కుప్పకూలగా.. హైదరాబాద్ 67 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

మళ్లీ ఊచకోత

- హెడ్, అభిషేక్, షాబాజ్ విధ్వంసం
- క్యాపిటల్స్‌పై సన్‌రైజర్స్ ఘన విజయం


హైదరాబాద్ 266/7, ఢిల్లీ 199/10

నవతెలంగాణ-న్యూఢిల్లీ

సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఎదురులేదు. భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 67 పరుగుల తేడాతో గెలుపొందిన సన్‌రైజర్స్ హైదరాబాద్ సీజన్లో ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ధనాధన్ దంచుడు మంత్రతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ రికార్డు 266/7 పరుగులు చేసింది. ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89, 32 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సులు), అభిషేక్ శర్మ (46, 12 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సులు), షాబాజ్ అహ్మద్ (59 నాటౌట్, 29 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు) అదరగొట్టారు. రికార్డు ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 19.1 ఓవర్లలో 199 పరుగులకు కుప్పకూలింది. జేక్ ఫ్రేసర్ (65, 18 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సులు), అభిషేక్ పోరెల్ (42, 22 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), రిషబ్ పంత్ (44, 35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ పేసర్ నటరాజన్ (4/19)తో సూపర్ ప్రదర్శన చేశాడు. ట్రావిశ్ హెడ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

హైలైట్స్ తరహా ఇన్నింగ్స్ : టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు కలల ఆరంభం అందించారు. ట్రావిశ్ హెడ్ (89), అభిషేక్ శర్మ (46) తొలి వికెట్‌కు 6.2 ఓవర్లలోనే 131 పరుగులు జోడించారు. ఆరు సిక్సర్లు, 2 ఫోర్లతో అభిషేక్ రికార్డు అర్థ సెంచరీ ముంగిట నిలిచాడు. కానీ కుల్దీప్ మాయకు వికెట్ కోల్పోయాడు. ట్రావిశ్ హెడ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఏడు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ బాదిన హెడ్..పవర్‌ప్లేలో విధ్వంసానికి సరికొత్త నిర్వచనం ఇచ్చాడు. ఓపెనర్ల విధ్వంసంతో సన్‌రైజర్స్ రికార్డు స్కోరుకు గట్టి పునాది వేసుకుంది. అరాచక హిట్టింగ్‌తో దూసుకెళ్తున్న సన్‌రైజర్స్‌కు కుల్దీప్ యాదవ్ బ్రేక్ వేశాడు. అభిషేక్, హెడ్, మార్‌క్రామ్, నీతీశ్ కుమార్ వికెట్లతో క్యాపిటల్స్‌కు ఊరట అందించాడు. ఒకే ఓవర్లో అభిషేక్, మార్‌క్రామ్‌ను కుల్దీప్ అవుట్ చేయగా.. హెడ్, క్లాసెన్‌లు సైతం వరుస బంతుల్లోనే నిష్క్రమించారు. దీంతో మిడిల్ ఓవర్లలో సన్‌రైజర్స్ రన్‌రేట్ కాస్త తగ్గింది. అయినా, నితీశ్ కుమార్ (37)తో కలిసి షాబాజ్ అహ్మద్ (59 నాటౌట్) కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. రెండు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 28 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన షాబాజ్ డెత్ ఓవర్లలో చెలరేగాడు. అబ్దుల్ సమద్ సైతం తోడవటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 266 పరుగులు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో అక్షర్ పటేల్ (1/29) ఆకట్టుకున్నాడు.





ఐపీఎల్ 2024 పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	వి	ఓ	పా
1 రాజస్థాన్	07	06	01	12
2 హైదరాబాద్	07	05	02	10
3 కోల్‌కత	06	04	02	08
4 చెన్నై	07	04	03	08
5 లక్నో	07	04	03	08
6 ముంబయి	07	03	04	06
7 ఢిల్లీ	08	03	05	06
8 గుజరాత్	07	03	04	06
9 పంజాబ్	07	02	05	04
10 బెంగళూర్	07	01	06	02

మ్యా : మ్యాచులు, వి : విజయాలు, ఓ : ఓటములు, పా : పాయింట్లు

పవర్‌ఫుల్ ప్లే

టాస్ నెగ్గి తొలుత సన్‌రైజర్స్‌కు బ్యాటింగ్ అప్పగించి ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాత్మక తప్పిదం చేసింది. ట్రావిశ్ హెడ్ (89), అభిషేక్ శర్మ (46) తొలి ఆరు ఓవర్లలోనే ఊచకోత కోశారు. పవర్‌ప్లేలో ప్రపంచ రికార్డులు బద్దలుకొట్టారు. నోకియా, లలిత్ యాదవ్, కుల్దీప్, ముకేశ్ కుమార్, ఖలీల్‌లను ఉతికారేసిన ఓపెనర్లు టీ20 క్రికెట్ చరిత్రలోనే పవర్‌ప్లేలో (125/0) అత్యధిక స్కోరు చేశారు. తొలి రెండు ఓవర్లలో అభిషేక్ రెండు బౌండరీలతో మెరువగా.. హెడ్ విరుచుకుపడ్డాడు. మూడు సిక్సులు, మూడు ఫోర్లతో విధ్వంసం చేశాడు. నోకియా వేసిన నాల్గో ఓవర్లో నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్ బాదిన హెడ్ క్యాపిటల్స్ బౌలర్లలో భయం పుట్టించాడు. బంతి కుల్దీప్‌కు అందించినా ఎటువంటి ఉపయోగం లేకపోయింది. కుల్దీప్‌పై అభిషేక్ మూడు సిక్సర్లు బాదగా.. అంతకుముందే రెండు సిక్సర్లు కొట్టాడు. ముకేశ్ కుమార్‌ను హెడ్ వదల్లేదు. నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో దంచికొట్టాడు. పవర్‌ప్లేలో హెడ్ 26 బంతుల్లో 84 పరుగులు చేయగా..అభిషేక్ 10 బంతుల్లో 40 పరుగులు పిండుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 50 మార్క్‌ను 16 బంతుల్లోనే చేరుకోగా.. ట్రావిశ్ హెడ్ సైతం 16 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. 4.6 ఓవర్లలోనే 100 పరుగులు చేసిన సన్‌రైజర్స్ టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా మూడెంకల స్కోరు చేసిన జట్టుగా నిలిచింది. తొలి ఆరు ఓవర్లలో 20.68 రన్‌రేట్‌తో చెలరేగిన హెడ్, అభిషేక్ సన్‌రైజర్స్ ఊచకోతను కొనసాగించారు.



వినేశ్ ఫోగట్‌కు పారిస్ బెర్త్

అన్షు, రీతిక సైతం అర్హత

న్యూఢిల్లీ : భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఒలింపిక్స్‌లో ఏ భారత మహిళా రెజ్లర్ రెండు సార్లు పోటీపడలేదు. వినేశ్ ఫోగట్ రికార్డు స్థాయిలో మూడోసారి ఒలింపిక్స్‌లో ఉడుం పట్టుకు సిద్ధం కానుంది. ఏసియన్ ఒలింపిక్ క్వాలిఫయర్‌లో వినేశ్ ఫోగట్ సత్తా చాటింది. మహిళల 50 కేజీల విభాగం సెమీఫైనల్లో కజకిస్థాన్ రెజ్లర్ లారాపై 4.18 నిమిషాల కుస్తీలో 10-0తో సాంకేతిక ఆధిపత్యంతో విజయం సాధించింది. వరల్డ్ సిల్వర్ మెడలిస్ట్ అన్షు మాలిక్ ఉజ్బెకిస్థాన్ రెజ్లర్ సోబిరోవపై 2.48 నిమిషాల్లో 11-0తో గెలుపొందగా.. అండర్-23 వరల్డ్ చాంపియన్ రీతిక 7-0తో చైనీస్ తైపీ రెజ్లర్ చాంగ్‌ను చిత్తు చేసింది. మహిళల 57 కేజీల విభాగంలో అన్షు మాలిక్, 76 కేజీల విభాగంలో రీతిక భారత్‌కు ఒలింపిక్ బెర్త్‌లు సాధించారు. నేడు జరిగే ఫైనల్లో ముగ్గురు భారత రెజ్లర్లు పసిడి కోసం ఓ పట్టు పట్టనున్నారు.

కెఎల్ రాహుల్, రుతురాజ్‌కు జరిమానా

లక్నో : లక్నో సూపర్‌జెయింట్స్, చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్లకు మ్యాచ్ రిఫరీ జరిమానా విధించాడు. శుక్రవారం లక్నో ఎకానె స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నిర్దేశిత సమయంలో ఓవర్ల కోట పూర్తి చేయటంలో ఇరు జట్లు విఫలం అయ్యాయి. దీంతో మ్యాచ్ రిఫరీ ఇరు జట్ల కెప్టెన్లకు జరిమానా విధించాడు. ఐపీఎల్ 17వ సీజన్‌లో లక్నో కెప్టెన్ కెఎల్ రాహుల్, చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌లకు ఇదే తొలి స్లో ఓవర్‌రేట్ తప్పిదం కావటంతో చెరో రూ.12 లక్షల జరిమానాతో సరిపెట్టాడు.

రేసు రసవత్తరం

- రేసులో ముగ్గురు గ్రాండ్‌మాస్టర్స్
- ఫిడె క్యాండిడేట్స్ చెస్ 2024



టోరంటో (యుఎస్‌ఏ) : ప్రతిష్టాత్మక ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ అంతిమ ఘట్టానికి చేరుకుంది. ఎనిమిది మంది అగ్రశ్రేణి గ్రాండ్‌మాస్టర్లు పోటీపడుతున్న ఈ టోర్నీలో టైటిల్ రేసులో ముగ్గురు గ్రాండ్‌మాస్టర్స్ నిలిచారు. అందులో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్ ముందు వరుసలో ఉన్నారు. 12 రౌండ్ల పోటీల అనంతరం డి. గుకేశ్, ఐయాన్ (రష్యా), హికారు నకమురు (యుఎస్‌ఏ)లు 7.5 పాయింట్లతో సమవుజ్జీలుగా నిలిచారు. టోర్నమెంట్ ఫేవరేట్ ఫాబియానో కారౌనా 7.0 పాయింట్లతో నాల్గో స్థానంలో నిలిచి ఆశలు నిలుపుకున్నాడు. రెండు రోజుల్లో చివరి రెండు రౌండ్ల మ్యాచ్‌లు ఉండనున్నాయి. గుకేశ్ తొలుత తెల్లపావులతో అలెరాజతో పోటీపడనుండగా.. హికారు నకమురతో నల్లపావులతో ఆడాల్సి ఉంటుంది. 2013 ఫిడె క్యాండిడేట్స్ తర్వాత మళ్లీ ఆ స్థాయిలో ఉత్కంఠ రేపిన టోర్నీ ఇదే కావటం విశేషం. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన గ్రాండ్‌మాస్టర్..ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో డింగ్ లైరెన్ (చైనా)తో పోటీపడేందుకు అర్హత సాధించనున్నాడు.

మను భాకర్ రికార్డు గురి

ఒలింపిక్ సెలక్షన్ ట్రయల్స్



న్యూఢిల్లీ : భారత స్టార్ షూటర్, ఒలింపియన్ మను భాకర్ కీలక సమయంలో భీకర ఫామ్‌లోకి వచ్చింది. మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగం ఫైనల్లో మను భాకర్ ప్రపంచ రికార్డు బద్దలు కొట్టింది. శనివారం డా.కర్ణిసింగ్ రేంజ్‌లో జరిగిన ఫైనల్లో మను భాకర్ 47/50 స్కోరు చేసింది. ఏడుసార్లు పర్‌ఫెక్ట్ 5, మూడు 4 స్కోరు చేసిన మను భాకర్.. ప్రపంచ రికార్డు కంటే ఆరు పాయింట్లు ఎక్కువ స్కోరు చేసింది. క్వాలిఫికేషన్‌లో 582 పాయింట్లు సాధించిన మను భాకర్.. ఫైనల్లో విజేతగా నిలువటంతో అర్హత స్కోరుకు 0.60 పాయింట్లను దక్కించుకోనుంది. తెలుగు తేజం ఇషా సింగ్ అర్హత రౌండ్‌లో 585 పాయింట్లతో టాప్ లేపగా.. రిథమ్ సంగ్వాన్ 574 పాయింట్లు స్కోరు చేసింది. మను భాకర్, రిథమ్ సంగ్వాన్, ఇషా సింగ్‌లు 25 మీటర్ల స్పోర్ట్ పిస్టల్‌తో పాటు 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలోనూ ఒలింపిక్ బెర్త్ కోసం పోటీపడుతున్నారు. నాలుగు రౌండ్ల సెలక్షన్ ట్రయల్స్‌లో షూటర్ల టాప్-3 స్కోర్లను పరిగణనలోకి తీసుకుంటారు.



విశాల్

పైసా వసూల్ సినిమా

విశాల్, ప్రియా భవానీ శంకర్ హీరో, హీరోయిన్లుగా జీ స్టూడియోస్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా 'రత్నం' చిత్రాన్ని నిర్మించాయి. హరి దర్శకత్వంలో కార్తికేయన్ సంతానం దీన్ని తెరకెక్కించారు. ఈ మూవీని శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ పై తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నారు.

ఈనెల 26న ఈ సినిమా రాబోతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశాల్ మాట్లాడుతూ, 'హరితో 'భరణి, పూజ' సినిమాలు చేశాను. అవి పెద్ద హిట్లు అయ్యాయి. ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రాబోతోంది. దేవీ శ్రీ ప్రసాద్ మంచి సంగీతం, ఆర్‌ఆర్ ఇచ్చారు. డైలాగ్ రైటర్ రాజేష్ వల్ల ఇది స్ట్రెయిట్ తెలుగు సినిమాలా అనిపిస్తుంది. మాతో కలిసిన ఆదిత్య మ్యూజిక్‌కు థ్యాంక్స్. ప్రియా భవానీ శంకర్ క్యారెక్టర్ ఈ సినిమాకు ప్రాణం. మీరు పెట్టే డబ్బులకు సరిపడా వినోదం ఇస్తాం. కచ్చితంగా పైసా వసూల్ సినిమా అవుతుంది. సతీష్ ఈ సినిమాను తీసుకున్నందుకు థ్యాంక్స్' అని తెలిపారు.

'విశాల్, హరి చిత్రాలంటే అలా పరిగెడుతూనే ఉంటాయి. ఈ మూవీలో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయి. ఈ నెల26న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీగా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం' అని డిస్ట్రిబ్యూటర్ సతీష్ చెప్పారు.

డార్లింగ్‌గా ప్రియదర్శి



ప్రియదర్శి, నభా నటేష్

'హను-మాన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాత నిరంజన్ రెడ్డి, చైతన్య సమర్పణలో తమ తదుపరి సినిమాని అనౌన్స్ చేశారు . ప్రియదర్శి, నభా నటేష్ జంటగా రొమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి 'డార్లింగ్' అనే టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. 'వై దిస్ కొలవెరి' అనేది ట్యాగ్‌లైన్. ఈ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.'నిరంజన్ చాలా ప్యాషన్ ఉన్న నిర్మాత. 'హనుమాన్' విడుదలకు సిద్ధమౌతున్న సమయంలో దర్శితో సినిమాని టేకప్ చేశారు. ఇంత మంచి కథని వదులుకోలేనని చెప్పారు. దర్శకుడు అశ్విన్‌కి చాలా ప్యాషన్, ఎనర్జీ ఉంది. నభా లాంటి మంచి నటి ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం అన్నీ సరిగ్గా సమకూరినట్లయింది. 'హనుమాన్' ఎంత పెద్ద సక్సెస్ అయ్యిందో డార్లింగ్ కూడా అంతటి పెద్ద విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు.

'నన్ను నమ్మి ఈ కథని నాతో చేసిన దర్శక, నిర్మాతల నమ్మకం హనుమాన్ అంత బలాన్ని ఇచ్చింది. ప్రభాస్‌కి, ఫ్యాన్స్ అందరికీ ధన్యవాదాలు. ప్రభాస్‌ని ప్రేమతో పిలుచుకునే టైటిల్ ఈ సినిమాకి పెట్టడం మాకు చాలా గర్వకారణం. ఈ సినిమాతో ఖచ్చితంగా ప్రేక్షకులని ఎంటర్‌టైన్ చేస్తాం. ఇది డార్లింగ్ ప్రామిస్' అని హీరో ప్రియదర్శి అన్నారు.

నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ,'దర్శకుడు అశ్విన్ నమ్మింది అద్భుతంగా తెరపై తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమా ప్రేక్షకులని అలరిస్తుందని నమ్ముతున్నాం' అని తెలిపారు. 'ప్రియదర్శికి ఈ కథ చెప్పగానే తప్పకుండా చేద్దామని మాటిచ్చారు. మా కలలని నమ్మే వ్యక్తి కోసం ఎదురుచూశాం. నిర్మాత నిరంజన్, చైతన్య మా కలల్ని సాకారం చేశారు. కథ చెప్పగానే నమ్మారు. శరవేగంగా సినిమాని చేశాం' అని దర్శకుడు అశ్విన్ రామ్ చెప్పారు.

నవచిత్రం

తండ్రి కోసం కొడుకు పోరాటం



కార్తికేయ, చిరంజీవి, ప్రశాంత్ రెడ్డి చంద్రపు

యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం'. ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకుడు. ఈ చిత్ర టీజర్‌ను 'విశ్వంభర' సినిమా సెట్‌లో చిరంజీవి రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'టీజర్, టైటిల్ ఆసక్తికరంగా, ఆకట్టుకునేలా ఉన్నాయి. నా అభిమాని, తమ్ముడు లాంటి కార్తికేయ హీరోగా నటిస్తున్న సినిమా ఇది. ఈ సినిమా బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటాను. ప్రశాంత్ రెడ్డి లాంటి యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ టాలీవుడ్‌కు రావాలి. ఈ టీజర్ చూస్తుంటే తండ్రీ కొడుకు మధ్య మంచి ఎమోషన్‌తో సాగే సినిమా అనిపిస్తోంది. యాక్షన్ బాగుంది' అని తెలిపారు.

'ప్రతి ఒక్కరి లైఫ్‌లో ఒకడుంటాడు. వాడి కోసం ఏం చేయడానికైనా మనం వెనకాడం, నా లైఫ్‌లో అది మా నాన్న అని కార్తికేయ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఫాదర్, సన్ ఎమోషన్, హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్సులు టీజర్‌కు హైలైట్‌గా నిలిచాయి. కార్తికేయ ఎనర్జిటిక్‌గా కనిపించారు. అన్ని ఎమోషన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో 'భజే వాయు వేగం' సినిమా రూపొందించినట్లు టీజర్‌తో తెలుస్తోంది.

ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.

అన్ని భాషల ప్రేక్షకులకు నచ్చే శబరి



మహేంద్రనాథ్

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మీడియాతో ముచ్చటించారు.

- ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం వరలక్ష్మీ శరత్ కుమార్. ఈ కథని తొలుత ఆమే విన్నారు. అలాగే ఆమె ముందు నుంచి మంచి క్యారెక్టర్లు సెలెక్ట్ చేసుకుంటున్నారు. ఆవిడ ఓకే చేశారంటే 50 పర్సెంట్ నేను సేఫ్ అని 'శబరి'కి ఓకే చెప్పా.
- ఇందులో మదర్ అండ్ డాటర్ ఎమోషన్, సెంటిమెంట్. అది ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే పాయింట్. ఎంత బాగా చెప్పగలిగితే అంత బాగా జనాల్లోకి వెళుతుంది. ఒక బిడ్డ కోసం తల్లి పడే తపనను తీసుకుని సైకలాజికల్ థ్రిల్లర్‌గా ప్లాన్ చేశాం. ఎమోషన్స్ డిఫరెంట్ వేలో చెప్పాం. రిస్క్ అయినప్పటికీ ఐదు భాషల్లో చేద్దామంటే ఓకే చెప్పా. కన్నడ, మలయాళ, తమిళ డిస్ట్రిబ్యూటర్లతో మాట్లాడటం నాకు కొత్త. అయినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా బాగా చేస్తున్నా. అంతేకాదు అన్ని భాషల్లోనూ ఒకే రోజు నేనే ఓన్ రిలీజ్ చేస్తున్నా. ఇందులో ఇతర భాషలకు చెందిన ఆర్టిస్టులు ఉన్నారు. గోపీసుందర్ మంచి మ్యూజిక్, రీ రికార్డింగ్ ఇచ్చారు. అన్ని భాషల ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది.
- కథలో భాగంగా యాక్షన్ సీక్వెన్సులు డిజైన్ చేశాం. ఎమోషనల్ డ్రామా కంటిన్యూ అవుతున్న తరుణంలో యాక్షన్ వస్తుంది వరలక్ష్మి ఎంతో కష్టపడి యాక్షన్ సీక్వెన్సులు చేశారు. ఆమె నిర్మాతలకు ఆవిడ చేసే మేలు చాలా మందికి తెలియదు. 'మీకు మరో సినిమా చేస్తాను. మనం చేద్దాం' అని నాతో చెప్పడం ఆనందంగా ఉంది.
- వరుణ్ సందేశ్ హీరోగా, నిర్మాతగా నా రెండో సినిమా ప్రొడక్షన్‌లో ఉంది. బిగ్ బాస్ అమర్ దీప్, సురేఖా వాణి కుమార్తె సుప్రీత జంటగా మూడో సినిమా చేస్తున్నా.

రెట్టింపు వినోదం



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన 'మ్యాడ్' చిత్రం ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఆ బ్లాక్‌బస్టర్ చిత్రానికి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్'ని రూపొందిస్తున్నారు. 'మ్యాడ్'తో రచయిత-దర్శకుడిగా పరిచయమైన కళ్యాణ్ శంకర్ 'మ్యాడ్ స్క్వేర్'తో రాబోతున్నారు.

'మ్యాడ్'లో నటించి మెప్పించిన యువ కథానాయకులు నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం ఈ సీక్వెల్ కోసం మళ్ళీ రంగంలోకి దిగారు. కథానాయికల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. మ్యాడ్ ఎంతలా నవ్వులు పంచిందో, దానికి రెట్టింపు వినోదం సీక్వెల్ ద్వారా అందించబోతున్నట్లు మేకర్స్ తెలిపారు.

ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 'మ్యాడ్ స్క్వేర్' సినిమా ప్రారంభోత్సవానికి సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు కె.వి. అనుదీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడుకి స్క్రిప్ట్ అందజేసిన సిద్ధు జొన్నలగడ్డ, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు .అలాగే నిర్మాత సూర్యదేవర నాగవంశీ కుమార్తె, ఆయన సోదరీమణులు హారిక సూర్యదేవర, హాసిని సూర్యదేవర కూడా 'మ్యాడ్ స్క్వేర్' ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర హారిక, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

కలం వీరులకు ట్రిబ్యూట్



మూర్తి దేవగుప్తాపు

నారా రోహిత్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తూ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తాపు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న చిత్రం 'ప్రతినిధి 2'. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్‌పై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఈనెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో దర్శకుడు మూర్తి దేవగుప్తా చిత్ర విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు. 'ప్రతినిధి 1' ఎజెండా వ్యవస్థని ప్రశ్నించడం. అందులో ఏ పార్టీని టార్గెట్ చేయలేదు. 'ప్రతినిధి 2' ఎజెండా కూడా అదే. అయితే 'ప్రతినిధి 1'లో సిస్టం బయట నుంచి ప్రశ్నిస్తాడు. ఇందులో సిస్టం లోపల ఉండి ప్రశ్నిస్తాడు. సినీ గోయర్స్, సినీ లవర్స్ ఇష్టపడే సినిమా ఇది. పక్కా కమర్షియల్ థ్రిల్లర్. 'ఠాగూర్, లూసిఫర్, ఒకే ఒక్కడు, భారతీయుడు, లీడర్' ఈ సినిమాలన్నీ ఏ పార్టీని టార్గెట్ చేసినవి కాదు. వ్యవస్థని ప్రశ్నించేవే. 'ప్రతినిధి 2' కూడా అంతే. ప్రతి జర్నలిస్ట్‌కి ప్రతిరూపంగా ఇందులో హీరో పాత్ర ఉంటుంది. కలం వీరులకు, యోధులకు ఒక ట్రిబ్యూట్‌లా ఉంటుంది. ఇందులో హీరో వ్యవస్థని ప్రశ్నించడం నుంచి మొదలు పెడితే దానిని క్లీన్ చేసే పరిస్థితి వరకూ వెళ్తాడు' అని చెప్పారు.

డ్రైవర్ల సంక్షేమం ముఖ్యం



తెలుగు మోషన్ పిక్చర్స్ టీవీ, వెబ్ సిరీస్ అండ్ డిజిటల్ డ్రైవర్స్ యూనియన్ ఎన్నికలు ఇటీవల హైదరాబాద్‌లో జరిగాయి.

ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బి.సీతారామ్, ప్రధాన కార్యదర్శిగా మొగల్ మైభుబ్ బేగ్ (అలియాస్ కదిరి బాష), కోశాధికారిగా కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్‌రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శిగా బి.లక్ష్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి. జమాలుద్దీన్ విజయం సాధించారు. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, డైరెక్టర్ బోయపాటి శ్రీను, ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎన్.దొర, కోశాధికారి సురేష్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన తెలుగు మోషన్ పిక్చర్స్ టీవీ వెబ్ సిరీస్ అండ్ డిజిటల్ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం సభ్యుల సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

తెలంగాణ రాష్ట్ర ఉనికి

తెలంగాణలో మండలాలు

తెలంగాణలో జిల్లాల విభజనకు పూర్వం మండలాల సగటు సంఖ్య 46 ఉండగా, విభజన తర్వాత మండలాల సగటు 19కు తగ్గింది.

తెలంగాణలో మండలాలు ఎక్కువ గల జిల్లాలు

1. నల్గొండ (31)
2. రంగారెడ్డి (27)
3. నిజామాబాద్ (27)
4. సంగారెడ్డి (26)

తెలంగాణలో మండలాలు తక్కువ గల జిల్లాలు

1. వరంగల్ అర్బన్ (11)
2. జోగులాంబ గద్వాల్ (12)
3. రాజన్న సిరిసిల్ల (13)
4. జనగామ (13)

రెవెన్యూ డివిజన్లు ఎక్కువ గల జిల్లా: రంగారెడ్డి

తెలంగాణలో రెవెన్యూ డివిజన్లు తక్కువ గల జిల్లాలు :

1. హైదరాబాద్ (1)
2. వరంగల్ అర్బన్ (1)
3. వనపర్తి (1)

తెలంగాణలో రెవెన్యూ గ్రామాలు ఎక్కువ గల జిల్లా :

1. రంగారెడ్డి (604)
2. సంగారెడ్డి (601)
3. నల్గొండ (565)

తెలంగాణలో రెవెన్యూ గ్రామాలు తక్కువ గల జిల్లా :

1. హైదరాబాద్ (67)
2. వరంగల్ అర్బన్ (124)
3. మేడ్చల్ మల్కాజిగిరి (163)

రాష్ట్రంలో గల గ్రామపంచాయితీలు - 8,695

అత్యధిక గ్రామ పంచాయితీలు గల జిల్లా –

1. నల్గొండ (502)
2. సంగారెడ్డి (475)

అతి తక్కువ గ్రామ పంచాయితీలు గల జిల్లా

1) మేడ్చల్ మల్కాజ్‌గిరి (77)

. రాష్ట్రంలో గ్రామ పంచాయితీలు లేని జిల్లా – హైదరాబాద్

నోట్: తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018ను అనుసరించి రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలు, గ్రామ పంచాయితీ వార్డులను రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించింది. రాష్ట్రంలో మొత్తం 12,751 గ్రామ పంచాయితీలు, 1,13,380 వార్డులు ఉన్నాయి. నల్లగొండ జిల్లాల్లో అత్యధికంగా 844 గ్రామ పంచాయితీలు, మేడ్చల్ జిల్లాల్లో అత్యల్పంగా 61 గ్రామ పంచాయితీలు ఉన్నాయి.



రాష్ట్ర పరిపాలన అంశాలు

- రెవెన్యూ డివిజన్లు – 68
- రెవెన్యూ గ్రామాలు – 10,859
- రెవెన్యూ మండలాలు – 584
- మండల ప్రజా పరిషత్‌లు – 438
- జిల్లా ప్రజా పరిషత్‌లు – 9

గమనిక: జిల్లా ప్రజా పరిషత్ లేని జిల్లా హైదరాబాద్

ప్రజాప్రతినిధులు:

- . రాష్ట్రంలో శాసన సభ(అసెంబ్లీ) స్థానాలు : 119+ఆంగ్లో ఇండియన్
- రాష్ట్రంలో శాసన మండలి స్థానాలు – 40
- రాష్ట్రంలో గల లోక్‌సభ స్థానాలు – 17
- రాష్ట్రంలో గల రాజ్యసభ స్థానాలు – 7
- రాష్ట్రంలో గల జెడ్పిటిసిలు – 438
- రాష్ట్రంలో గల ఎమ్‌పిటిసిలు – 6,456
- రాష్ట్రంలో గల ఎమ్‌పిపిలు – 438

నోట్ : విభజనకు గురి కాని జిల్లా హైదరాబాద్ స్టేట్ డెవెలప్‌మెంట్ ఇండెక్స్:

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సూచిక విలువ: 0.52
- రాష్ట్రంలో జిల్లా అభివృద్ధి సూచిక అధికంగా గల జిల్లా – మేడ్చల్ మల్కాజ్‌గిరి (0.70)
- రాష్ట్రంలో జిల్లా అభివృద్ధి సూచిక తక్కువగా గల జిల్లా – కుమురం భీం అసిఫాబాద్ (0.21)

తెలంగాణ తల్లి - ప్రత్యేకత

- తెలంగాణ తల్లి అనే భావనను తొలిసారి ప్రజలలోకి తీసుకు వచ్చినది – దాశరథి కృష్ణమాచార్య
- తెలంగాణ తల్లి భావనను ఉద్యమ ప్రతీకగా ముందుకు తీసుకువచ్చినది – కల్వకుంట్ల చంద్రశేఖర్రావు
- తెలంగాణ తల్లి రూపాన్ని మొదటిసారి చిత్రించినది – బైరోజు వెంకటరమణాచారి.
- తెలంగాణ తల్లి ఎడమ చేతిలో – బతుకమ్మ (ప్రత్యేకంగా తెలంగాణకే చెందిన పండుగ బతుకమ్మ)
- తెలంగాణ తల్లి కుడి చేతిలో – మొక్కజొన్న కంకి (తెలంగాణ ప్రాంతం మెట్ట పంటలకు ప్రసిద్ధి)
- తెలంగాణ తల్లి కిరీటంలో, వడ్డాణంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కోహినూర్ వజ్రం, జాకబ్ వజ్రం వున్నాయి. ఇవి తెలంగాణకు చెందిన వజ్రాలు.
- తెలంగాణ తల్లి కాలిమట్టెలు – ముత్తైయిదకు చిహ్నం (ఈ వెండి మట్టెలు కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ ఆభరణాలకు ప్రసిద్ధి)
- తెలంగాణ తల్లి ధరించిన చీర – గద్వాల్, పోచంపల్లి

అమరవీరుల స్థూపం

- హైదరాబాద్‌లోని అసెంబ్లీకి ఎదురుగా వున్న గన్‌పార్క్‌లోని తెలంగాణ అమర వీరుల స్థూపానికి 1970 ఫిబ్రవరి 23న నగర మేయర్ ఎస్. లక్ష్మీ నారాయణ మరియు మానిక్‌రావు (ఎం.ఎల్.ఏ) కలిసి శంఖుస్థాపన చేశారు.
- గన్పార్క్ అమరవీరుల స్థూపానికి వస్తు సేకరణ చేసినది – ప్రతాప్ కిషోర్, విలియమ్స్ అంతి
- ఈ స్థూపం పూర్తి అయినది – 1975
- ఈ స్థూపు రూపశిల్పి – ఎక్కా యాదగిరి

స్థూపం ప్రత్యేకత

- నల్లరాతి స్థూపం అడుగు భాగంలో 9 రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాలు అమరవీరుల శరీరాల్లోకి దూసుకుపోయిన బుల్లెట్ గుర్తులు.
- స్థూపంలో ఎర్రరాతి నల్లరాతిపై భాగంలో ఉంటుంది. ఈ ఎర్రరాతి సాహసాన్ని తెల్పుతుంది.
- ఈ ఎర్రరాతి భాగంలో మకర తోరణం ఉంటుంది. ఈ తోరణం అమరవీరులకు జోహార్లు సూచిస్తుంది.
- ఎర్రరాతి పై భాగంలో మళ్ళీ నల్లరాతిలో 9 గీతాలు ఉంటాయి. ఈ గీతలు 9 జిల్లాలను సూచిస్తాయి.
- నల్లరాతి స్తంబంపై భాగంలో ఎర్రరాతి వుంటుంది. ఈ ఎర్రరాతిలో అశోక చక్రం ఉంటుంది. ఈ చక్రం ధర్మాన్ని, సాహసాన్ని, నిజాయితీని సూచిస్తుంది.
- ఈ స్థూపం చివరి భాగంలో 9 తెల్లరాతి పుష్పాలు ఉంటాయి. ఇవి శాంతి, త్యాగానికి చిహ్నంగా ఉంటాయి.

రమణారెడ్డి :

- తెలంగాణ సాహిత్య అకాడమీ లోగోను రూపొందించాడు.

గణపతి స్తపతి:

- ఇతను ట్యాంక్‌బండ్‌లోని గౌతమబుద్ధుని రూపొందించాడు.


రవి శంకర్ (చెర్యాల) :

- ప్రపంచ తెలుగు మహాసభల లోగోను రూపొందించాడు.

సంసిద్ధత (డియస్సీ తెలుగు)


నానాపురం నర్సింహులు
9030057994

డియస్సీ తెలుగు – 2023కి సన్నద్ధమౌతున్న అభ్యర్థులకు శుభాభినందనలు. స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్ పరీక్షలకు కంటెంట్‌కి ఒకే సిలబస్ ఉన్నది. కావున ముందుగా సిలబస్‌ను ప్రింట్ తీసుకుని, దగ్గర పెట్టుకొని, గత ప్రశ్నా పత్రాలను పరిశీలించాలి. ముందు మీకు సిలబస్‌పైన ఒక అవగాహన ఉండాలి. ఎందుకంటే పోటీ పరీక్షలలో ఎప్పుడూ సిలబస్‌ను దాటి చదవకూడదు. గత ప్రశ్నాపత్రాలను పరిశీలించడం చాలా ముఖ్యమని గ్రహించండి. కేవలం భాషాపండిట్ (LP- Telugu) కి మాత్రమే సన్నద్ధం కాదల్చుకుంటే కంటెంట్ తెలుగు కొరకు పదోతరగతి వరకు తెలంగాణ రాష్ట్ర పాఠ్యగ్రంథాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలి. అలాగే పదో తరగతి వరకు ఉన్న పాఠ్య గ్రంథాలలోని పాఠ్యాంశాలు, కవులు/రచయితలు, వారికి సంబంధించిన బిరుదులు, విశేషాలు, మూల గ్రంథాలపై అవగాహన కచ్చితంగా ఉండాలి. అదే విధంగా స్కూల్ అసిస్టెంట్ తెలుగుకి మాత్రమే సన్నద్ధమయ్యేవారు ఇంటర్మీడియట్ వరకు పాఠ్యాంశాల విశేషాలపై దృష్టి సారించాలి.



పక్కా ప్రణాళికతో...

లాంగ్వేజ్ పండిట్ తెలుగు, స్కూల్ అసిస్టెంట్ తెలుగుకి ఒకే సిలబస్ కావున కంటెంట్ 88 ప్రశ్నలు డియస్సీలో అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు 1/2 మార్కు కావున 44 మార్కులు కంటెంట్‌కి ఇవ్వడం జరిగింది. కాబట్టి డియస్సీ తెలుగులో విజయం సాధించాలంటే 44 మార్కులపైన పట్టు సాధించాలి. అతి సులభంగా కంటెంట్‌ను పక్కా ప్రణాళికతో సిలబస్‌ను ముందు పెట్టుకొని సన్నద్ధమైతే మీరు తప్పక విజయం సాధించగలుగుతారు. డియస్సీ తెలుగులో ఉండే మొత్తం 80 మార్కులలో 44 మార్కులు ఈ కంటెంట్‌కే ఉంటాయి. కావున ముందు మీ ప్రణాళికలో కంటెంట్ పూర్తి చేయడం పెట్టుకుంటే మంచి మార్కులతో పాటు ఆత్మ విశ్వాసంతో డియస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధిస్తారు.

గత డియస్సీలో ప్రశ్నలు అడిగిన తీరు

డియస్సీ స్కూల్ అసిస్టెంట్–2028లో నిర్దేశిత పాఠ్యప్రణాళికను అనుసరించి ప్రశ్నలు వచ్చిన విధానం చూస్తే కాస్త విశ్లేషణాత్మక, కఠినాత్మక ప్రశ్నల స్థాయి ఎక్కువగా కన్పిస్తుంది. ప్రధానంగా తెలుగులో గల ప్రామాణిక గ్రంథాలలోని విషయాలపైన అభ్యర్థుల అవగాహనను పరిక్షించడం జరిగింది. మూల గ్రంథాలు చదవాల్సి ఉందని తెలుస్తుంది.

ప్రామాణిక గ్రంథాలు

1. బాలవ్యాకరణం–చిన్నయసూరి
2. తెలుగుభాషా చరిత్ర – భద్రిరాజు కృష్ణమూర్తి
3. తెలుగు వాక్యం– చేకూరి రామారావు
4. తెలుగులో సాహిత్య విమర్శ – ఎస్.వి.రామారావు
5. సాహిత్య సోపానాలు – దివాకర్ల వేంకటావధాని
6. తెలుగు సాహిత్య సమీక్ష 1 11 – జీ.నాగయ్య
7. తెలుగు కవితా వికాసం – కడియాల రామ్‌మోహన్‌రాయ్
8. జానపదగేయ సాహిత్యం – బిరుదురాజు రామరాజు
9. తెలుగులో కవితోద్యమాలు – తెలుగు అకాడమీ
10. కావ్యాలోకం – తెలుగు అకాడమీ
11. ఆంధ్రవాఙ్మయ చరిత్ర – దివాకర్ల వేంకటావధాని
12. ఆధునిక భాషా సిద్ధాంతాలు – పి.ఎస్.సుబ్రమణ్యం

– తెలుగు సహాయాచార్యులు, ప్రభుత్వ డిగ్రీకళాశాల, శేర్‌లింగంపల్లి.

ప్లాస్టిక్‌ను నివారించాలి... పర్యావరణాన్ని కాపాడాలి


శ్రీదరాల రాము
9441184667

భూమి నీలిరంగులో కనిపించే మానవ నివాసయోగ్యమైన ఒక గ్రహం. నాలుగింట, మూడొంతుల భూమి నీటితో ఆవరించబడి ఉండటం వలన భూమి నీలి రంగులో కనిపిస్తుంది. ఎర్త్ డే మొదటిసారిగా ఏప్రిల్ 22, 1970న పాటించబడింది. ఇది ఆధునిక పర్యావరణ ఉద్యమానికి నాందిగా పరిగణించబడుతుంది. 1969లో శాంటా బార్బరా తీరంలో చమురు చిందటం వలన కలిగిన అపారమైన పర్యావరణ విధ్వంసానికి ప్రతిస్పందనగా, అమెరికా సెనేటర్ గేలార్డ్ నెల్సన్ పర్యా వరణాన్ని ఎలా రక్షించాలనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎర్త్ డేని స్థాపించారు. ఐక్యరాజ్యసమితి 2009 సంవత్సరంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న జరుపుకునే ధరిత్రి దినోత్సవాన్ని "ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే" గా నామకరణం చేసింది.

ప్రతి సంవత్సరం ధరిత్రి దినోత్సవాన్ని"ఎర్త్ డే. ఓ ఆర్ గ్" (EARTHDAY.ORG) అనే సంస్థ నిర్వహిస్తుంది. ఇది స్థిరమైన జీవనం, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడానికి పనిచేసే ప్రపంచ సంస్థ."ఎర్త్ డే.ఓఆర్ జి" లక్ష్యం ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ ఉద్యమాన్ని వైవిధ్య పరచడం, అవగాహన కల్పించడం. మొదటి ఎర్త్ డే (1970) నుండి అభివృద్ధి చెందుతూ, పర్యావరణ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి దాదాపు 192 దేశాలలో 150,000 కంటే ఎక్కువ భాగస్వాములతో కలిసి ఈ సంస్థ పని చేస్తుంది.ఇప్పుడు ప్రతి సంవత్సరం ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రజలు ఎర్త్ డే కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఏప్రిల్ 22ని ఎర్త్ డేగా ఎంచుకున్నారనడానికి ఓ కారణం ఉంది. 1970లో మొదటి ఎర్త్ డే ప్రారంభమైనప్పుడు నిర్వాహకులు కళాశాల క్యాంపస్లలో విద్యార్థులు గరిష్టంగా పాల్గొనే తేదీని కోరుకున్నారు. ఏప్రిల్ 22 స్ప్రింగ్ బ్రేక్, ఇది విద్యార్థులకు ఈవెంట్లు, ర్యాలీలను నిర్వహించడానికి అనుకూలమైన సమయం. అదనంగా, ఈ తేదీన ఏ మతపరమైన సెలవులు లేదా ఇతర ప్రధాన కార్యక్రమాలు లేవు. అందుకు ఈ రోజును అనువైనదిగా భావించారు.

ఎర్త్ డే 2024 థీమ్

ఎర్త్ డే 2024 థీమ్ (విషయము) ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్స్. ఈ థీమ్ ముఖ్య ఉద్దేశం. 2040 కల్లా 60 శాతం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, భూమిని ప్లాస్టిక్ రహితముగా మార్చడం. ఇది మనల్ని, పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద సమస్య అయిన ప్లాస్టిక్‌తో పోరాడటమే ప్లాస్టిక్ నివారణకు సరైన మార్గం.ప్లాస్టిక్‌లు విచ్ఛిన్నమైన తర్వాత కూడా, అవి మైక్రోప్లాస్టిక్లుగా భూమిలో మిగిలిపోతాయి. ప్లాస్టిక్లు మైక్రోప్లాస్టిక్లుగా విడిపోవడంతో విషపూరిత రసాయనాలు మన ఆహారం ద్వారా, నీటి వనరుల ద్వారా, మనం పీల్చే గాలి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి రక్త ప్రవాహం ద్వారా మైక్రోప్లాస్టిక్స్, పేరు సూచించినట్లుగా, చిన్న ప్లాస్టిక్ కణాలు. అధికారికంగా అవి ఐదు మిల్లీమీటర్ల (0.2 అంగుళాలు) కంటే తక్కువ వ్యాసం కలిగిన ప్లాస్టిక్లుగా నిర్వచించబడ్డాయి. దాదాపు 70శాతం దుస్తులు ముడి చమురుతో తయారవుతాయి, దీని ఫలితంగా ఉతికినప్పుడు ప్రమాదకరమైన మైక్రోఫైబర్లు విడుదలై పల్లపు ప్రదేశాలలో దీర్ఘకాలిక కాలుష్యాన్ని కలగజేస్తాయి. అదేవిధముగా దాదాపు 85శాతం వాడిన వస్త్రాలు ల్యాండ్ఫిల్ల లోనికి పారవేయపడి నేల కాలుష్యాన్ని కలగజేస్తాయి. కేవలం ఒక శాతం మాత్రమే రీసైకిల్ చేయబడతాయి.

> నాన్ స్టిక్ పాన్‌ల ఉపరితలం "పాలి టెట్రా ఫ్లోరో ఇథలీన్" అనే పాలిమర్‌తో పూత వేస్తారు. దీనినే "టెఫ్లాన్" గా వ్యవహరిస్తారు. ఇది ప్లాస్టిక్‌ల వలె కృత్రిమంగా తయారు చేయబడే ఒక పాలిమర్. ఇది ఒక క్యాన్సర్ కారకం. దోశలు మొదలైన ఆహార పదార్థాలు నాన్ స్టిక్ పాన్‌లో వండించటం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నది. నాన్‌స్టిక్ పాన్ వేడి చేయడం వల్ల టెఫ్లాన్ కరిగి ఆహారంలో కలుస్తుంది. దాని వల్ల మనిషి శరీరంలోకి వెళ్తుంది. అదే ఇనుప పెనం మీద అయితే ఎటువంటి కెమికల్స్ ఉండవు. గనుక ఇనుప పెనం మీద చేసిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది.



నాన్ స్టిక్ పాన్ దోశలతో క్యాన్సర్

నాన్ స్టిక్ పాన్‌ల ఉపరితలం "పాలి టెట్రా ఫ్లోరో ఇథలీన్" అనే పాలిమర్‌తో పూత వేస్తారు. దీనినే "టెఫ్లాన్" గా వ్యవహరిస్తారు. ఇది ప్లాస్టిక్‌ల వలె కృత్రిమంగా తయారు చేయబడే ఒక పాలిమర్. ఇది ఒక క్యాన్సర్ కారకం. దోశలు మొదలైన ఆహార పదార్థాలు నాన్ స్టిక్ పాన్‌లో వండించటం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నది. నాన్‌స్టిక్ పాన్ వేడి చేయడం వల్ల టెఫ్లాన్ కరిగి ఆహారంలో కలుస్తుంది. దాని వల్ల మనిషి శరీరంలోకి వెళ్తుంది. అదే ఇనుప పెనం మీద అయితే ఎటువంటి కెమికల్స్ ఉండవు. గనుక ఇనుప పెనం మీద చేసిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది.

సిగరెట్లతో ప్లాస్టిక్ కాలుష్యం

ప్లాస్టిక్స్ సీసాలు, స్ట్రాస్, ప్లాస్టిక్ సంచులు కన్నా సిగరెట్ పీకలు వాస్తవానికి ప్రపంచంలో అత్యధిక సమృద్ధిగా ఏర్పడే ప్లాస్టిక్ వ్యర్థాలు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానం చేసేవారు ప్రతి సంవత్సరం దాదాపు 6.5 ట్రిలియన్ సిగరెట్లను కొనుగోలు చేస్తున్నారు. "సెల్యులోజ్ అసిటేట్" అనే మానవ నిర్మిత ప్లాస్టిక్ పదార్థంతో తయారు చేయబడతాయి, వందలాది విష రసాయనాలను కలిగి ఉంటాయి. సిగరెట్ ఫిల్టర్లు, లేదా బట్స్లోని ప్లాస్టిక్ భాగం . సముద్ర జీవులపై సిగరెట్ పీకల ప్రభావముపై 2022 సంవత్సరంలో ఒక అధ్యయనం జరిగింది. ఈ అధ్యయనం ప్రకారం సముద్ర జంతువులు ప్లాస్టిక్‌ల వలన ఊపిరి ఆడక తీవ్రమైన అనారోగ్యానికి గురై మరణిస్తున్నాయని ఈ అధ్యయనం తెలియజేసింది. ఇదే పరిశోధన సిగరెట్ పీకల నుంచి విడుదలైన మైక్రోప్లాస్టిక్లు మానవ కణజాలాలలో ఎలా వచ్చి చేరుతున్నవో వివరించింది.

తూర్పు వైపుకు వంగిన భూమి అక్షం

భూమిపై నీటి అసమాన పంపిణీ వలన భూఅక్షము ప్రతి సంవత్సరము 1.7 ఇంచులు తూర్పు వైపుకు వంగిపోతున్నది. భూగర్భజలాలను వెలికితీసి మరో చోటుకు తరలిస్తుండడం వల్ల భూమి అక్షం తూర్పు వైపు 80 సెం.మీ వంగిపోయింది. ఈ మార్పు1993–2010 మధ్య కాలంలో జరిగింది. భూగర్భ జలాలను వెలికి తీయడం, నీటిని భారీగా సముద్రాల్లోకి తరలించడమే ఇందుకు కారణమని కొత్త అధ్యయనం తెలిపింది."బయటకు తీసిన భూగర్భజలాలు ఆవిరిగా మారి వాతావరణంలో చేరతాయి లేదా నదుల్లో కలుస్తాయి. తర్వాత వానల రూపంలో సముద్రంలో కలుస్తాయి. ఈ విధంగా నీరు భూభాగం నుంచి సముద్రాలకు చేరుతుంది.

1993–2010 మధ్య కాలంలో మానవులు 2,150 గిగాటన్నులు భూగర్భజలాలను వెలికితీశారని అధ్యయనాలు అంచనా వేశాయి. 2,150 గిగా టన్నుల నీరు 860 మిలియన్ ఒలంపిక్ స్విమ్మింగ్ పూల్స్‌ను నింపగలవు. 2,150 గిగా టన్నుల నీటి పరిమాణం అంటే 6 మి.మీకు పైగా సముద్ర మట్టాల పెరుగుదలకు సమానం.నీరు కదులుతున్నప్పుడు భూమి కూడా కాస్త భిన్నంగా తిరుగుతుంది.సముద్ర మట్టం పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీరప్రాంత జీవనానికి తీవ్ర ముప్పు ఏర్పడు తోంది. తుఫాను ఉప్పెనల తీవ్రత, వరదలు, తీర ప్రాంతాలకు నష్టం వాటిల్లడం వంటివి సంభవిస్తాయి.

(ఏప్రిల్ 22 " ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే")

తప్పెవరిది... శిక్షెవరికి?


అశోక్ పరికిపండ్ల
9989310141

మహబూబాబాద్ నుంచి వరంగల్‌కు ఉదయం పూట కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కి వెళ్లడానికి బయలుదేరి రైల్వేస్టేషన్‌కు వెళ్లాను. కోణార్క్‌లో ముందుభాగాన ఇంజన్ తర్వాత ఒక జనరల్ భోగి ఉంటుంది దాని వెనుక ఏసీ బోగీలుంటాయి, సాధారణ భోగిలో ఎక్కడానికి స్థాయికి మించి ఎక్కువ రష్ ఉండటంతో అతి కష్టం మీద ట్రెయిన్ ఎక్కడానికి ప్రయత్నం చేశాను, నాతోపాటు ఒక స్త్రీ సంకలో చిన్న పాపను ఎత్తుకొని ట్రైన్ ఎక్కడానికి ప్రయత్నం చేస్తూ కింద పడింది, కింద పడటంతో చంకలో ఎత్తుకున్న పాపకు తలకు దెబ్బ తగిలింది. అయినా కూడా ఆ స్త్రీ కింద పడి లేచి మళ్లీ ట్రెయిన్ ఎక్కడానికి ప్రయత్నం చేస్తూ ఉండగా... ఆ పాప వాంతి చేసుకుంది వృత్తిరీత్యా డాక్టర్ కావడంతో ఆ వాంతి చేస్తున్న క్రమాన్ని అబ్జర్వ్ చేసిన నేను వెంటనే ఆమెను బండి ఎక్కనీయకుండా ఆపాను. నేను కూడా వరంగల్‌కు వెళ్లే ప్రయాణాన్ని విరమించుకుని వెంటనే 108 కు ఫోన్ చేసి ఆమెను జిల్లా కేంద్రంలో ఉన్న హాస్పిటల్‌కి తరలించాను. నేననుకున్నది నిజమే అయింది. ఆ పాపకు తలకు దెబ్బ తగలడంతో బ్రెయిన్‌కు గాయమై నాలుగు రోజులకు అభం శుభం తెలియని ఆ పాప చనిపోయింది, పుట్టెడు దు:ఖంలో ఉన్న తల్లిని కౌన్సెలింగ్ చేసి నెమ్మదిగా ఇంటికి తరలించాము. పదహారు రోజుల తర్వాత నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది పాప తల్లిదగ్గర నుంచి. సారాంశమేమిటంటే రైలు ఎక్కుతున్న క్రమంలో కింద పడిన సందర్భంలో గర్భంతో కూడా ఉన్న ఆ తల్లి కడుపుకు దెబ్బ తగిలిందని, దాంతో కడుపులో ఉన్న పిండం కూడా చనిపోయిందని తెలిసింది. నాకు ఒక వారం రోజుల పాటు నిద్ర పట్టలేదు. కారణం గర్భంతో ఉన్న తల్లి చంటి పిల్లను సంకలో పెట్టుకొని ఒకే ఒక జనరల్ బోగీలో ఎక్కడానికి ప్రయత్నం చేస్తూ కింద పడటంతో పుట్టినపాప చనిపోయింది.కడుపులో ఉన్న పిండం కూడా చనిపోయింది. దీనికి ఎవరు బాధ్యులు? తప్పెవరిది ?! శిక్షెవరికి?! అనేది నాటి నుంచి నేటివరకు నా అంతర్మదనాన్ని తొలుస్తున్న ప్రశ్న.

ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఏదో చేయాలి, ఏదైనా చేయాలనే తపన నాలో సంఘర్షణకు దారితీసింది. ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన మనిషిగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. కానీ ఆలోచించాలి. ఊరకనే ఉండకూడదని, ఒక ప్రయత్నమైతే చేద్దామని అప్పటి నుంచి ఒక ఉద్యమాన్ని ప్రారంభించాను. రైలులో పేద ప్రజలు ప్రయాణించేందుకు వీలుగా జనరల్ భోగిలను పెంచేందుకు ప్రధానికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమం.'ఇది మా డిమాండ్ అనుకోండి, విజ్ఞప్తి అనుకోండి, విన్నపమనుకోండి' ఏది ఏమైనా మా కోరిక ఏంటంటే ప్రతి రైల్లో ఐదు సాధారణ బోగీలుండాలి. ఒక సాధారణ మనిషి కూలి కావచ్చు, ఉద్యోగస్తుడు కావచ్చు, చిన్న చిన్న పనులకు ట్రెయిన్ ఎక్కే ప్రతి వ్యక్తి అనుభవిస్తున్న సుదీర్ఘ సమస్య. ప్రతిరోజు అనుభవిస్తున్నటువంటి ఇబ్బంది ఇది.స్టేషన్లు పెరుగుతున్నాయి, వందే భారత్ లాంటి అత్యున్నత ఆధునిక ట్రెయిన్స్ కూడా వస్తున్నాయి, ఉన్న స్టేషనులను కూలగొట్టి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు.

కానీ ఒక సాధారణ ప్రయాణికునికి సౌకర్యాలు అనుకున్న స్థాయిలో పెరగలేదు. ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం పెట్టిన రెండు సాధారణ భోగిల అంచనా ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ట్రాన్స్‌పోర్ట్ సిస్టంగా ఉన్న భారతదేశ రైల్వేలు, ఈ చిన్న సమస్యను వారి దృష్టికి సరైన మార్గంలో చేరితే పరిష్కారం కచ్చితంగా దొరుకుతుందనేది నా భావన. అందుకే మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో వరంగల్ కేంద్రంగా– కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ గారి చేతుల మీదుగా మొదటి ఉత్తరము ప్రధానమంత్రి గారికి రాయించి దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టాము.

ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని తీసుకొని, సూరత్ కూడా వెళ్లి అక్కడ కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. ఈ మధ్యనే ఒక జాతీయ అవార్డు తీసుకోవడానికి బెంగళూరుకు వెళ్లగా అక్కడ కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిసింది. మా ఆశ, ఆశయం, లక్ష్యం ఒక్కటే. ఒక సాధారణ పౌరునికి అత్యంత సరసమైన ధరలతో ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి వెళ్లగలిగే

> ఒక సాధారణ పౌరునికి అత్యంత సరసమైన ధరలతో ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి వెళ్లగలిగే సౌకర్యం రైల్వేలోనే ఉందన్న విషయం మరవకూడదు. 130 కోట్ల పైగా ఉన్నటువంటి దేశ జనాభాలో సుమారు 30 కోట్ల మంది, ప్రతిరోజూ రైల్లో ప్రయాణం చేస్తున్నారనేది ఒక అనధికారిక అంచనా. అందుకే దేశ ప్రజల కోరిక, విజ్ఞప్తి ఏమిటంటే? ప్రతి రైలులో ఐదు సాధారణ భోగీలు ఉండాలనేది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని ఒక సామాజిక బాధ్యతగా నడుం బిగించి ప్రధానికి ఒక ఉత్తరం ముక్క రాయాలి.



సౌకర్యం రైల్వేలోనే కల్పించాలనేది. 130 కోట్ల పైగా ఉన్నటువంటి దేశ జనాభాలో సుమారు 30 కోట్ల మంది, ప్రతిరోజూ రైల్లో ప్రయాణం చేస్తున్నారనేది ఒక అనధికారిక అంచనా. అందుకే దేశ ప్రజల కోరిక, విజ్ఞప్తి ఏమిటంటే? ప్రతి రైలులో ఐదు సాధారణ భోగీలు ఉండాలనేది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని ఒక సామాజిక బాధ్యతగా నడుం బిగించి ప్రధానికి ఒక ఉత్తరం ముక్క రాయాలి. ప్రతి ఒక్కరికీ ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్నందున అడ్రస్ దొరకడం పెద్ద పనేం కాదు. గూగుల్‌లో సెర్చ్ చేస్త తప్పక వస్తుంది. ప్రతి రైలులో జనరల్ భోగీలను ఐదు పెంచేందుకు ఒక సమూహంగా ప్రయత్నం చేస్తే తప్పకుండా అనుకున్నది సాధించగలమనే నమ్మకం ఉంది. ఈ కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతున్నాను.